# ప్రజాభూమి


ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com







Published from Ananthapuramu
PRGI NO:APTEL/2023/90641


# ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com

అనంతపురము ANANTHAPURAMU
సంపుటి:03 | సంచిక:37 | బుధవారం | అక్టోబరు 01, 2025 | ఎడిటర్: కె.పురుషోత్తమకుమార్ | పేజీలు :12 | వెల: 3 రూ
Vol.No.03 | Issue No.37 | Wednesday | 01, October 2025 | Editor: K.Purushothamakumar | Pages 12 | Rs 3\-
published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana



**ఏపీకి రండి - పెట్టుబడులు పెట్టండి...దక్షిణ కొరియా కంపెనీలకు మంత్రులు ఆహ్వానం**

సియోల్ లో కొనసాగుతున్న మంత్రులు నారాయణ,జనార్ధన్ రెడ్డి పర్యటన



## దుర్గాదేవిగా కనకదుర్గమ్మ

### దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:- ఆశ్వీయుజ మాసం శుక్ల పక్షంలో జరుగుతున్న శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదో రోజు దుర్గాష్టమి. దుర్గాష్టమి రోజు 64 యోగినులను, దుర్గాదేవి రూపాలైన అష్ట నాయికలను పూజిస్తారు. ఈ రోజు కనక దుర్గాదేవి శ్రీ దుర్గా దేవిగా అమ్మవారు దర్శనం ఇస్తున్నారు. ఉదయం నుంచి శ్రీ దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శన మిస్తున్న శ్రీ కనకదుర్గమ్మని దర్శించుకు నేందుకు భక్తులు

మిగతా 2లో

# ఏపీకి పూర్వోదయ పథకం కింద నిధులివ్వండి

**వెనుకబడిన ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి ఆ నిధులే కీలకం**
**ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రికి సీఎం చంద్రబాబు వినతి**

ఢిల్లీ:- ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి పూర్వోదయ పథకం కింద నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రాన్ని కోరారు. ఢిల్లీ పర్యటనలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన సీఎం ఆమెకు ఈ అంశంపై వినతిపత్రం సమర్పించారు. దేశంలోని తూర్పు ప్రాంతాల్లో ఉన్న రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి కోసం పూర్వోదయ పథకానికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో ఏపీపై దృష్టి పెట్టాలని సీఎం విజ్ఞప్తి చేశారు. పూర్వోదయ పథకంలో భాగంగా బీహార్, జార్ఖండ్, పశ్చిమబెంగాల్, ఒడిశా రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌ను ఎంపిక చేశారు. పూర్వోదయ నిధులతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్టు కేంద్ర ఆర్థిక మంత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. రాయలసీమలో హార్టికల్చర్, ఉత్తరాంధ్రలో కాఫీ పంట ఉత్పత్తులు, జీడి, కొబ్బరి తోటలు, కోస్తాంధ్రలో ఆక్వా కల్చర్‌ను ప్రోత్సహించేలా ప్రణాళికలు రూపొందించినట్లు సీఎం తన విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు. ఈ రంగాల్లో చేపట్టే



ప్రాజెక్టులకు కేంద్రం పూర్వోదయ పథకంలో నిధులు కేటాయిస్తే మంచి ఫలితాలు వస్తాయని ముఖ్యమంత్రి వివరించారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో ఎకనమిక్ డెవలప్మెంట్ కు పూర్వోదయ పథకం అమలు ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. వెనుక బడిన ప్రాంతాల ఆర్థిక అభివృద్ధికి దోహదం చేసేలా ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించాలని సీఎం చంద్రబాబు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్ ను కోరారు. అనంతరం కేంద్ర జలశక్తి శాఖామంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. పోలవరం పనుల పురోగతిని గురించి కేంద్రమంత్రికి సీఎం వివరించారు.



# ఏపీకి రండి..
## ఎయిర్ బస్ ప్రతినిధులతో మంత్రి లోకేష్

- ప్రఖ్యాత కంపెనీ ఎయిర్ బస్ కోసం ఏపీ ముందడుగు
- రాష్ట్రంలో ఎయిర్ బస్ పెట్టుబడుల కోసం మంత్రి నారా లోకేష్ కీలక భేటీ
- న్యూఢిల్లీలో ఎయిర్ బస్ బోర్డుతో సమావేశం
- రాష్ట్రంలో పెట్టుబడుల అనుకూల వాతావరణాన్ని వివరించిన మంత్రి
- యూనిట్ ఏర్పాటుకు అవసరమైన పూర్తి సహకారాన్ని అందిస్తామని హామీ

న్యూఢిల్లీ: విమానాల తయారీ సంస్థ, ప్రపంచ ప్రఖ్యాత ఏరోస్పేస్ దిగ్గజం ఎయిర్ బస్ పెట్టుబడుల కోసం రాష్ట్రం మరో ముందడుగు వేసింది. న్యూఢిల్లీలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఏరోస్పేస్ దిగ్గజం ఎయిర్ బస్ సంస్థ పూర్తిస్థాయి బోర్డుతో ఉన్నత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. ఈ భేటీలో ఎయిర్ బస్ ఛైర్మన్ రెనీ ఒబెర్మన్ తో పాటు ఎయిర్ బస్ ఇండియా, సౌత్ ఏషియా ప్రెసిడెంట్, మేనేజింగ్ డైరెక్టర్ పాల్గొన్నారు. మేకిన్ ఇండియా, స్వదేశీకరణ అవకాశాల అన్వేషణలో భాగంగా ఎయిర్ బస్ బోర్డ్ మొదటిసారి భారతదేశానికి రావడం జరిగింది.

మిగతా 2లో

# ఉగ్రరూపం దాల్చిన గోదావరి



- జల దిగ్బంధంలో చిక్కుకున్న దాదాపు 40 గ్రామాలు
- వరద నీటమునిగిన ఇళ్లు
- రెండోవ ప్రమాద హెచ్చరికను దాటి ప్రవహిస్తున్న గోదావరి
- రోడ్లపైకి చేరుకొని ప్రవహిస్తున్న వరద ఉధృతి
- భయంగుప్పిట్లో మగ్గుతున్న లోతట్టు గ్రామాల ప్రజలు
- సహాయక చర్యలు కోసం లాంచీలు, నాటు పడవలను ఉపయో గిస్తున్న అధికారులు

లోపలి పేజీలో



లోపలి పేజీలో

## భద్రాచలం వద్ద గోదావరి నదికి 2వ ప్రమాద హెచ్చరిక జారీ

బోట్లు,గజఈతగాళ్లను సిద్ధం చేయాలి...
అధికారులు, గ్రామ,మండల స్థాయి అధికారులెవరూ ప్రధాన కార్యస్థానం విడిచి వెళ్ళవద్దు...
ప్రజలు అధికారులతో సహకరించి సురక్షిత ప్రాంతాలకు తరలి రావాలి...
జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



## కరూర్ లో పర్యటించిన ఎంపీల బృందం

మనసు కలిచివేసింది...ఎంపీ మహేష్ యాదవ్



## విద్యార్థులను భావి భారత పౌరులుగా చేయటంలో టీచర్స్ పాత్ర కీలకం

**ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువగా చదివేది పేద పిల్లలే**
**మెగా డీఎస్సీలో 50 శాతం ఉద్యోగాలు ఎస్ & ఎస్ పబ్లికేషన్స్ సొంతం**
**సింప్లీ సిటింగ్... మంత్లీ టేకింగ్ లా ఉపాధ్యాయులు ఉండకూడదు**
**ఒక మంచి ఉపాధ్యాయుడు ఒక తరం భవితవ్యాన్ని మార్చగలడు**
**సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్ధ సారధి**

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-
సమాజంలో ఉత్తమ పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్ధసారధి చెప్పారు. మంగళవారం నగరంలోని ఎస్ ఎస్ కన్వెన్షన్ హాలులో ఎస్ & ఎస్ పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో మెగా డీఎస్సీ-2025 సక్సెస్ మీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ విజయోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మంత్రి కొలుసు పార్ధసారధి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్ధసారధి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో డీఎస్సీ అంటే అందని ద్రాక్ష పండులా ఉండేదని దానిని అందేలా చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు. మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో 16 వేల టీచర్ పోస్టులను సకాలంలో పారదర్శకంగా భర్తీ చేశారన్నారు. ఇందులో ఎక్కువగా ఎంపికైన వారు పేద కుటుంబాల నుంచి వచ్చిన వారై ఉంటారని నేను భావిస్తున్నానన్నారు.

మిగతా 2లో



# అందినంత దోచుకో.. దొరికినంత దాచుకో...

# దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకో అన్న చందాన కూటమి ప్రభుత్వం

- ఒక్కరోజు ముఖ్యమంత్రి మాదిరిగా ఒక్కసారి ఎమ్మెల్యే...
- ఒక్కసారి ప్రజాప్రతినిధి మాదిరి
- అప్పుడే ఆంధ్రాలో ప్రజల్లో అసంతృప్తి...
- స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజల నాడీ చెప్పలేని దుస్థితి.....
- పల్లెలలో పట్టణాలలో కూటమి ప్రభుత్వంపై వ్యతిరేక వైబ్రేషన్స్..
- కూటమి ప్రభుత్వం ప్రజలకు ప్రకటించిన తాయలాలకు పిల్లి మొగ్గలు వేస్తున్న వైనం...

**(పట్నాయక్' ప్రజా భూమి ప్రత్యేక ప్రతినిధి , ఉమ్మడి గోదావరి జిల్లాలు)**

గత 2024 సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ భారతీయ జనతా పార్టీ కలిపి ఉమ్మడిగా కూటమి( ఎన్ డి ఏ ) ఏర్పడింది ఎన్నికల సమయంలో తమ మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ పేరుతో పెన్షన్ దార్లకు వృద్ధాప్యం వెధవ వంటరి వికలాంగుల వంటి పెన్షన్లను పెంచుటకు కరెంట్ బిల్లులను తగ్గించుటకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం రాష్ట్రంలో 20 లక్షల మంది యువతకు ఉద్యోగావకాశం కల్పించడం నిరు ద్యోగ భృతి ఇవ్వడం మెగా డీఎస్సీ ప్రకటించడం వంటి పథకాలతో పాటు రాష్ట్రంలో రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచడం( రహదారుల నిర్మా ణం) వంటి హామీలతో





మిగతా 2లో



## ఆల్మట్టి ఎత్తు పెంచుతున్నా నోరు మెదపని చంద్రబాబు

**- అదే జరిగితే రాష్ట్రం ఎడారి కావడం ఖాయం**
**-సీఎం చంద్రబాబుపై వైయస్ఆర్‌సీపీ ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్‌కుమార్ రెడ్డి ఫైర్**

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-
కర్నాటక ప్రభుత్వం ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తును పెంచేందుకు సిద్దమవుతున్న నేపథ్యంలోనూ, రాష్ట్ర ప్రయోజనాలకు తీవ్ర హాని జరుగుతుందని తెలిసి కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు కనీసం స్పందించకపోవడం దారుణమని వైయస్ఆర్‌సీపీ ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్‌కుమార్ రెడ్డి మండిపడ్డారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... ఆల్మట్టి ఎత్తు పెంచడం వల్ల రాయలసీమకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలిసి కూడా

మిగతా 2లో

# సంపాదకీయం

## 'విద్యుత్' సెగ.. వైసీపీ వర్సెస్ టీడీపీ!



విద్యుత్ చార్జీలను తగ్గిస్తున్నట్టు కూటమి ప్రభుత్వం ప్రకటించింది. ప్రజలు కూడా కొన్నాళ్లుగా దీనినే కోరు కున్నారు. గత ఎన్నికల సమయంలో చంద్రబాబు కూడా తాము అధికారంలోకి వస్తే.. విద్యుత్ చార్జీలను తగ్గిస్తామని చెప్పారు. ఇప్పుడు దీనికి సంబంధించి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని.. యూనిట్‌కు 13 పైసలు చొప్పున తగ్గిస్తున్నారని.. కూటమి మంత్రులు ప్రకటించారు. దీనినే తాజాగా చంద్రబాబు కూడా చెప్పుకొచ్చారు. ఈ తగ్గింపు నవంబరు నెల బిల్లుల నుంచి అమల్లోకి వస్తుందని కూడా చెప్పారు.అయితే.. ఆ వెంటనే వైసీపీ ఎంట్రీ ఇచ్చింది. అసలు ఈ విషయానికి ప్రభుత్వానికి సంబంధం లేదని.. ఆధారాలతో సహా ప్రచారం చేపట్టింది. విద్యుత్ ధరల నియంత్రణ మండలి(ఈఆర్ సీ).. ఇచ్చిన 106 పేజీల జీవో కాపీని కూడా సోషల్ మీడియాలో తెరమీదికి తెచ్చింది. దీనిలో ఈఆర్‌సీ పేర్కొన్న కీలక విషయాలను ప్రస్తావించింది. దీని ప్రకారమే.. ప్రభుత్వం వ్యవహరిస్తోందని.. దీనిలో సర్కారు పాత్ర కానీ.. సీఎం పాత్ర కానీ ఏమీలేదన్నది వైసీపీ చెబుతున్న మాట. పైగా.. వాస్తవానికి ప్రభుత్వం ఇంకా విద్యుత్ చార్జీలను పెంచాలని నిర్ణయించిందని బాంబు పేల్చింది.ఈ పరిణామాలు.. ఇరు పార్టీల మధ్య తీవ్ర రాజకీయ సమరానికి దారితీశాయి. మీ హయంలోనే విద్యుత్ చార్జీలు పెంచారంటూ.. టీడీపీ నేతలు వైసీపీపై దుమ్మెత్తి పోశారు. ఇక, వైసీపీ కాదు కాదు.. మా హయాంలో విద్యుత్ చార్జీలను పెంచకుండా చూశామని చెప్పుకొచ్చారు. బాబు వచ్చిన తర్వాత.. ప్రజల జేబులు ఖాళీ చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే ఈఆర్ సీ కొరడా ఝుళిపించిందని కూడా వ్యాఖ్యానిస్తున్నారు. ఈ విషయంపై ఇరు పక్షాలు కూడా.. ప్రజల మధ్యకు వెళ్లేందుకు రెడీ అయ్యాయి. వచ్చే నెల 5 నుంచి చంద్రబాబు దీనిపై ప్రచారం చేయాలని నిర్ణయించారు. వైసీపీ ఇప్పటికే ప్రచారం ప్రారంభించింది.1) వైసీపీ హయాంలోనే.. విద్యుత్ చార్జీలను పెంచారన్నది వాస్తవం. 2) తమకు వస్తున్న నష్టాలను ప్రభుత్వం భర్తీ చేయాలని విద్యుత్ సంస్థలు కోరాయి. 3) కానీ.. ట్రూ అప్(వాస్తవ చార్జీలకన్నా పైన) చార్జీల రూపంలో వసూలు చేసుకోవాలని వైసీపీ ప్రభుత్వం చెప్పింది. 4) దీంతో ప్రజల నుంచి గత 4 సంవత్సరాలుగా ట్రూ అప్ చార్జీలను వసూలు చేశారు. 5) కూటమి ప్రభుత్వంలో మరిన్ని చార్జీలు మోపారన్నది కూడా వాస్తవం. Also Read - నేను ఔటైతే.. దేశమే ఓడినట్లన ుకున్నా..ఫైనల్లో ఇన్నింగ్స్ పై తిలక్ 6) అయితే.. ఈఆర్సీ చెప్పిన దానికంటే.. 2024-25 మధ్య ప్రజల నుంచి 935 కోట్ల రూపాయలను అదనంగా వసూలు చేశారు. 7) ఈ క్రమంలో ఆడిటింగ్ చేసిన ఈ ఆర్ సీ.. ఆ మొత్తాన్ని ప్రజలకు ఒకేసారి ఇచ్చేయాలని రెండు మాసాల కిందటే.. విద్యుత్ సంస్థలను కోరింది. 8) దీనిపై కంపెనీలు.. ఈఆర్సీలో వాదనలు వినిపించి.. ఇంత మొత్తం ఒకేసారి కుదరదని తేల్చి చెప్పడంతో ఈఆర్సీ.. వచ్చే నవంబరు నుంచి ఏడాది పాటు 13 పైసలు చొప్పున తగ్గించాలని ఆదేశించింది. 9) దీనిని అమలు చేయకపోతే.. ధిక్కారం కింద కేసులు పెట్టి జరిమానాలు విధించాల్సి వస్తుందని కూడా 106 పేజీల జీవోలో స్పష్టం చేసింది. దీంతో విద్యుత్ సంస్థలు తగ్గించనున్నాయి. 10) ఇక, ఇటీవల జరిగిన అసెంబ్లీలోనే దీనిని చెప్పాలని అనుకున్నామని.. కానీ, చెప్పలేదని ప్రభుత్వం చెప్పింది. 11) ఇది కూడా తప్పే. ఎందుకంటే.. అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 27న శనివారం ముగిశాయి. అదే రోజు సాయంత్రం 7 గంటలకు ఈ ఆర్సీ నిర్ణయం తీసుకుంది. దీంతో అసలు ఈ విషయం ఆదివారం ఉదయం వరకు వెలుగు చూడలేదు. సో.. ఇరు పక్షాలదీ ఈ విషయంలో సరైన వాదన కాదన్నది నిపుణులు చెబుతున్న మాట.

## ఏపీకి రండి.. ఎయిర్ బస్ ప్రతినిధులతో మంత్రి లోకేష్

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో ఎయిర్ బస్ ఆధారిత ప్రపంచస్థాయి ఏరోస్పేస్ మ్యానుఫాక్చరింగ్ ఫెసిలిటీతో పాటు దీనికి అనుబంధంగా టైర్-1, టైర్-2 సరఫరాదారుల సహ ఉత్పత్తి యూనిట్ల రూపంలో కలిసి పనిచేసేలా ప్రతిపాదనను మంత్రి లోకేష్ వారి ముందుంచారు. ఏపీలో ఇప్పటికే అందుబాటులో ఉన్న భూమి లభ్యతతో పాటు ప్రాజెక్ట్ వేగవంతంగా పూర్తి, గ్లోబల్ క్వాలిటీ మాన్యుఫాక్చరింగ్, టెక్నాలజీ ట్రాన్స్ ఫర్ కు అనుకూలంగా ఉన్న రాష్ట్ర ఏరో స్పేస్ పాలసీని వివరించారు. తద్వారా రాష్ట్రాన్ని ఎగుమతి ఆధారిత ఏరోస్పేస్ హబ్ గా తీర్చిదిద్దనున్నట్లు వెల్లడించారు. ప్రధాన యూనిట్ తో పాటు ఇంటిగ్రేటెడ్ క్లస్టర్ ను ఏర్పాటుచేయండిప్రధాన యూనిట్ తో పాటు సరఫరాదారులు, ఎంఎస్ఎంఈలు, భాగస్వాములు కలిసి పనిచేయగల ఇంటిగ్రేటెడ్ క్లస్టర్ ను ఏర్పాటుచేయాలని మంత్రి నారా లోకేష్ ఎయిర్ బస్ ను కోరారు. దీనివల్ల టైమ్ లైన్ రిస్క్ లు తగ్గడంతో పాటు లోకలైజేషన్ పెరిగి తక్కువ ఖర్చుతో విస్తృతస్థాయిలో తయారీ సాధ్యం అవుతుందని వివరించారు. ప్రస్తుతం అభివృద్ధి చేస్తున్న ఏరోస్పేస్ కారిడార్ లలో అనేక సైటింగ్ ఆప్షన్స్ ఉన్నాయని, అవి ఎయిర్ బస్ ప్రోగ్రామ్ అవసరాలకు, సరఫరాదారుల క్లస్టరింగ్, రవాణ సౌకర్యాలు, భవిష్యత్ విస్తరణలకు అనుగుణంగా ఉంటాయని వివరించారు. ఈ భేటీ కోసం మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా న్యూఢిల్లీ వెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వ పెట్టుబడిదారుల ప్రాధాన్య విధానాన్ని, వేగవంతమైన అనుమతులు, సింగిల్ విండో సౌకర్యం, నిర్ధిష్ట గడువులోగా ప్రాజెక్ట్ అమలు వంటి అంశాలతో పాటు చంద్రబాబు గారి బ్రాండ్, ప్రపంచ స్థాయి పెట్టుబడులను రాష్ట్రానికి రప్పించిన ఆయన ట్రాక్ రికార్డ్ ను వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పై ఏపీ దృష్టి పెట్టిందని తెలిపారు. ప్రపంచ ఏరోస్పేస్ రంగంలో ప్రఖ్యాతిగాంచిన ఎయిర్ బస్ రాష్ట్రంలో యూనిట్ నెలకొల్పేందుకు అవసరమైన పూర్తి ఎకో సిస్టమ్ అందించేందుకు ఏపీ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

## దుర్గాదేవిగా కనకదుర్గమ్మ

మొదటిపేజీ తరువాయి

బారులు తీరారు.నవరాత్రి సందర్భంగా అమ్మవారు రోజుకో అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. ఈ రోజు దుర్గాష్టమి సందర్భంగా కనక దుర్గాదేవి అమ్మలగన్న అమ్మ దుర్గమ్మగానే దర్శనమిస్తోంది. మహాకాళీ నుదుటి నుంచి ఉద్భవించినదే దుర్గాదేవి. అందుకనే కనకదుర్గమ్మను కాళీ, చండీ, రక్తబీజగా పూజిస్తారు. దుర్గాదేవి ఆరాధన వల్ల దుష్టశక్తులు, భూత, ప్రేత, పిశాచ, రాక్షస బాధలు ఉండవని నమ్మకం.దుర్గ అనే పేరు గత జన్మలోని దుర్గుణాలను చెరిపి.. సద్గుణాలుగా మార్చుతుందని.. నిర్మలమైన మనస్సుతో పూజించే భక్తులకు సంతోషాన్నిస్తుందని చెబుతారు. శరన్నవరాత్రుల్లో దుర్గా సప్తశతి, దుర్గా సప్త శ్లోకీ పారాయణం చేస్తే చాలా మంచి జరుగుతుంది. నవరత్రిలో చివరి మూడు రోజుల్లో దుర్గాసప్తశతి పారాయణం చేస్తే శుభ ఫలితాలు పొందుతారు.

## ఆల్మట్టి ఎత్తు పెంచుతున్నా నోరు మెదపని చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

సీఎం చంద్రబాబు ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్యలపై చర్చించకుండా వైయస్ జగన్‌ని దూషించి, వ్యక్తిత్వ హననం చేయడానికే వాడుకున్నారని సతీష్‌రెడ్డి ధ్వజమెత్తారు. అసెంబ్లీలోని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్, చిరంజీవి గురించి బాలకృష్ణ నోటికొచ్చినట్టు మాట్లాడుతుంటే అక్కడే ఉన్న సీఎం చంద్రబాబు చోద్యం చూస్తున్నారా అని నిలదీశారు.

చంద్రబాబు ఉద్దేశపూర్వకంగానే బాలకృష్ణతో చిరంజీవిని తిట్టించారని, కాపు సమాజంపై తమ విద్వేషాన్ని ప్రదర్శించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ప్రజా సమస్యల పరిష్కారంపై చిత్తశుద్ధి ఉంటే వైయస్సార్సీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..

### ఆల్మట్టి ఎత్తు పెంపుతో రాయలసీమకు అన్యాయం

కర్నాటకలో కృష్ణానదిపై ఆల్మట్టి ఎత్తును పెంచే ప్రక్రియను అక్కడి ప్రభుత్వం నిరాటంకంగా కొనసాగిస్తుంటే, ముఖ్యమంత్రి చంద్రబాబు చోద్యం చూస్తూ కూర్చున్నాడు. ఆల్మట్టి డ్యామ్ ఎత్తును 519.6 మీటర్ల నుంచి 524.256 మీటర్లకు పెంచే పనులను కర్ణాటక ప్రభుత్వం శరవేగంగా పూర్తి చేయడానికి సిద్ధమైంది. ఆల్మట్టి డ్యామ్ ఎత్తును 5.1 మీటర్లు పెంచడం ద్వారా 123 టీఎంసీల సామర్థ్యం ఉన్న రిజర్వాయర్ 223 టీఎంసీలకు పెరగనుంది. ప్రాజెక్టు సామర్థ్యం దాదాపు 100 టీఎంసీలు పెరుగుతుంది. ఈ ప్రాజెక్టు ఎత్తు పెంచితే దిగువన కృష్ణా జలాల మీద ఆధారపడ్డ రాయలసీమ ప్రాంతానికి, నాగార్జున సాగర్ నీటి మీద ఆధారపడిన రైతాంగానికి తీవ్రమైన నష్టం వాటిల్లే ప్రమాదం పొంచి ఉంది. గుట్టుచప్పుడు కాకుండా కర్నాటక ప్రభుత్వం ఆల్మట్టి ఎత్తును పెంచడానికి చకచకా ఏర్పాట్లు చేసుకుంటూ పోతుంటే చంద్రబాబు మాత్రం చడీచప్పుడు లేకుండా కళ్లప్పగించి చూడటాన్ని రైతులు జీర్ణించుకోలేపోతున్నారు. వర్షాలు సమృద్ధిగా ఉన్నప్పుడు పెద్దగా సమస్య లేకపోయినా వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే రాయలసీమ ఎడారిగా మారే ప్రమాదం కూడా లేకపోలేదు. ఆల్మట్టి ఎత్తు పెంచితే రాయలసీమ రైతులు తీవ్రంగా నష్టపోతారని తెలిసి కూడా దానిపైన అసెంబ్లీలో చర్చించడ ానికి చంద్రబాబుకి గంట సమయం కూడా లేకపోయింది. ఈ రోజు ఢిల్లీ వెళ్తున్న చంద్రబాబు కేంద్రంతో ఆల్మట్టి అంశంపై మాట్లాడతారా లేదో చెప్పాలి. అధికారంలోకి వస్తే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకుంటామని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాకనే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వడివ డిగా అడుగులు పడుతున్నాయి. అయినా ఈ ప్రభుత్వానికి చీమకుట్టి నట్టు కూడా లేదు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఓటేసిన ప్రజలను నమ్మించి వెన్నుపోటు పొడిచారు.

## విద్యార్థులను భావి భారత పౌరులుగా చేయటంలో టీచర్స్ పాత్ర కీలకం

మొదటిపేజీ తరువాయి

డీఎస్సీ లో ఉద్యోగం సాధించిన వారు ఎంతో బాధ్యతాయుతంగా ప్రభుత్వ స్కూల్స్ కు వచ్చే పేద విద్యార్థుల పిల్లలకు గుర్తుండే విధంగా విద్యా బుద్ధులు నేర్పించాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు.. స్కూల్లో పాఠాలు నేర్పించడం ఎంతో కష్ట సాధ్యమైన విషయం అని పాఠాలు చెప్పే వ్యక్తి కంటే విద్యార్థుల బ్రెయిన్స్ పది రెట్లు ఎక్కువగా పనిచేస్తామని తెలిపారు. అలాంటి పిల్లలను సక్రమమైన దారిలో పెట్టి విద్యాబుద్ధులు నేర్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందన్నారు. స్వర్ణాంధ్ర 2047 కు ప్రపంచంలో భారతదేశం నెంబర్ వన్ లాగా ఉండేలాగా విద్యార్థులను టీచర్ లు సన్నద్ధం చేయాలని పేర్కొన్నారు. ఒకప్పుడు టీచర్ లు అంటే ఒక విధమైన భయం, గౌరవం ఉండేదని నేడు టీచర్ లు అంటే పరిస్థితి ఎలా ఉందో మనందరం చూస్తూనే ఉన్నామన్నారు. ఉపాధ్యాయ వృత్తి పట్ల ఉన్న గౌరవం విద్యార్థుల్లో కొంత తగ్గిందని, ఇది సమాజానికి ఆరోగ్యకరం కాదన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉందని తెలిపారు. ఎప్పుడైతే ఉపాధ్యాయులు తమ వృత్తిని కేవలం ఉద్యోగంగా కాకుండా, సేవగా భావించి అంకితభావంతో పనిచేస్తారో అప్పుడే విద్యార్థులు వారిని ఎంతో గౌరవిస్తారన్నారు. ఆలా కాకుండా సింప్లి సిటింగ్ అండ్ మంత్లీ టేకింగ్ లా ఉంటే వారికి సమాజంలో అంత గౌరవం ఉండదని తెలిపారు. నేడు ప్రభుత్వ పాఠశాలల్లో 95 శాతం పేదవర్గాల పిల్లలే చదువు కుంటున్నారని అన్నారు. ఆ పిల్లల భవిష్యత్తు వారి తల్లితండులను కూడా తెలియదని వారికి తెలిసిందల్లా మా పిల్లవాడు బాగా చదువుకుని పట్టణంలో మంచి ఉద్యోగం చేసుకోవాలని ఆశిస్తారన్నారు. ఒకప్పుడు తమ పిల్లలు ఇంజినీర్లు, డాక్టర్లు కావాలని తల్లిదండ్రులు కోరుకునేవారని, ఇప్పుడు ఐఏఎస్, ఐపిఎస్ కావాలని కోరుకుంటున్నారన్నారు. స్కూల్ దశలోనే విద్యార్థులకు మంచి పునాది వేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తుందని అందుకు నిదర్శనం మంత్రి నారా లోకేష్ విద్యా శాఖ మంత్రిగా బాధ్యతలు ఎన్నుకోవడమే అని తెలుసుకోవాలన్నారు. సూపర్ 6 లో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మెగా డీఎస్సీ పై మొదటి సంతకం పెట్టారన్నారు. మెగా డీఎస్సీ పూర్తి కాకుండా ఋషులు యజ్ఞాలు చేస్తుంటే రాక్షసులు ఆ యజ్ఞాలను పాడుచేసే విధంగా డీఎస్సీ పూర్తి కాకుండా ఉండడానికి ఎన్నో కేసులు వేశారన్నారు. అయినా మంత్రి నారా లోకేష్ అనుకున్న విధంగా మెగా డీఎస్సీ ని పూర్తి చేయడం గొప్ప విషయం అన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతీ పిల్లవాడు చదువుకోవాలని ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో 67 లక్షల మంది పిల్లలకు తల్లికి వందనం అందించారన్నారు. గతంలో ఇంటికి ఒకరికి ఇస్తే నేడు ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుకుంటుంటే అంత మంది పిల్లలకు అందించిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో చదువుకుంటున్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నైపుణ్య శిక్షణ అందించడంతో పాటు 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు పెట్టుబడిదారులకు రాష్ట్రంలో అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. అమరావతి నగరాన్ని అమెరికాలో సిలికాన్ వ్యాలీ లాగా క్వాంటం వ్యాలీ లా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు బాధ్యత తీసుకుని విద్యార్థులకు పాఠాలు నేర్పించటంలో సఫలీకఈతం కావాలని కోరారు. మెగా డీఎస్సీలో 50 శాతం ఉద్యోగాలు సాధించడంలో ఎస్ & ఎస్ పబ్లికేషన్స్ కృషి అనితర సాధ్యం అన్నారు. లాభాపేక్ష లేకుండా ఈ సంస్థను నిర్వహించడం చాలా గొప్పవిషయం అని మంత్రి కొలుసు పార్థసారధి తెలియజేసారు. ఎస్ & ఎస్ పబ్లికేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ మాకం శేషావలి మాట్లాడుతూ రాష్ట్రంలో మెగా డీఎస్సీ లో 50 శాతం కంటే పైన ఉద్యోగాలు సాధించడం మా సంస్థ పురోభివృద్ధికి నిదర్శనం అన్నారు. అంతే కాకుండా మా సంస్థ నుంచి రాష్ట్రంలో మొదటి ర్యాంకు సాధించి ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం మా సంస్థకు గర్వకారణం అని తెలిపారు. ఎన్నో రాష్ట్రస్థాయి ర్యాంకు లను స్వంతం చేసుకుని మా సంస్థ గౌరవాన్ని ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులు కాపాడారన్నారు. మెగా డీఎస్సీలో రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంకు పొందిన శ్రీకాకుళం జిల్లా కు చెందిన శేషాద్రి నాయుడు, విత్తనాల వంశీ కృష్ణ లకు రూ. 50,000 చెక్ లను మంత్రి పార్థసారధి అందించారు. అదేవిధంగా ఎస్ & ఎస్ పబ్లికేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ మాకం శేషావలి కుటుంబాన్ని మంత్రి పార్థసారధి సత్కరించారు. కార్యక్రమంలో లో మాజీ శాసనమండలి సభ్యులు కె. లక్ష్మణ రావు, కే. శ్రీనివాస్, ఐపీఎస్, సైకాలజిస్ట్ నాగేశ్వరరావు, అంగలూరు డైట్ కాలేజ్ మాజీ ప్రిన్సిపాల్ ఎన్వీజీ ఆంజనేయులు, మెగా డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిని ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీకి రండి - పెట్టుబడులు పెట్టండి... దక్షిణ కొరియా కంపెనీలకు మంత్రులు ఆహ్వానం

దక్షిణ కొరియా/సియోల్వ్:జనరీ లీడర్ చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో స్పీడ్ ఆఫ్ డూయింగట్ బిజినెస్ ను చేతల్లో చూపిస్తున్నామన్నారు మంత్రులు నారాయణ,బీసీ జనార్ధన్ రెడ్డి.సమర్ధ నాయకత్వంతో కేవలం 15 నెలల్లోనే ఏపీకి 10 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించగల ిగామని తెలిపారు..అందుకే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రావాలని దక్షిణ కొరియా పెట్టుబడిదారులను ఆహ్వానిస్తున్నామన్నారు...నవంబర్ లో విశాఖపట్నంలో జరిగే సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ కు రావాల్సిందిగా దక్షిణ కొరియా ఇన్వెస్టర్స్ ను ఆహ్వానిస్తున్నారు..మూడు రోజులుగా దక్షిణ కొరియా రాజధాని సియోల్ లో పర్యటిస్తున్న మంత్రులు....ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలు,ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను అక్కడి పారిశ్రామికవేత్తలకు వివరిస్తున్నారు...మంగళవారం ఉదయం సియోల్ లో కియా కార్ల పరిశ్రమ ప్రధాన కార్యాలయానికి వెళ్లిన మంత్రులు,ఇఆండియన్ ఎంబసీ,ఏపీ అధికారులకు కంపెనీ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు...కియా సంస్థ స్ట్రాటజిక్ బిజినెస్ ప్లానింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్,గ్లోబల్ ఆపరేషన్స్ డివిజన్ ప్రతినిధులతో సమావేశమయ్యారు.ఇప్పటికే అనంతపురంలో కియా యూనిట్ నుంచి కార్ల ఉత్పత్తిలో ముందంజలో ఉంది..గ్లోబల్ మార్కెట్ లో కియా కార్ల అమ్మకాలు,కియా యూనిట్ ల విస్తరణ పై చర్చ మంత్రులు,కంపెనీ ప్రతినిధుల మధ్య చర్చ జరిగింది..ఏపీలో కియా యూనిట్ కు ప్రభుత్వం అందిస్తున్న సహకారం,ప్లాంట్ విస్తరణ వంటి అంశాలపై చర్చించారు..సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో పెట్టుబడిదారులకు కల్పిస్తున్న అవకాశాలను కియా ప్రతినిధులకు మంత్రులు వివరించారు...విశాఖలో నవంబర్ లో జరిగే పెట్టుబడిదారులకు హాజరుకావాలని ఆహ్వానించారు.

## దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకో అన్న చందాన కూటమి ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి

గత వైయస్సార్ పార్టీ ప్రభుత్వాన్ని గద్దె దింపారు. ప్రజల మన్ననాలను పొందుతున్న కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో నిల తొక్కుకుంటుందనే ఆశతో 40 శాతం ఓటర్లు ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించి గద్దెనెక్కారు కానీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేర్చక పోగా వారిపై భారం తో పాటు ముఖ్యంగా ఆర్ అండ్ బి రహదారులను చిత్రం చేసి ప్రజలను వినూత్న రీతిలో దోచుకోవడమే కాకుండా అంతకంటే అందంగా ఇసుక మట్టి గంజాయి వంటి దందాలు నిర్వహించుకుంటూ ప్రజా వ్యతిరేక పాలన నిర్వహించడంతో నేడు మంచాన పడి మూలుగుతుంది.

అయితే కూటమి ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారంగా చిన్నచిన్న అడుగులు వేస్తూ ముందుకు వెళుతుంది కానీ రాష్ట్రవ్యాప్తంగా గ్రామ మండల నియోజకవర్గ స్థాయి నాయకత్వం ప్రజలను ప్రభుత్వ ఆస్తులను దోచుకోవడం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్నా మరింత భిన్నంగా ఒక్కరోజు సీఎం మాదిరిగా ఒక్కసారి ఎమ్మెల్యేగా ఒక్కసారి మండల అధ్యక్షుడిగా ఒక్కసారి గ్రామ సర్పంచిగా ఉంటే చాలు అందినంత కోసుకో దొరికినంత దోచుకో అన్న చందాన నడుస్తుంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్రంలో ఉన్న ఆర్ అండ్ బి రహదారులను మరమ్మత్తుల నిర్వహణ చురుగ్గా సాగిన మరిన్ని రహదారులు ఇంకా శిథిలావస్థలోనే ఉన్నాయి. వాటిని వెంటనే నిర్మించాలని సదుద్దేశం ప్రజాప్రతినిధులకు లేకపోవడం విడ్డూరంగా ఉంది అనే విమర్శలు ప్రజల నుండి ఉద్భవిస్తున్నాయి. ప్రజల సొమ్మును ఏ విధంగా నెప్పి లేకుండా దోచుకోవాలో నాట్లు వేసిన వైయస్సార్ పార్టీకి ఓటమి ప్రభుత్వం పువ్వులు కాయించి కాయలు పండించి దర్జాగా దోచు కుంటున్నారని విమర్శలు సర్వత్ర వినబడుతున్న రాష్ట్రంలో పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ప్రజలకు గగ్గోలు పెడుతున్నారు. కరెంట్ విషయానికొస్తే స్మార్ట్ మీటర్లను బిగిస్తే నిలదీయాలని ఎన్నికల్లో రాష్ట్ర నాయకులు ఇచ్చిన పిలుపు అప్పుడే అక్కడే మర్చిపోయి అధికారం వచ్చిన తర్వాత అధికారులతో ఆ మీటర్లను ప్రభుత్వం కార్యాలయాల మొదలుకొని వ్యాపార సంస్థల వరకు ఇప్పటికే వేసేశారు. అలాగే పల్లె స్థాయి మొదలుకొని పట్టణ స్థాయి వరకు గృహాలకు కొలతలు వేయించి జిపిఎస్ ను ఉపయోగించి పేదల నుండి మధ్యతరగతి జమిందార్లు వరకు పన్నులను పెంచి నడ్డు విరిచే ప్రయత్నంలో కూటమి ప్రభుత్వం నడుం బిగించింది. అసలే కరోనా వచ్చి ప్రజలు కొట్టుకుపోయి మృత్యువాత పడి పనులు లేక ఆదాయాన్ని కోల్పోయి జీవనం కష్టతరంలో ఉండగా వన్నులమూతను కరెంటు రేటును పెంచే క్రమంలో కూటమి ప్రభుత్వం పిల్లి మొగ్గలు వేస్తుందని ప్రజల ఆరోపిస్తున్నారు. మహిళలకు ఉచిత బస్స సౌకర్యం ఏర్పాటు చేసిన అనంతరం ఆటోవాలాలు దిక్కుతోచని పరిస్థితుల్లో కుటుంబ పోషణ భారం మోయలేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి కూడా దిగజారుతుంటే కంటితుడుపు సహకారం అందిస్తామని ప్రకటిస్తూ ఆ ప్రకటనకు అనేక అడ్డంకులు సృష్టిస్తూ ఆటోవాలా ఉసురును కూటమి ప్రభుత్వం పోసుకుంది. ఇక రానున్న కాలంలో మరిన్ని ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని ప్రజల అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి నియోజకవర్గంలో ఆ స్థాయికి చెందిన ప్రజాప్రతినిధులకు చెందిన వ్యక్తులతో ఇప్పటికే ఇసుక మట్టి సెటిల్మెంట్లు పేద ప్రజలు తింటున్న బియ్యం అక్రమ రవాణా దందా గ్రామపంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం నేరుగా అందించే ఆర్థిక సహాయంతో నిర్మించే లింకు రోడ్ల నిర్మాణ పనులలో నాణ్యతా లోపం భూగర్భ నిక్షేపాల గనులలో దందాలు మత్స్యశాఖ జల వనరుల శాఖ ప్రైవేట్ సెక్టార్లలో నిర్మించే ప్రాజెక్టుల మధ్య మధ్యతత్వం వంటి అక్రమాలకు చోట బడా నాయకుల అండతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్నా అత్యంత ధైర్యంతో పట్టపగలే అక్రమ అర్జన నిర్వహించడం కూటమి ప్రభుత్వ నాయకత్వానికి వారికి వారే సాటి అని ప్రజల నుండి వ్యతిరేకత చోటు చేసుకుంటుంది. కూటమి ప్రభుత్వ విధానం అధినాయకత్వం చాలా సున్నితంగా వ్యవహరిస్తున్నప్పటికీ క్రింది స్థాయి నాయకత్వం దీపం ఉండగానే ఇంటిని చక్కబెట్టుకో అన్న పెద్దల మాట సద్దన్నం మూటగా భావిస్తుండటంతో ప్రజలలో ఇప్పటికే నిప్పు రాజుకుంటుంది. రాష్ట్రవ్యాప్తంగా ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలకు ఎన్నికల సంఘం గ్రీన్ సిగ్నల్ ఇచ్చి నజరానా మోగించగా ప్రస్తుతం గ్రామ మండల స్థాయిలలో కూటమి ప్రభుత్వానికి ప్రజలు భిన్నంగా తమ ఓటును సద్వినియోగం చేసుకునేందుకు సిద్ధపడుతున్నారు రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలు కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు ఓటును వేసే నా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. కేంద్రస్థాయి రాష్ట్రస్థాయి ఆయా పార్టీల నాయకత్వం ప్రజలకు ఆనంద భరితంగా ఉన్న క్రింది స్థాయి నాయకులు నిర్వహిస్తున్న (ఆరాచ్చాకీయం) రాజకీయ వైఖరికి ప్రజలు అప్పుడే విసుగు చెందుతున్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర రాజకీయ పార్టీలు కళ్ళు తెరిచి వారి వారి పార్టీల కిందిస్థాయి నాయకుల ప్రవర్తన విధివిధానాలపై సొంతవేగులతో సర్వేలు నిర్వహించుకుంటే ఆయా పార్టీల బలాబలాలు ఏ విధంగా ఉన్నాయో అవగాహన అవుతుందని ప్రజలే కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.

ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణ 

బుధవారం , 1 అక్టోబర్, 2025

## త్రిశక్తి పీఠంలో ఘనంగా దుర్గాష్టమి



ప్రజాభూమి, బుట్టాయగూడెం

స్థానిక త్రిశక్తిపీఠంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా దుర్గాష్టమి ఘనంగా నిర్వహించారు. దసరా మహోత్సవాలు 9వ రోజు మంగళవారం అమ్మవారు శ్రీ దుర్గాదేవిగా భక్తులచే పూజలు అందుకున్నారు. ఆలయ అర్చకుడు ఉమామహేశ్వరరావు ఆలయంలో అమ్మవారికి విశేష అలంకరణ, ప్రాతః కాల అర్చన జరిపించారు. స్థానిక ఐరన్ అండ్ హార్డ్ వేర్ వ్యాపారి బేతా సతీష్, పద్మ దంపతులు అమ్మవారికి నూతన వస్త్ర బహూకరణ, పుష్పాలంకరణ, ప్రత్యేక పూజలు జరిపించారు. మహిళా బత్తుల ఉదయం సాయంత్రం కుంకుమ పూజలు, లలితా సహస్రనామ పారాయణం, దుర్గాదేవి స్తోత్ర పఠనం, ఆధ్యాత్మిక గీతారాధనలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనే అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిపించారు .

## లోకమంతా సుభిక్షంగా వర్ధిల్లాలి: ఎమ్మెల్యే బడేటి చంటి



ప్రజాభూమి ఏలూరు

సకల జీవులకు శక్తిని ప్రసాదించే శ్రీ మహాదుర్గాదేవి కరుణాకటాక్షలతో లోకమంతా సుభిక్షంగా వర్ధిల్లాలని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ఆకాంక్షించారు. ఏలూరు పవర్‌పేటలో వేంచేసియున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వాసుదేవ స్వామివారి దేవస్థానంలో శ్రీ దేవి శరన్నవరాత్రోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం శ్రీరాజ్యలక్ష్మి దేవి అమ్మవారు జగన్మాత శ్రీ మహాదుర్గాదేవి అలంకారంలో భక్తులకు అభయాన్ని ప్రసాదించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బడేటి చంటి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయనకు ఆలయ ప్రధానార్చకులు కందుకూరి వేంకట విజయకుమార్ వేదాశీర్వచనాన్ని అందించగా ఆలయ ఛైర్మన్ జవ్వాజి రామగోపాల్, ఆలయ ఈవో ఎమ్ రామాంజనేయులు జ్ఞాపికను అందించారు. ఎమ్మెల్యే వెంట ఈడా ఛైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏలూరు నగర టిడిపి అధ్యక్షులు చోడే వెంకటరత్నం, నౌడూరి వాసు,శీర్ల వాసు తదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా కలిసిన గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ

ప్రజా భూమి, జీలుగుమిల్లి



పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ని గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజక వర్గ అభివృద్ధి, పచ్చదనం పెంపుదల, పర్యావరణ హిత కార్యక్రమాలపై ఇద్దరూ విస్తృతంగా చర్చించారు.ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ "ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం విస్తరణ దిశగా తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమైనవి. నియోజకవర్గంలో మరిన్ని పచ్చని ప్రదేశాలు, పార్కులు, చెట్ల నాటకం, పర్యాటకానికి తోడ్పడే బ్యూటిఫికేషన్ పనులను చేపట్టడానికి సమష్టిగా కృషి చేయాలి. ప్రజల్లో పర్యావరణ అవగాహన పెంచడం అత్యంత అవసరం" అని పేర్కొన్నారు.డైరెక్టర్ పాదం కృష్ణ మాట్లాడుతూ "గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ పర్యావరణ హిత కార్యక్రమాలను వేగవంతం చేస్తోంది. పోలవరం నియోజకవర్గానికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ, చెట్ల నాటకం, వీధి అలంకరణ, శానిటేషన్, డ్రైనేజీ వ్యవస్థల మెరుగుదల, పార్కులు ఏర్పాటు వంటి అంశాలను ప్రాధాన్యంగా అమలు చేస్తాం. ఈ క్రమంలో ఎమ్మెల్యే సూచనల మేరకు ప్రాజెక్టులు రూపొందిస్తాం" అని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు , పాదం కృష్ణకు శుభాకాంక్షలు తెలియజేసి, భవిష్యత్ లో నియోజకవర్గాన్ని పచ్చగా, అందంగా తీర్చిదిద్దేందుకు అడుగులు వేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బుట్టాయిగూడెం మండల ప్రెసిడెంట్ మెట్ట బుచ్చిరాజు, కొయ్యలగూడెం టౌన్ అధ్యక్షులు మాదేపల్లి శ్రీనివాస్, బుట్టాయిగూడెం ప్రధాన కార్యదర్శి పూనెం రాజా పాల్గొన్నారు.

## ఉప్పాడి లో వైద్య శిబిరం

ప్రజా భూమి కాట్రేనికోన,



కాట్రేనికోన మండలంలోని ఉప్పాడి పంచాయతీ నందు స్థానిక సర్పంచ్ రంబాల రమేష్ అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "స్వస్త్ నారి శసక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.డెంటల్ వైద్యులు డాక్టర్ భవిత ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. స్త్రీల వ్యాధులపై కౌమార బాలికలు, మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందా వచ్చునని అన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహిళల్లో రక్తహీనత ఎక్కువగా ఉంటుందని దానిని నివారించేందుకు ఆహారపు అలవాట్లు మార్చుకోవాలని పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు, గుడ్లు, పాలు తదితర పోషకాహారం తీసుకోవాలని సూచించారు. రక్త హీనత వలన వచ్చే వ్యాధుల నుండి తమ కుటుంబాలను పరిరక్షించుకోవాలని కోరారు. 80 మంది మహిళలు కు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, హైపర్ టెన్షన్, డైబిటీస్ పరీక్షలు నిర్వహ్మాచారు. ఈ కార్యక్రమం లో ఉప్పాడి సర్పంచ్ రంబాల రమేష్, బంటుమిల్లి సర్పంచ్ గుత్తుల సత్యనారాయణ, ఎం ఎల్ హెచ్ పి కే శేషుబాబు, సూపర్ వైజర్స్ మోహన్, రమణమ్మ, ఏఎన్ఎంలు, అంగన్వాడి కార్యకర్తలు, పీహెచ్సి వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వెన్నెలస్ వస్త్రమందిర్ వెన్నెలస్ వాగు ఆధ్వర్యంలో నవరాత్రి సందర్భంగా గాజులు ప్రసాదం పంపిణీ కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి:- మధురవాడ



విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం మధురవాడ వెన్నెలస్ వస్త్రమందిర్ వెన్నెలస్ వాగు ఆధ్వర్యంలో దుర్గ నవరాత్రుల సందర్భంగా మధురవాడ ప్రాంతంలో ఉన్న దేవాలయాల్లో మిధునపురి వొడా కాలనీ రామాలయ దేవస్థానం దగ్గర 200 మందికి మరియు కొమ్మాది మూడు గుళ్ళు దేవస్థానం దగ్గర 400 మందికి చందనం పాలెం దుర్గాలమ్మ దేవస్థానం 400 మందికి పూజలో ఉన్న మహిళలకు గాజులు,ప్రసాదం, సుమారు 1000 మందికి వెన్నెలస్ వస్త్రమందిర్ వెన్నెలస్ వాగు ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది ఈ మూడు రోజులు పంపిణీ చేస్తారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు

## వరద బాధితులను అన్ని విధాలుగా ఆదుకోవాలని ( సి.పి.యం) తహసిల్దార్ కు వినతిపత్రం

ప్రజాభూమి,వి.ఆర్ పురం.





ఒకపక్క పోలవరం బ్యాక్ వాటర్ మరోపక్క వరదలు రావడంతో మండలంలోని మూడు నుంచి నాలుగు నెలలుగా రహదారులు లేక, పంట పొలాలు పూర్తిగా ముంపుకు గురై రైతులందరూ తీవ్రంగా నష్టపోవడం జరిగిందని, ప్రజలు కూలీలు పని లేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే ప్రభుత్వం నిత్యవసరాలు పంపిణీ చేసి నష్టపోయిన రైతులకు పంట నష్టం చెల్లించి వరద బాధితులందరికీ ఆర్థిక సహకారాన్ని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కు మంగళవారం వినతిపత్రం అందించారు. ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది సుమారు అయిదు సార్లు వరదరావడం అంటే వి.ఆర్ పురం మండలంలోని ప్రజలకు తీరని అన్యాయం జరిగిందని, ఇప్పటికైనా పాలకులు పోలవరం ప్రాజెక్టు నిర్మించడంలో చూపే శ్రద్ధ నిర్వాసితుల పై చూపించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్ అన్నారు. తక్షణమే నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇచ్చి పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. నిర్వాసితులందరినీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున నిర్వాసితులందరికీ న్యాయం జరిగే వరకు పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సోయం చినబాబు, మండల నాయకులు కారం సుందరయ్య పంకు సత్తిబాబు ఎంపీటీసీ పూనేం. ప్రదీప్ కుమార్, పోడియం శ్రీరామ్మూర్తి, తుర్రం బాబురావు, సవలం మారయ్య సర్పంచ్, గుండెపుడి లక్ష్మణరావు, కమ్మ చిచ్చు సత్యనారాయణ, చిక్కాల.రామారావు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ దుర్గ గుడికి కాలినడకలో వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి అభిమాని

### మోహన్ రెడ్డిని మార్గ మధ్యములో కలిసి సంఘీభావం తెలిపిన అంబేద్కర్ కోనసీమ జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి.

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.



రావులపాలెం – మండలంలోని రావులపాలెం గ్రామానికి చెందిన ద్వారంపూడి మోహన్ రెడ్డి 2019 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సీఎంగా, చిర్ల జగ్గిరెడ్డి ఎమ్మెల్యే గా గెలవాలని , గెలిస్తే భవాని మాల వేసుకుని కాలినడకన విజయవాడ దుర్గమ్మ సన్నిధికి వెళ్ళి దర్శనం చేసుకుంటానని మొక్కుకోవడం జరిగింది. అందులో భాగంగా మొక్కు తీర్చుకోవటానికి గత 5 రోజుల క్రితం రావులపాలెం నుండి కాలి నడకలో బయలుదేరారు. విషయం తెలుసుకొన్న జగ్గిరెడ్డి మార్గ మధ్యములో హనుమాన్ జంక్షన్ వద్ద మంగళవారం మోహన్ రెడ్డి ని కలిసి అతని కూడా ఒక కిలోమీటర్ నడిచి సంఘీభావం తెలిపిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి. ఈ సందర్బంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ కొన్ని అనివార్య కారణాల వల్ల గత 5 సంవత్సరాలు కుదరక పోవటంతో ఈ సంవత్సరం మాల వేసుకుని మొక్కు తీర్చుకుంటున్నాను అని తెలిపారు.

## మిరాకిల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక చేయూత

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం పేరవరం గ్రామంలో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో వేమగిరి చినబాబు తాటాకీల్లు పూర్తిగా గృహపకరణ వస్తువులు కాలి బూడిదయ్యింది. ఈ ప్రమాదంలో వేమగిరి చిన్నబాబు కుటుంబానికి తీవ్రంగా నష్టపోవడంతో ఏలేశ్వరం మండలం తిరుమాలి లో ఉన్న మిరాకిల్ మినిస్ట్రీస్ అండ్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధినేత డాక్టర్ పి. ప్రవీణ్ పాల్ 7వేల రూపాయలు విలువగల వంట పాత్రలు,పిల్లలకు స్కూల్ బ్యాగులు, నిత్యవసర వస్తువులు, బట్టలు, రెండు వేల రూపాయలు రూపాయల నగదుని ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు.ఈ సందర్భంగా ప్రవీణ్ పాల్ మాట్లాడుతూ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో తాటాకిల్లు పూర్తిగా దగ్ధమై సామాగ్రి అంతా బూడిదైపోవడం చాలా బాధాకరమైన విషయమన్నారు. మిరాకిల్ మినిస్ట్రీస్ తరపున వారికి ఆర్థిక సహాయం చేయడం జరిగిందని, ఇలాగే దాతలు ఎవరైనా ఉంటే ముందుకు వచ్చి వారికి సహాయం చేయవలసిందిగా కోరుతున్నామని ఆయన విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో వేమగిరి సత్యానందం, అబ్రహం,రాజబ్బాయ్, వేమగిరి బుచ్చిబాబు,జీవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డి వి వి సూర్యనారాయణ 87 వ పుట్టినరోజు పురస్కరించుకొని గాంధీజీ విగ్రహానికి శంకుస్థాపన



ప్రజా భూమి.ప్రతినిధి.జగ్గంపేట.

జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలంతంటికొండ .సీనియర్ రాజకీయ నాయకులు తంటికొండ మాజీ సర్పంచ్,గోకవరం మండల మాజీ ఎంపిపి, రాజమహేంద్రవరం ఆంధ్ర కేసరి యువజన సమితి మాజీ ప్రెసిడెంట్ దాసరి వీర వెంకట సూర్యనారాయణ పుట్టినరోజు వేడుకలు తంటికొండలో ఘనంగా జరిగినవి. సూర్యనారాయణ 87 వ పుట్టినరోజును కుమారుడు దాసరి సీతారామకృష్ణ ఎంతో ఘనంగా నిర్వహించారు. సూర్యనారాయణకు జిల్లాలో డబల్ మీసాల సూర్యనారాయణ అంటే అందరికీ సుపరిచితమే...రాజకీయంగా ఎన్నో పదవులు సాధించిన సూర్యనారాయణ పుట్టినరోజుని పురస్కరించుకొని తన కుమారులు మహాత్మ గాంధీజీ విగ్రహ స్థాపనకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా తంటికొండ సచివాలయం వద్ద గాంధీజీ విగ్రహానికి సూర్యనారాయణ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఎఫ్ఆర్ పి ఫైబర్ రియన్ ఫోర్స్ ప్లాస్టిక్ తో ఈ విగ్రహం తయారు కానుంది. సుమారు లక్ష రూపాయలతో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు గోకవరం మండల టిడిపి నేత దాసరి సీతారామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని తమ తల్లిదండ్రుల పేరిట ఎస్ వి ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని వారి కుమారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా శుభాకాంక్షలు అందించారు. గోకవరం సొసైటీ మాజీ చైర్మన్ దాసరి తమ్మనదొర, తంటికొండ దేవస్థానం చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్న దొర, తంటికొండ సర్పంచ్ బద్దిరెడ్డి సత్యనారాయణమ్మ అప్పన్న దొర, పుష్కర కాలువ చైర్మన్ మలిరెడ్డి సిరి, తంటికొండ దేవస్థానం మాజీ చైర్మన్ బద్దిరెడ్డి బాబి, తంటికొండ దేవస్థానం మాజీ చైర్మన్ పెద్దాడ వెంకన్న దొర, తంటికొండ పెద్ద చెరువు చైర్మన్ బద్దిరెడ్డి రవి, తంటి కొండ స్కూల్ ఛైర్మన్ నాగం వెంకటపతి , తంటి కొండ దేవస్థానం డైరెక్టర్ చింతల నాగు, యూనిట్ ఇంచార్జ్ గండిపూడి శ్రీధర్ ,తంటికొండ దేవస్థాన డైరెక్టర్ బీశెట్టి వెంకటేశ్వరరావు, దాసరి సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ సభ్యులు శ్రీమిథున్ రెడ్డి నికలిసిన మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు

ప్రజాభూమి మార్కాపురం



కూటమి ప్రభుత్వం మోపిన అక్రమ కేసులో బెయిల్ పొంది, రాజమండ్రి జైలు నుంచి విడుదలైన వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులు,పార్లమెంట్ సభ్యులు శ్రీమిథున్ రెడ్డి ని గిద్దలూరు మాజీశాసనసభ్యులు ,మార్కాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపిఇంచార్జి అన్నా రాంబాబు గారు,మార్కాపురం మాజి మార్కెట్ యార్డ్ చైర్మన్ గోలమారి శ్రీనివాసరెడ్డి ,శివరంపురం గ్రామ సర్పంచ్ దయ్యాల నాగ గురుబ్రహ్మం మంగళవారం ఉదయం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు.

## పోరాటాలతోనే సమస్యల పరిష్కారం : సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మండల నాలుగో మహాసభలు మండలంలోని రాయవరం రైల్వే స్టేషన్ లో జరిగాయి. ఈ మహాసభలకు ఏ రంగమ్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జీవి కొండారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వల్ల కార్మిక వర్గము తీవ్రంగా నష్టపోతుందని, ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక కర్షకులు, స్కీం వర్కర్లు అందరు ఐక్యంగా ఉండి కూటమి ప్రభుత్వ విధానాలను వ్యతిరేకంగా పోరాటం చేయాలని వారు పిలుపునిచ్చారు.కార్మిక వర్గాన్ని ఐక్యం చేసేందుకు విశాఖపట్నంలో జరుగుతున్నటువంటి ఆల్ ఇండియా మహాసభలు స్ఫూర్తిగా ఉండాలని, ఆస్ఫూర్తితో ఐక్యంగా పోరాటాలు చేయాలన్నారు. ముందుగా సిఐటియు జెండాను మండల కార్యదర్శి కే వెంకటేశ్వర్ రెడ్డి ఆవిష్కరించాడు. ఈ మహాసభల్లో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పి రూబెన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, గుమ్మా బాల నాగయ్య, మండల కార్యదర్శి తురక ఏడుకొండలు, సిఐటియు నాయకులు నాగరాజు కెవిపిఎస్ నాయకులు జె. నాగయ్య, మహిళా సంఘం నాయకురాలు డి సారా, నాయకులు ఎం మరియమ్మ, టి సరస్వతి, జి కొండమ్మ, జి శాంతి, వి. ఇర్మియ సిహెచ్ బాబ్, డివైఎఫ్ఐ నాయకులు గుంటూరు కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆదాయపన్ను శాఖ ప్రిన్సిపల్ కమిషనర్ పదవీ విరమణ కార్యక్రమం

### ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి

ప్రజాభూమి మార్కాపురం



మూడుదశాబ్దాలకుపైగా ఆదాయ పన్ను విభాగంలో అంకితభావంతో సేవలందించిన భూదాల కోటేశ్వరరావు, ఐఆర్ఎస్, హైదరాబాద్‌లో ప్రిన్సిపల్ కమిషనర్ ఆఫ్ ఇన్కమ్ ట్యాక్స్ హెూదా నుండి పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా బంజారా హిల్స్‌లోని ఓ ఆడిటోరియంలో సోమవారం ఘనంగా ఉద్యోగ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలుఉన్నతాధికారులు, సహచరులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు హాజరయ్యారు. ప్రముఖ పారిశ్రామికవేత్త, ఎస్ఆర్సి ల్యాబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి కూడా ఈ కార్యక్రమానికిహాజరై,కోటేశ్వరరావుకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి , "మూడు దశాబ్దాలకు పైగా ఆదాయపన్ను విభాగంలో అచంచలమైన అంకితభావంతో సేవలందించి, అత్యున్నత హెూదాలో పదవీ విరమణ చేసిన పశ్చిమ ప్రకాశం జిల్లా వాస్తవ్యులు శ్రీ భూదాల కోటేశ్వరరావు కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. భవిష్యత్తు జీవితం ఆరోగ్యం, ఆనందం, సౌభాగ్యంతో నిండి ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు.

## అప్పుల్లో మునిగిపోయాం: డిప్యూటీ సీఎం గారు త్వరగా రండి

### మూలపేట మత్స్యకారులు సమావేశం

యు కొత్తపల్లి, ప్రజా భూమి



మూలపేట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న. మత్స్యకార గ్రామ పెద్దలు, మత్స్యకారులు స్థానిక రామాలయం వద్ద మంగళవారం మరోసారి సమావేశం ఏర్పాటు చేసుకున్నారు..గత వారం రోజుల క్రితం ఫ్యాక్టరీల వల్ల కెమికల్స్ సముద్రంలోకి వదలడంతో మత్స్య సంపద నశించిపోతుందని ఉప్పాడ గ్రామస్తులు రోడ్డెక్కి ధర్నా చేశారు.. మూడు రోజుల ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ ఉప్పాడ చేరుకుని వారి సమస్యలపై అడిగి తెలుసుకున్న అనంతరం పదో తేదీన. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఉప్పాడ వస్తారని హామీ ఇచ్చారు. అయితే అప్పుడు ఉప్పాడ మత్స్యకారులు ఆడ మగ పనుల్లోకి వెళ్లకుండా పవన్ కళ్యాణ్ వచ్చేవరకు ఇంటి వద్ద ఉంటామని నిర్ణయం తీసుకున్నారు.అదే సమయంలో మూలపేట మత్స్యకారులు రోడ్డెక్కి వారు కూడా ధర్నా చేశారు.. వారు కూడా అదే నిర్ణయం తీసుకున్నారు వేటకి మత్స్యకార మహిళలు రొయ్యల ఫ్యాక్టరీలోకి వెళ్ళరాదని నిర్ణయం తీసుకున్నారు..ఇలా ఉండగా మంగళవారం. మూలపేటలో ఇద్దరి మత్స్యకారులు మత్స్య సంపద కొన్నట్లు తెలియడంతో మరల గ్రామంలో ఉన్న వారంతా సమావేశం ఏర్పాటు చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వచ్చి సమస్య తేలే వరకు సముద్రంపై మత్స్యకారులు వేటకు వెళ్లరాదని అదేవిధంగా మత్స్య కార మహిళలు రొయ్యల ఫ్యాక్టరీలోకి పనిలోకి వెళ్లరాదని. ఏకపక్షంగా సమావేశంలో మత్స్యకారులు నిర్ణయం తీసుకున్నారు.ఎవరైనా సముద్రం పై వేటకి. వెళితే 2000 జరిమానా కట్టాలని,. అదేవిధంగా మత్స్యకార మహిళలు ఫ్యాక్టరీలోకి వెళితే 1000 రూపాయలు జరిమానాన్ని సమావేశంలో నిర్ణయించుకు న్నారు.. ఈ సమావేశంలో పలువురు మత్స్యకార నాయకులు మత్స్యకారులు మాట్లాడుతూ. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ త్వరగా రావాలని గత వారం రోజుల నుంచి ఎక్కడికి వెళ్లకుండా ఉన్నామని అప్పుల ఊబిలో మునిగిపోయామని తెలియజే శారు.త్వరగా వచ్చి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

## ఎంపిపి పై అవిశ్వాస తీర్మానం

**మండలంలో మొత్తం తొమ్మిది ఎంపీటీసీ స్థానాలు**
**ఏడు వైసిపి కాగ రెండు టిడిపి**
**ఎంపీపీకి వ్యతిరేకంగా ఆరుగురు సభ్యులు నోటీసుపై సంతకాలు**

ప్రజాభూమి, జీలుగుమిల్లి



మండల ప్రజా పరిషత్ (ఎంపీపీ) అధ్యక్షురాలి పై అవిశ్వాసం ప్రకటిస్తూ పలవురు ఎంపీటీసీ సభ్యులు ఎంపీడీఓ నిఖిల్ మధు శరణ్ కు ఆర్డీఓ కార్యాలయం లోను అందజేశారు.ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ తో పాటు మరో 5 గురు ఎంపిటిసి లు అవిశ్వాస నోటీసుపై సంతకాలు చేసి ఆర్డీఓ కార్యాలయం లతో పాటు ఎంపీడీఓకు అందజేసినట్టు చెప్పారు.వైస్ ఎంపిపి సోమగాని.శ్రీనివాస్ తాటియాకులగూడెం ఎంపిటిసి సభ్యులు సున్నం సురేష్ లు మాట్లాడుతూ జీలుగుమిల్లి మండలంలో మొత్తం 9 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి.నాలుగేళ్ల క్రితం జరిగిన ఎన్నికల్లో వైసిపి ఏడు స్థానాల్లో ను,రెండు స్థానాల్లో టిడిపి కి చెందిన అభ్యర్థులు గెలుపొందారు. అయితే అప్పట్లో ఎంపీపీ పదవి సున్నం. సురేష్ ఆశించారు.కాని స్థానిక ఎమ్మెల్యే ఎంపిక మేరకు కోర్స.పోసమ్మ కు ఎంపీపీ పదవి దక్కింది.అయితే నాలుగు సంవత్సరాలు పూర్తి అయినా సరే ఆమె పదవి నుంచి దిగకపోవడం తో ఎంపీపీని పదవి నుంచి దించేయాలంటే మొత్తం సభ్యుల్లో మూడింట రెండు వంతుల మంది నోటీసుపై సంతకాలు చేయాల్సి ఉండగా మొత్తం 9 మంది ఎంపిటిసి సభ్యులకు గాను ఆరుగురు సోమగాని శ్రీనివాస్,సున్నం.సురేష్ ,ఉప్పల.లలిత కుమారి,పి.నాగమణి,కె.సుధారాణి, ఎం.వెంకటలక్ష్మి ఆరుగురు అభ్యర్థులు అవిశ్వాస అవిశ్వాస నోటీసుపై సంతకాలు చేసి ఆర్డీవో కార్యాలయ సూపరింటెండెంట్ కు స్థానిక ఎంపిడిఓ కి వినతిపత్రాన్ని అందచేసినట్లు తెలిపారు.

## జంగారెడ్డిగూడెం నుండి ఏలూరు రోడ్డు కోసం పాదయాత్ర..

ప్రజాభూమి, కామవరపుకోట



ఈరోజు గ్రీన్ఫిల్డ్ హైవే దగ్గర నుండి రావికంపాడు వరకు గల ప్రధాన రహదారి గోతులు గుంతలతో అస్తవ్యస్థంగా ఉన్న రోడ్డును ఇక్కడి ఉన్న ఎమ్మెల్యే గాని ప్రజాప్రతినిధులు గాని పట్టించుకోకపోవడం వలన మిధిన్ చక్రవర్తి కరుటూరి ఆధ్వర్యంలో పాదయాత్ర చేశారు ఆక్సిడెంట్ లు వాహనాలు పాడవడం జరుగుతున్నా ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న ఎమ్మెల్యే కి కనిపించేవిధంగా పాదయాత్ర చేసి కనువిప్పు కలగాలని ఈ రోజు దాదాపుగా 100 మందితో రోడ్డుమీద నడుచుకుంటూ రోడ్డు దుస్థితిని చుపించడం మరియు నెల రోజుల్లో రోడ్డు పొయ్యకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తానని చింతలపూడి ప్రజల రక్షణకొరకు దేనికైనా సిద్ధమేనని తెలియజేసారు..ఈ నిరసన కార్యక్రమాన్ని అందరు ఆదర్శంగా తీసుకొని అన్ని చోట్ల ఇదేవిధంగా చేస్తే మన రోడ్లు మన జీవితాలు బాగుపడతాయని తెలియచేసారు..ఈ కార్యక్రంలో కరుటూరి బాలస్వామి , అలుగు ఆనంద శేఖర్ , సాలి రాజశేఖర్ , బొడ్డు వాసు , మల్లెల్లి గంగరాజు , దొప్పసాని రామయ్య , నాగేశ్వరరావు , చల్ల రమేష్ , బత్రాజులు నాగేశ్వరరావు , పాకనాటి నాగేశ్వరరావు , కాకాని బాలస్వామి , మూలకాల సత్యనారాయణ , మానుకొండ వంశి , ప్రగడ నారాయణ , బద్దె ప్రేమ్ , కలింపుడి సుందర్రావు, నూనె హనుమంతురావు ఇంకా దాదాపుగా వందమందితో ఈయొక్క పాదయాత్ర సాగింది అని మిధిన్ చక్రవర్తి తెలియజేసారు.

## దీన్ని రద్దు చేయాల్సిందే!!
### ఎస్సీల వర్గీకరణ దళితుల ఐక్యత పై దేశవ్యాప్త రాజకీయ కుట్ర

ప్రజాభూమి ఏలూరు




స్థానిక లేడీస్ క్లబ్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో నేషనల్ ప్రెసిడెంట్ రాక్స్, మాల మహానాడు డా ఆర్ ఎస్ రత్నాకర్ మాట్లాడుతూ మోడీ, బీజేపీ, ఎస్సీ వర్గీకరణ పేరుతో దళితుల ఐక్యత పై దేశవ్యాప్తంగా చేస్తున్న చరిత్రలోనే అతి పెద్ద రాజకీయ కుట్ర!!.మిత్రులారా అసలు ఈ ఎస్సీ వర్గీకరణను ఉదాహరణ గా పంజాబ్ హర్యానాలో మొట్టమొదటిగా ఈ దేశంలో చేసింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే, బీజం కాంగ్రెస్ పార్టీ వేస్తే దీన్ని దేశం మొత్తం చేశాడు మన మోడీ నిజానికి ఎస్సీ వర్గీకరణ వల్ల వందలో నలుగురికే బెనిఫిట్ జరుగుతోంది,ఈ వందలో నలుగురికి ఇచ్చే ఈ ఈ ఫలాలను దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాలకు ఎలా పంచుతారు మోడీ ? అలాగే ఈ నాలుగు సీట్లను తెలుగు రాష్ట్రాల్లో 59 ఎస్సీ కులాలకు చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఎలా పంచుతారు? ఇది దళితుల ఐక్యతపై కుట్ర కాదా అని ప్రశ్నిస్తూ ఉన్నాను,చంద్రబాబు మాల సామాజిక వర్గం పై పగతీచు కుంటే,మాలల హెూల్సేల్ మేనమామ మాలలకు అన్యాయం జరుగుతున్న ముద్దులతో సరిపెట్టేసాడు తప్ప ఈనాటికీ స్పందించలేదు, ఎస్సీ వర్గీకరణ చట్టాలు అయిపోయినవి కదా, ఇక చేసేదేముందని అనుకోకండి మిత్రులారా, ప్రజల తలుచుకుంటే ఏ చట్టాలైన ప్రజాస్వామ్యంలో వెనక్కి తీసుకోవాల్సిందే, రిజర్వేషన్లు బెనిఫిట్ పొందిన మాల ఉద్యోగుల రా మాల జాతిని తొక్కేస్తా ఉన్నారు. ఇకనైనా కళ్ళు తెరిచి బయటకు రండి మా ఈ పోరాటానికి మద్దతు ఇవ్వండి, తెలుగు రాష్ట్రాల్లో ఏ నాడు ఎదుర్కొనటువంటి గడ్డు పరిస్థితిని మాల సామాజిక వర్గం ఈరోజు ఎదుర్కొంటూ ఉంది,పూర్తిగా తెలుగు రాష్ట్రంలో మన కులం యొక్క ఉనికిని కోల్పోయాం, శాంతియుత పోరాటానికి సిద్ధం కండి మిత్రులారా అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కీర్తి నారాయుడు, ఈదూరి గంగరాజు, నంబూరు వరప్రసాద్, తుమ్మల ఫ్రాన్సిస్ , కొప్పుల ప్రేమ్, ఉప్పు లక్ష్మీకాంత్, మత్తే బాబీ,నెల్లి సూరిబాబు,నల్లి సునీల్,కనికెళ్ల నాని పాల్గొన్నారు.

## కరూర్ లో పర్యటించిన ఎంపీల బృందం

**మనసు కలిచివేసింది...ఎంపీ మహేష్ యాదవ్**

ప్రజా భూమి ఏలూరు జిల్లా ప్రతినిధి



కరూర్ లో టీవీకే పార్టీ ర్యాలీ సందర్భంగా జరిగిన తొక్కిసలాటకు ఆ పార్టీతోపాటు, ప్రభుత్వ వైఫల్యం కూడా స్పష్టంగా కనపడుతోందన్నారు ఎంపీ మహేష్ కుమార్. తమిళనాడులోని కరూర్ లో టీవీకే పార్టీ ర్యాలీ సందర్భంగా తొక్కిసలాట జరిగిన ప్రదేశాన్ని 8 మంది సభ్యుల ఎన్డీఏ ఎంపీల బృందం పరిశీలించింది. ఈ బృందంలో సభ్యుడిగా ఉన్న ఏలూరు టీడీపీ ఎంపీ మహేష్ యాదవ్ అక్కడి నుంచే ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం, బీజేపీ జాతీయ అధ్యక్షుని సూచనలమేరకు దుర్ఘటన జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి, స్థానికులతో మాట్లాడి వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేశామన్నారు. బాధితులను పరామర్శించినప్పుడు వారు చెప్పిన విషయాలు తమను ఎంతో ఆవేదనకు గురిచేశాయన్నారు ఎంపీ మహేష్ కుమార్. మృతుల్లో మహిళలు, పిల్లలు, కొత్తగా పెళ్లైన జంటలు కూడా ఉండటం మనసును కలిచివేసిందన్నారు.ఎన్డీయే ఎంపీల బృందానికి కన్వీనర్ గా వ్యవహరించిన హేమమాలిని, బృందంలోని మరో సభ్యుడు బీజేపి ఎంపీ అనురాగ్ ఠాకూర్ విలేఖరులతో మాట్లాడుతూ, టీవీకే పార్టీ నేతలు ర్యాలీ నిర్వహణ సరిగా చేయలేక పోయారని, ప్రభుత్వ, పోలీసు వ్యవస్థ వైఫల్యం కూడా స్పష్టంగాకనపడుతోందన్నారు. నివేదిక తయారు చేసి బీజేపీ జాతీయ అధ్యక్షునికి అందజేస్తామని ఎంపీల బృందానికి కన్వీనర్ గా వ్యవహరిస్తున్న హేమా మాలిని తెలిపారు.అంతకుముందు ఎంపీల బృందానికి కోయంబత్తూర్ ఎయిర్పోర్టులోతమిళనాడు బీజేపీ చీఫ్ నైనార్ నాగేంద్రన్, మాజీ అధ్యక్షుడు అన్నామలై సాదర స్వాగతం పలికారు. ముందుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించిన ఎన్డీయే ఎంపీల బృందం, అక్కడినుంచి కరూర్ లో ర్యాలీ జరిగిన ప్రదేశానికి వెళ్లి స్థానికులతో మాట్లాడి దుర్ఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాలుగు బృందాలుగా విడిపోయిన ఎంపీల బృందం తొక్కిసలాటలోమృతి చెందిన ప్రతి ఒక్కరి ఇళ్లకు వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. శోకసముద్రంలో మునిగిపోయిన కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, న్యాయం జరిగేట్లు చూస్తామని హామీ ఇచ్చారు. కరూర్ పరిశీలనకు వెళ్ళిన ఎన్డీయే ఎంపీల బృందంలో కన్వీనర్ హేమా మాలినితో పాటు, బీజేపీ ఎంపీలు అనురాగ్ ఠాకూర్, తేజస్వి సూర్య, బ్రిజ్ లాల్, అప్రజిత సారంగి, రేఖా శర్మ, శివసేన ఎంపీ శ్రికాంత్ షిండే, ఏలూరు టీడీపీ ఎంపీ మహేష్ యాదవ్ ఉన్నారు.

## భద్రాచలం వద్ద గోదావరి నదికి 2వ ప్రమాద హెచ్చరిక జారీ

**-బోట్లు,గజఈతగాళ్లను సిద్ధం చేయాలి...**
**-అధికారులు, గ్రామ,మండల స్థాయి అధికారులెవరూ ప్రధాన కార్యస్థానం విడిచి వెళ్ళవద్దు...**
**-అధికారులకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశం...**

ప్రజా భూమి ఏలూరు జిల్లా ప్రతినిధి



గోదావరి నదికి భద్రాచలం వద్ద రెండవ ప్రమాద హెచ్చరిక జారీ అయిన దృష్ట్యా అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేలా ముందస్తు ప్రణాళికతో సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు.ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు బోట్లు , గజఈతగాళ్లను సిద్ధం చేయాలనీ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముంపు ప్రమాదం ఉండే ప్రాంతాల ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. ముఖ్యంగా గర్భిణీలు, వృద్దులు, పిల్లలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారిని, విభిన్న ప్రతిభావంతులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. ప్రసవానికి సిద్ధంగా ఉన్న గర్భిణీలను దగ్గరలోని సిహెచ్సి లకు తరలించాలన్నారు. వరద ఉధృతి ఎక్కువగాఉన్న కాజ్ వే, కల్వర్టుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేయాలని, ప్రజలు ప్రయాణించకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. వరదల సమయంలో విద్యుత్ స్థంబాల కారణంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా సంసిద్ధత చర్యలు తీసుకోవాలని, వరద పునరావాస కేంద్రాలలోను, సహాయక చర్యలు తీసుకొనే ప్రదేశంలో విద్యుత్ సరఫరాకు ఆటంకం లేకుండా చూడాలని, జెనరేటర్లు ఏర్పాటుచేయాలని కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.వరద తీవ్రత ఎక్కువగా ఉన్న దృష్ట్యా గోదావరి నదీ తీరప్రాంత ప్రజలు అధికారులతో సహకరించి సురక్షిత ప్రాంతాలకు తరలి రావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రమాద పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, అందుకు తగిన విధంగా చర్యలు తీసుకునేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు.

## షార్ట్ ఫిలిం విడుదల చేసిన ఎం ఎల్ ఎ రోషన్

**సందేశాత్మక చిత్రాలు ఆదరించాలి-షార్ట్ ఫిలిం విడుదల చేసిన ఎం ఎల్ ఎ రోషన్**

ప్రజాభూమి (చింతలపూడి) ఏలూరు జిల్లా ప్రతినిధి



రోడ్డు ప్రమాదాల నివారణపై సందేశాత్మకత చిత్రం నిర్మించడం అభినందనీయం అని చింతలపూడి నియోజకవర్గ ఎంఎల్ఏ సొంగ రోషన్ కుమార్ అన్నారు. మంగళవారం"హెల్మెట్ "జర భద్రం బిడ్డ " అనే టైటిల్ తో ఆర్ ఆర్ క్రియేషన్ యర్రగుంటపల్లి గ్రామ వాస్తవ్యుడు నిర్మించిన సందేశాత్మక షార్ట్ ఫిల్మ్ ను దసరా శుభాకాంక్షలతో ఎమ్మెల్యే సొంగ.రోషన్ కుమార్ చేతుల మీదుగా రిలీజ్ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యంగా హెల్మెట్ వాడాలని అన్నిటి కంటే ప్రాణం చాల విలువైనదని హెల్మెట్ ధరించి ట్రాఫిక్ రూల్స్ పాటించాలి అని సూచించారు. ప్రమాదాలు నివారించాలని పని మీద బయటకు వెళ్లిన ప్రతి ఒక్కరూ ఇంటికి క్షేమంగా తిరిగి రావాలని మీ కుటుంబాలు ఎంతో ఆశతో ఎదురు చూస్తూ ఉంటాయని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలని తెలియజేశారు . ఈ హెల్మెట్ షార్ట్ ఫిల్మ్ ద్వారా చిత్ర బృందం చక్కనైన సందేశం తెలియజేశారు అని,ఇక ముందు కూడా మంచి సందేశాత్మక చిత్రాలు నిర్మించాలని ఆశా బావం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు చీదరాల మధుబాబు,టిడిపి నాయకులు గోలి శాంతరెడ్డి ,చిత్ర కథ.దర్శకుడు ఉమ్మడి. రాజారావు, కోటమర్తి రవి ,ఉమ్మడి శ్రీను చిత్ర బృందం పాల్గొన్నారు

## ప్రధాన రహదారిపై కూరుకుపోయిన వరద బాధితుల బియ్యం లారీ

ప్రజాభూమి, వేలేరుపాడు



గోదావరి వరద చుట్టుముట్టిన పలు గ్రామాల వరద బాధితులకు తరలిస్తున్న బియ్యం లారీ వేలేరుపాడు కుక్కునూరు మధ్య గుళ్ళవాయి సమీపంలో ప్రధాన రహదారిపై కూరుకుపోయిన సంఘటన మంగళవారం సాయంత్రం జరిగింది. దీనితో విషయం తెలుసుకున్న ఆర్డీవో ముక్కంటి ఆర్ఐ భుజంగరావు ఎంపీడీవో శ్రీహరి లు హుటా హుటేనా సంఘటన స్థలానికి చేరుకొని జెసిబి, ట్రాక్టర్ల సహాయంతో బియ్యం లారీని బయటకు తీసి సంబంధిత గ్రామాలకు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, గోదావరి వరద పెరుగుతున్న దృశ్య, వరద చుట్టూ ముట్టిన గ్రామాలలో ప్రభుత్వ సహాయ సహకారాలను అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా జలదిగ్బంధంలో ఉన్న గ్రామాలకు ప్రజలు రాకపోకలు సాగించేందుకు పడవలు మరపడవలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఎక్కడ ఏ విధమైన అవాంఛనీయటి సంఘటనలు చోటు చేసుకోకుండా అధికారులను నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## 9వ రోజు నాయక ఎస్టీ సర్టిఫికెట్లు ఇవ్వాలని రిలే నిరాహార దీక్షలు



ప్రజాభూమి, కామవరపుకోట

నాయకులకు కులస్తులకు ఎస్టీ సర్టిఫికెట్లు ఇప్పించేందుకు చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ తమ ప్రయత్నం చేస్తున్నారని టిడిపి కామవరపుకోట మండల అధ్యక్షులు ఏలూరు హరిబాబు అన్నారు.ఈరోజు కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ ప్రెసిడెంట్ ఏలూరు హరిబాబు , మాజీ ఉప సర్పంచ్ నక్కలపూడ సూర్యనారాయణ , బొబ్బిలి డౌన్, రవి, మొదలగు మొదలగు మండలంలోని టిడిపి నాయకులు రిలే నిరాహార దీక్ష కు సంఘీభావం తెలియజేశారు. మండల పార్టీ ప్రెసిడెంట్ మాట్లాడుతూ నాయకులకు ఎస్టీ సర్టిఫికెట్లు ఇప్పించేందుకు, చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ తో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని తెలియజేశారు.

## లలిత పీఠంలో దుర్గా అమ్మవారిగా పూజలు

ప్రజాభూమి, కామవరపుకోట



లలితా శ్రీపీఠ ం నందు అమ్మవారు దుర్గాదేవిగా పూజలు అందుకున్నారు. ప్రాతఃకాలమున యజమానులచే శ్రీచక్రరాజమునకు గోక్షీరాభిషేకం, కుంకుమార్చన నిర్వహించారు. భక్తులు సామూహిక లలితాసహస్ర నామపారాయణ చేసిన తదుపరి దుర్గబాబు ఆశీర్వచనం చేసి తీర్ధ ప్రసాదవితరణ చేసారు.అనంతరం అన్నప్రసాదవితరణ జరిగింది. శేషవాహనంపై అమ్మవారు ఊరేగింపుగా వెళ్లి భక్తులను అనుగ్రహిం చారు.

## శ్రీ శ్రీ శ్రీ దుర్గ దేవి గా పూజలు అందుకున్న అమ్మవారు

ప్రజాభూమి,జీలుగుమిల్లి



శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి అమ్మవారిగా అలంకరింపజేసి పూజలు నిర్వహించారు. జీలుగుమిల్లి మండలంలోని పాముల వారి గూడెంలో గల రామాలయంలో ఏర్పాటు చేసిన నవరాత్రుల్లో యంద్రపాటి రామచంద్ర రావు దంపతులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. అమ్మ వారికి ధూప దీప నైవేద్యం సమర్పించారు. ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, భజనలు కీర్తనలు , లలితా సహస్రనామాలు ఆలకింపజేశారు నిర్వహించారు. భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

## అంజన్న సన్నిధిలో అన్నదానం



ప్రజా భూమి పెదపాడు ప్రతినిధి

ఏలూరు జిల్లా పెదపాడు మండలం అప్పనవీడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో మంగళవారం సందర్భంగా 300మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ దాతలు సహకారంతో నిర్వహించారు. కన్నికంటి శ్రీనివాసరావు, మాధవి దంపతులు హనుమాన్ జంక్షన్ హనుమాన్ జంక్షన్ వాస్తవ్యులు తన సహాయ అందించినట్లు పాలక మండల చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో పీ. తారకేశ్వరరావు,ధర్మకర్త మండలి సభ్యులు, సిబ్బంది సేవా బృందం వారు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ చండీ దేవి గా పూజలు అందుకున్న అమ్మవారు

ప్రజాభూమి,జీలుగుమిల్లి



శ్రీశ్రీశ్రీ చండీ దేవి అమ్మవారిగా అలంకరింపజేసి పూజలు నిర్వహించారు. జీలుగుమిల్లి మండలంలోని పాముల వారి గూడెంలో గల రామాలయంలో ఏర్పాటు చేసిన నవరాత్రుల్లో భాగంగా వల్లభనేని సత్య నారాయణ కమల దంపతులు, గూడవెల్లి వెంకట్రావు వెంకట రత్తాలు దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. అమ్మవారికి ధూప దీప నైవేద్యం సమర్పించారు. ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, భజనలు కీర్తనలు, లలితా సహస్రనామాలు ఆలకింపజేశారు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## సింగవరం వద్ద పాదయాత్ర చేస్తున్న భవానీలకు అల్పాహారం, భోజనాలు అందజేత



దెందులూరు, ప్రజా భూమి ప్రతినిధి:

16 నెంబర్ జాతీయ రహదారి గుండుగోలను సింగవరం వద్ద గ ు ం డ ు గో ల న ు గ్రామానికి చెందిన దాతఇందుకూరి లక్ష్మీపతి రాజు, వారి కుమారుడు రాము, సోమన్ వెంకటరావు ఆధ్వర్యంలో విజయవాడ ఇంద్రకీలాద్రి కి దసరా సందర్భంగా మాల ధరించి పాదయాత్రకు వెళ్తున్న భవానీలకు 16 రకాల అల్పాహారాలు తో పాటు భవానీలకు భోజనం, త్రాగునీరు ,మజ్జిగ అందించే కార్యక్రమాన్ని గుండుగొలను గ్రామానికి చెందిన దాత ఇందుకూరి లక్ష్మీపతి రాజు వారి కుమారుడు ఇందుకూరి రాము సోమన్ వెంకటరావులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు దాట్ల సీతారామరాజు, శ్రీనివాసరాజు, టిడిపి నాయకులు పట్నాల ప్రసాద్ బాబుఉన్నారు.

## రావిగొప్పలో యేసుక్రీస్తు వారి నూతన మందిర ప్రతిష్ట మహెూత్సవం

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న పీతాని వెంకట్.**

పోడూరు ప్రజాభూమి ప్రతినిధి

దేవుని మందిరము సమస్త జనులకు ప్రార్ధన మందిరము అనబడునని దైవజనులు సిహెచ్ విజయబాబు అన్నారు.పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం గుమ్ములూరు పంచాయతీ పరిధి రావి గొప్పలో అత్యంత సుందరంగా నిర్మించిన నూతన యేసు క్రీస్తు వారి ప్రార్ధనా మందిరాన్ని మంగళవారం దైవజనులు, సంఘవిశ్వాసులు ప్రార్ధనలు, ఏసుక్రీస్తు కీర్తనలతో ప్రతిష్టించారు.ఈ నూతన మందిర ప్రతిష్ట మహెూత్సవానికి మాజీ మంత్రి,పోలిట్ బ్యూరో సభ్యులు,శాసనసభ హక్కుల కమిటీ చైర్మన్,ఆచంట నియోజకవర్గం శాసనసభ్యులు పితాని సత్యనారాయణ తనయులు,టిడిపి యువ నాయకులు ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన మందిర ప్రతిష్ట మహెూత్సవ శుభాకాంక్షలు సంఘవిశ్వాసులకు దైవజనులకు తెలియజేశారు.యేసుక్రీస్తు వారి నూతన మందిర ప్రతిష్ట మహెూత్సవానికి హైదరాబాదు నుంచి ప్రత్యేకంగా విచ్చేసిన ప్రత్యేక అతిథి ఇవాంజెలిస్ట్, హైకోర్టు అడ్వకేట్,సిటిసి,చెల్ మెడ సుధాకర్ ఆయన చేతుల మీదగా రిబ్బన్ కత్తిరించి మందిర ప్రవేశం చేశారు.ఈ సందర్భంగా ఇవాంజెలిస్ట్ సుధాకర్ తన అమూల్యమైన దైవ సందేశాన్ని అందించి, దైవ జనులు సిహెచ్ విజయ బాబు వారి కుటుంబాన్ని ఆ దేవాది దేవుడు ఆశీర్వదించాలని తన మనస్ఫూర్తిగా




కోరుతున్నానని అన్నారు. తదనంతరం విశిష్ట అతిథులుగా పాల్గొన్న ఫిలదెలఫియా బైబిల్ ఇనిస్ట్యూట్ రెవరెండ్ ఎస్ఆర్ ప్రసాద్ రెడ్డి, ఆచంట నియోజకవర్గం క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు రేవ: డాక్టర్ :నక్క వినోద్ శర్మ,ఫెయిత్ హెూమ్ చర్చ్ దైవజనులు వై రూబేను,విజయవాడ నుంచి విచ్చేసిన రెవ : ఆనంద్ ఏసుక్రీస్తు నూతన మందిర ప్రతిష్ట కొరకు ప్రత్యేక ప్రార్ధనలు చేసి తమ అమూల్యమైన దైవ సందేశాన్ని అందించారు.తదనంతరం యేసుక్రీస్తు నూతన ప్రార్ధన మందిరాన్ని నిర్మించిన పాస్టర్ విజయబాబు మాట్లాడుతూ ఈ నూతన దేవుని మందిరాన్ని నిర్మించడానికి ఏసుక్రీస్తు వారు నన్ను ప్రేమించి మందిరాన్ని నిర్మించడానికి తనకు అన్ని విధాలా సహాయం చేశారని అందుకు దేవాది దేవునికి తన కృతజ్ఞతా స్తుతులు చెల్లిస్తున్నానని అన్నారు. నూతన మందిర ప్రతిష్ట మహెూత్సవం అనంతరం దైవజనులకు సంఘవిశ్వాసులకు ప్రేమ విందును అందించారు.ఈ నూతన మందిర ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో సర్పంచ్ గొట్టుముక్కల సోనియా రమేష్, టిడిపి నాయకులు చిర్రా బాలాజీ, దొంగ ప్రసాద్, పితాని సూర్యనారాయణ, దైవజనులు మాకా తులసీదాసు,తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

కాకినాడ, కోనసీమ 5

బుధవారం , 1 అక్టోబర్, 2025

## ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా దుర్గాదేవి ఆలయ దర్శనం

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా ప్రత్తిపాడు చెక్‌పోస్ట్ సమీపంలోని జాతీయ రహదారిపై ఉన్న దుర్గాదేవి ఆలయాన్ని ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా మంగళవారం సందర్శించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్న సమా రాధన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులతో కలిసి పూజా కార్యక్రమాలలో పాల్గొని, అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి శ్రేణులు మహిళలు భక్తులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రులు పర్యటన చేయాలి

ప్రజాభూమి, వి.ఆర్.పురం



ఐదు సార్లు వరదలు సంభవించి జలదిగ్బంధంలో చిక్కుకొని నానా అవస్తలు పడుతున్న వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రులు పర్యటన చేసి, ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుంటే బావుంటుందని, చిన్న మట్టపల్లి పంచాయతీ సర్పంచ్ పిట్ట రామారావు, పీసా ఉపా అధ్యక్షుడు కొటం జయరాజు అన్నారు. వరద బాధితుల సమస్యలపై పిట్ట రామారావు, కొటం జయరాజు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉపముఖ్యమంత్రి గాని, మంత్రులు గాని పర్యటన చేస్తే బాగుండేది కానీ, ఈ ప్రాంతంలో పర్యటిస్తే పోలవరం గురించి అలాగే ప్యాకేజీ గురించి అడుగుతారు అని ఈ ప్రాంతంలో పర్యటించడానికి మంత్రులు మొఖం సాటేస్తున్నారని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పోలవరం ముంపు బాధితులకు, వరద బాధిత కుటుంబాలకు ప్రతి కుటుంబానికి 25 కేజీలు బియ్యం, అలాగే నిత్యవసరకులు కూడా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎందుకంటే గోదావరి శబరి వల్ల ఇప్పటికి జూలై నుంచి సెప్టెంబర్ వరకు ఎటువంటి సరుకులు ఇవ్వని రాష్ట్ర ప్రభుత్వం, అలాగే ఎటువంటి ఉపాధి లేక ఇబ్బంది పడుతున్న ముంపు బాధితులకు తక్షణమే ఆర్థిక సాయం కింద ప్రతి కుటుంబానికి 5000 రూపాయలు ఇవ్వాలని గుండుగూడెం, చింతరేగుపల్లి గ్రామస్తుల తరుపున వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వరద ముంపు బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం

**(ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ ఎం శిరీషదేవి).**

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



వరద బాధితులను అన్ని విధాలా ఆదుకుంటామని, రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ ఎం. శిరీష దేవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇటీవల గోదావరి వరదలకు నష్ట పోయిన బాధితుల విషయం పై శాసనసభ సమావేశంలో ఆమె ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టిలో ఉంచారు. ఈ సందర్బంగా ఆమె వరద బాధితులకు నిత్యావసర సరుకులు బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలియజేసారు. అలాగే బాధితులకు రూ. 3000/-చొప్పున నష్ట పరిహారం అందజేస్తామన్నారు. ప్రాముఖ్యంగా నష్ట పోయిన మిర్చి రైతులకు న్యాయమైన సహాయం అందజేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

## ఏలేశ్వరం లోని దిబ్బలపాలెం సంతోషి మాతకు బోనాలు సమర్పించిన మహిళా భక్తులు, భవానిలు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలో ఉన్న దిబ్బలపాలెం, సాయి నగర్ ప్రాంతాలలో సంతోషి మాత ఉత్సవ్ కమిటీ సభ్యులు కనక దుర్గా అమ్మవారి బోనాల మహోత్సవాలను మంగళవారం భారీ స్థాయిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ సుమారు 250 మంది మహిళలు బోనాల మహోత్సవాల్లో స్వయంగా పాల్గొనడం జరిగిందని అమ్మవారిని భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాల ఉత్సవాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఉదయం నుండి ఉపవాసం ఉండి భక్తి శ్రద్ధలతో పట్టణ పురవీధుల గుండా బోనాలు ఎత్తుకొని తిరగడంతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మూది నారాయణ స్వామి,మీసాల సత్యం,గునాపు అశోక్,మజ్జి రామకృష్ణ,చల్లా ప్రసాద్,ఒమ్మి కృష్ణ,కర్రి రాంబాబు,మజ్జి శ్రీను ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపికైన భాష్యం విద్యార్థులు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో భాష్యం స్కూల్ విద్యార్థులు సెప్టెంబర్ 11 వ తేదీన కాకినాడ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 14 మరియు అండర్ 17 జిల్లాస్థాయి ఆర్చరీ పోటీలలో పిఠాపురం భాష్యం పాఠశాలకు చెందిన సిహెచ్ .లోహిత్ సెవెంత్ క్లాస్‌బి .జైదీప్ ఎయిత్ క్లాస్ . అండర్ 14 విభాగంలో మరియుజే ఆర్. అరుణ్ టెన్త్ క్లాస్‌జే ఆర్ .ఆదిత్యటెన్త్ క్లాస్. అండర్ 17 విభాగంలో రాష్ట్రస్థాయికిఎంపికయ్యారని భాష్యం పాఠశాల ప్రిన్సిపల్ పోలుపర్తి వేణు తెలియజేశారు.రాష్ట్రస్థాయికి ఎంపికైన ఆర్చరీ విద్యార్థులను విద్యాసంస్థల జోనల్ ఇన్చార్జ్ వి గోవిందరాజు ప్రత్యేకంగా అభినందించారు విద్యార్థులు రాష్ట్రస్థాయిలో కూడా అత్యున్నత స్థాయి ప్రదర్శన ఇవ్వాలని తద్వారా జాతీయస్థాయిలో గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు..పాఠశాల స్థాయిలోనే ఫిజికల్ ఎడ్యుకేషన్ను ఒక సబ్జెక్టుగా బోధిస్తున్నామని తెలియజేశారు.భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ చరవాణి ద్వారా విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ గోవిందరాజు పాఠశాల ప్రిన్సిపల్ పి వేణు, ప్రైమరీ హెచ్ఎం శ్రీమతి అరుణ, పి టి టి అర్జున్ పాల్గొన్నారు.



# ఉగ్రరూపం దాల్చిన గోదావరి

**జలదిగ్బంధంలో చిక్కుకున్న దాదాపు 40 గ్రామాలు.**
**రెండోవ ప్రమాద హెచ్చరికను దాటి ప్రవహిస్తున్న గోదావరి.**
**సహాయక చర్యలు కోసం లాంచీలు, నాటు పడవలను ఉపయోగిస్తున్న అధికారులు.**

ప్రజాభూమి, వి.ఆర్.పురం





గోదావరి నదికి ఎగువు ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు గోదావరి నది ఉగ్రరూపం దాల్చి ఉధృతంగా పొంగి ప్రవహిఅంటుంది. ఉదృతంగా పెరుగుతున్న గోదావరి వరద భద్రాచలం వద్ద మంగళవారం సాయంత్రానికి 49.90 అడుగులకు చేరుకొని ప్రవహిస్తుంది. దీంతో భద్రాచలం వద్ద అక్కడి అధికారులు రెండోవ ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. అదేవిధంగా విఆర్ పురం మండలం వద్ద పెరుగుతున్న గోదావరి ఉధృతి మంగళవారం నాటికి 19.50 మీటర్ల కు చేరుకొని ఉధృతంగా ప్రవహిస్తుంది. విఆర్ పురం వద్ద ప్రవహిస్తున్న వరద ఉద్ధృతి డేంజర్ లెవెల్లో ప్రవహిస్తుంది. విఆర్ పురం కి ఇటు శభరి నది కూడా స్వల్పంగా పెరుగుతూ ప్రవహిస్తుంది. పెరుగుతున్న ఈ వరద ఉధృతి చూస్తుంటే మూడో ప్రమాదం హెచ్చరికను కూడా దాటే అవకాశం కనిపిస్తుంది. గోదావరి శబరి నదులు ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు రెండు నదులకు వరద ఉధృతి పెరుగుతూ వస్తుంది. వి ఆర్ పురం వద్ద శబరి నది ఉధృతంగా ప్రవహించడం వల్ల భద్రాచలం కంటే ఇక్కడ ఎక్కువ రిడింగ్ నమోదవుతుంది. ఇదే విధంగా కొనసాగితే ఈరోజు రాత్రికి మూడోవ ప్రమాద హెచ్చరికను దాటే అవకాశం కనిపిస్తుందని స్థానికులు పలువురు అభిప్రాయపడుతున్నారు. పెరుగుతున్న వరద ఉధృతి వల్ల మండలంలోని పలుచోట్ల రహదారుల పైకి వరద నీరు చేరుకొని ప్రవహిస్తున్నాయి. మండలంలోని రామవరం రామవరప్పాడు గ్రామాల మధ్య గల వాగు నుంచి వరద నీరు రోడ్డుపైకెక్కి ప్రవహిస్తుంది, అదేవిధంగా తుష్టివారిగూడెం, అడవి వెంకన్నగూడెం గ్రామాల మధ్యలో కూడా వరద నీరు రోడ్డుపైన ప్రవహిస్తుంది, చెంతరేవుపల్లి కన్నాయి గూడెం గ్రామాల మధ్య కూడా రోడ్డుపైకి వరద నీరు చేరుకుంది, శ్రీ రామగిరి, సీతంపేట గ్రామాల మధ్య, సీతంపేట మొద్దులగూడెం గ్రామాల మధ్య కూడా రోడ్డుపైకి వరద నీళ్లు చేరుకొని ప్రవహిస్తుంది. అదేవిధంగా వడ్డీగూడెం వడ్డీగూడెం కాలనీ గ్రామం వద్ద, ఇప్పూరు పాచవరం గ్రామాల మధ్య పెరుగుతున్న వరద ఉధృతి రోడ్డు పై నుంచి ప్రవహిస్తుంది. పెరుగుతున్న వరద ఉధృతి వల్ల పలుచోట్ల రోడ్లపైకి వరద నీరు చేరుకొని ప్రవహించడం వల్ల దాదాపు 40 గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. పొంగి ప్రవహిస్తున్న వరద ఉధృతి ప్రభావంతో చింతూరు విఆర్ పురం మండలానికి, మరోవైపు భద్రాచలానికి రాకపోకలు నిలిచిపోయాయి, అదేవిధంగా జలదిగ్బంధంలో చిక్కుకున్న 40 గ్రామాలకు, మండల కేంద్రానికి రాక పోకలు నిలిచిపోయాయి, అత్యవసర పరిస్థితుల్లో మండలానికి రాకపోకలు నిర్వహించేందుకు అధికారులు మర పడవలను ఆయా గ్రామాల వద్ద ఏర్పాటు చేశారు.



## పిఠాపురం పాదగయాక్షేత్రాలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి సుభాష్

**- పదోవశక్తిపీఠం పురోహితిక అమ్మవారిని సందర్శించిన మంత్రి**
**- రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలలీ మంత్రి సుభాష్**

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో ప్రసిద్ధిగాంచిన పాత గయ క్షేత్రంలోశ్రీ ఉమా కుక్కుటేశ్వర స్వామి,శ్రీరాజరాజేశ్వరి, అమ్మవారు పదవశక్తిపీఠం పురోహితిక అమ్మవారిని శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రుల సందర్భంగా పాతగయ క్షేత్రంలోరాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తొమ్మిదోవరోజు దుర్గాదేవి అవతారంలో ఉన్న అమ్మవారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాష్ట్ర కార్మిక శాఖమంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకువిజయదశమి శుభాకాంక్షలు, రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని దేవీ నవరాత్రిలు సందర్భంగా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఆ దుర్గాదేవి అమ్మవారు ఆశీస్సులు ఉండాలని అన్నారు, ఆలయ ఈవో కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ వారికి సాదరంగా ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయ పండితులు పాదగయా క్షేత్ర విశిష్టతను వారికి వివరించారు. అనంతరం ఈవో వారిని శ్రీ స్వామివారి శేషవస్త్రములతో సత్కరించి, ప్రసాదములను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ. వి.మణికుమార్, అర్చకులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ కె. దత్తాత్రేయ, సిబ్బంది పాల్గొన్నారు. జనసేన పార్టీ చిట్టి బలిజి రాష్ట్ర డైరెక్టర్ వెంకీ జగదీష్ పాల్గొన్నారు

## డొక్కా సీతమ్మ కాంటీన్ లో అన్నదానం చేసిన తుమ్మలపల్లి రమేష్

ప్రజాభూమి ప్రతినిధి జగ్గంపేట.



జగ్గంపేట నియోజకవర్గం జగంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ కాంటీన్ నిర్వహించారు. ఈరోజు ఈ కార్యక్రమానికి తుమ్మలపల్లి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ అందరికీ అన్నం పెట్టే డొక్కా సీతమ్మను మా పవన్ కళ్యాణ్ ఆదర్శంగా తీసుకుంటే మా నాయకుడు తుమ్మలపల్లి రమేష్ పవన్ కళ్యాణ్ గారిని స్ఫూర్తి గా తీసుకుని తన సొంత ఖర్చులతో ప్రతి మంగళవారం నిర్విరామంగా డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారని, సేవా కార్యక్రమాలను చేస్తున్నారని అన్నారు. ఈరోజు డొక్కా సీతమ్మ కాంటీన్ ద్వారా సుమారు 500 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గం జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా వైసీపీ నిరసన

ప్రజా భూమి అమలాపురం ప్రతినిధి



వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు టీ జె సుధాకర్ బాబు , అంబేద్కర్ కోనసీమజిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి పిలుపు మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను చెయ్యొద్దు అంటూ నిరసన కార్యక్రమం చేపట్టిన వైస్సార్సీపీ ఎస్సీ విభాగం జిల్లా కేంద్ర%శీ% అమలాపురం ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఈదరపల్లి వంతెన వద్ద ఉన్న డా. బి. ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కూటమి ప్రభుత్వం తీసుకు వచ్చిన పి పి విధానాన్ని వ్యతిరేకిస్తూ శాంతియుతం గా నిరసన తెలిపి జిల్లా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ నాయకులు మరియు కార్యకర్తలు ఈ కార్య క్రమం.లో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి డేవిడ్ రాజోలు వైసీపీ కోఆర్డి నేటర్ గొల్లపల్లి సూర్యరావు పి .గన్నవరం కో ఆర్డి నేటర్ గన్నవరపు శ్రీనివాసరావు ఎమ్మెల్సీ బొమ్మి ఇశ్రాయేలు జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్ రావు మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరి దేవి, జడ్పీటీసీ పందిరి శ్రీహరి , వైసీపీ రాష్ట్ర సోషల్ మీడియా వింగ్ సెక్రటరీ ఉండ్రు బాబ్జి ముమ్మిడివరం మున్సిపల్ చైర్ పర్సన్ కమిడి ప్రవీణ్ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య దర్శి సరెళ్ల రామకృష్ణ ,రాష్ట్ర బూత్ కమిటీ కార్యదర్శి ఉండ్రు వెంకటేష్ వైసీపీ జిల్లా ఆర్గనైజషన్ సెక్రటరీ చింతా రామకృష్ణ , వైసీపీ నాయకులు నక్కా సంపత్ కాశి రామకృష్ణ మట్టా శైలజ కోటుం స్వర్ణ శేఖర్ అమలాపురం నియోజకవర్గం అసెంబ్లీ ఐటి వింగ్ అధ్యక్షులు కుంచే సుభాష్ అమలాపురం సోషల్ మీడియా సెక్రెటరీ ఈతకోట శ్రావణ్ పబ్లిసిటీ వింగ్ పెయ్యల సాయి, ఎస్సీ సెల్ అధ్యక్షులు గెడ్డం కిరణ్, కుంచే స్వామి, కోరుకొండ కిరణ్, అల్లవరం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పరమట శ్రీను, బళ్ళ శ్యామ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి మద్దతు తెలిపిన ముమ్మిడివరం అసెంబ్లీ నియోజకవర్గం పరిశీలకులు చెల్లిబోయిన శ్రీను ఉప్పలగుప్తం వైసీపీ మండల అధ్యక్షులు బద్రి బాబ్జి తదితరులు ఉన్నారు.

## జిల్లా కలెక్టర్ ని కలిసిన విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వరుపుల

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



విజయదశమి పర్వదినం సందర్భంగా కాకినాడ లో కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సగిలి షాన్ మోహన్‌ని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మర్యాద పూర్వకంగా కలిసి దశమి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న వివిధ అభివృద్ధి పనులను పూర్తి చేయడానికి సహకరించాల్సిందిగా కలెక్టర్‌ను ఎమ్మెల్యే సత్య ప్రభ కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థనపై సాను కూలంగా స్పందించిన కలెక్టర్, నియోజకవర్గ అభివృద్ధికి తగిన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## తాటాకు ఇల్లు దగ్ధం



ప్రజాభూమి, వి.ఆర్.పురం

ప్రమాదవశాస్తు అగ్ని ప్రమాదం సంభవించి తాటాకు ఇల్లు దగ్ధమైన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని శ్రీరామగిరి పంచాయతీ పరిధిలోని చొక్కనపెల్లి గ్రామంలోనీ ముర్ల శిరీష అనే కొండారెడ్డి గిరిజన మహిళ, కుంటుంబ సభ్యులతో రాత్రి నిద్రిస్తున్న సమయంలో, మంగళవారం తెల్లవారు జామున ఇంట్లో వెలిగించి పెట్టుకున్న కిరోసిన్ దీపం క్రింద పడటంతో ప్రమాదవశాస్తు ఇంటికి నిప్పంటుకొని తాటాకు ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. దీంతో ఆ కుటుంబం సర్వం కోల్పోయి కట్టు బట్టలతో మిగిలారు. బాధిత కుటుంబానికి తహసిల్దార్ వై సరస్వతి ఆదేశానుసారం వి ఆర్ ఓ రామకృష్ణ బాధిత కుటుంబానికి 25 కేజీల బియ్యంను తక్షణ సాయం కింద అందించారు.

## ఘనంగా బోనాల సమర్పించిన భక్తులు



ప్రజా భూమి గండేపల్లి

గండేపల్లిలో వేంచేసి ఉన్న మహర్షి జ్యోతిషాలయం లోగల అమ్మవారి పీఠంలో విశేష హెూమములు, అక్షరాభ్యాసములు, సరస్వతీ పూజలు నిర్వహించారు. అదేవిధంగా గ్రామానికి చెందిన మేడపురెడ్డి రాజు, బద్ధపు దుర్గ ఆధ్వర్యంలో భక్తులు, భవానీలు, భక్త మహిళలు బోనాలు సమర్పించుకున్నారు. ముందుగా గ్రామంలో మహిళలు బోనాలతో ఊరంతా ఊరేగి అమ్మవారికి సమర్పించారు. వేద పండితులు దేవి ఉపాసకులు బ్రహ్మశ్రీ దువ్వూరి శేషగిరి శాస్త్రి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామస్తులు కూడా అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గండేపల్లి లో ఘనంగా మహా చండీ యాగం



ప్రజా భూమి గండేపల్లి.

గండేపల్లి లో శ్రీ ఉమా చంద్రశేఖర స్వామి దేవస్థానంలో మంగళవారం మహా చండీయాగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు దుర్గావతుల సత్యనారాయణ మాట్లాడుతూ విశ్వావసు నామ సంవత్సర ఆశ్వీజ శుద్ధ దుర్గాష్టమి పర్వదినాన, దేవీ నవరాత్రి సందర్భంగా. గ్రామానికి, గ్రామం అంతా సుభక్షంగా ఉండేందుకు మహా చండీయాగం గ్రామస్తులు కొంతమంది సహాయంతో ఈ కార్యక్రమం మహా వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చాగంటి సత్యనారాయణ, కృష్ణమోహన్ దంపతులు పీటల మీద కూర్చుని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, ఎలమాటి కాశి, రెడ్డి సుబ్బారావు, ఇప్పర్ల బాబి, బొల్లం రెడ్డి రామకృష్ణ, గ్రామానికి చెందిన నాయకులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చిన్నారి మహాలక్ష్మికి రూ 20.000 రూపాయలు మంత్రి సుభాష్ ఆర్థిక సాయం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామానికి చెందిన పెంకే మహాలక్ష్మి చిన్ననాటి నుండే అనారోగ్య సమస్యతో బాధపడుతుంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సొంత డబ్బులు చిన్నారి మహాలక్ష్మికి రూ 20.000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. చిన్నప్పటి నుంచి అనారోగ్యంతో దివ్యంగతవ్యంతో బాధపడుతున్న వెంకీ మహా లక్ష్మికి పూర్తి పెన్షన్ వచ్చేలాగా అధికారులతో మాట్లాడి చర్యలు తీసు కుంటారని రాష్ట్రకార్మిక శాఖ మంత్రి సుభాష్ అన్నారు ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు జనసేన నాయకులు భవానీలు పాల్గొన్నారు



## బ్రహ్మోత్సవాల్లో స్వామి వారిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నా

### సూర్యప్రభ వాహన సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

ప్రజాభూమి, అనంతపురం



అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దంపతులు తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. మంగళ వారం బ్రేక్ దర్శనంలో తన సతీమణి శ్రీలక్ష్మితోపాటు సన్నిహితులతో కలిసి స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలు అందజేశారు. తర్వాత బ్రహ్మోత్సవాల్లో భాగంగా జరుగుతున్న వాహన సేవలో ఆయన పాల్గొన్నారు. సూర్యప్రభ వాహనంపై విహరిస్తున్న స్వామివారిని దర్శించుకున్నారు. వాహన సేవ పూర్తయ్యే వరకు అక్కడే గడిపారు. బ్రహ్మోత్సవాల సమయంలో కలియుగ దైవం శ్రీవెంకటేశ్వరస్వామిని దర్శించు కోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా టీటీడీ ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసిందన్నారు. రాష్ట్ర ప్రజలపై స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ఎమ్మెల్యే దగ్గుబాటి ఆకాంక్షించారు.

## దుర్గ అలంకారంలో లేపాక్షి దుర్గాదేవి

ప్రజాభూమి,లేపాక్షి



లేపాక్షి వీరభద్ర ఆలయంలో వెలసిన దుర్గాదేవి మంగళవారం భక్తులకు దుర్గ అలంకారంలో దర్శనమిచ్చింది. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహ శర్మ, శ్రీనివాస్ కుమార్ స్వామివార్లకు అభిషేకార్చనలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో అందంగా తీర్చిదిద్దారు. దుర్గాదేవిని దుర్గామాతగా అలంకరించారు. ఈ సందర్భంగా అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమం జరిగింది. అనంతరం కరణం రమానందన్ మాట్లాడుతూ, శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతిరోజు వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుంటున్నారన్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పూజా కార్యక్రమాల్లో ఆంధ్ర,కర్ణాటక ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గోపిందేవరపల్లిలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

ప్రజాభూమి, లేపాక్షి



మండల పరిధిలోని గోపిం దేవరపల్లిలో మంగళవారం టిడిపి నాయకులు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 194వ బూత్ ఇంచార్జ్ సతీష్, నాయకులు వెంకటప్ప, ఈశ్వరయ్య లు మాట్లాడుతూ, గత ప్రభుత్వ పాలనలో రేషన్ కార్డులు అనేకమందికి లేక ఇబ్బందులు పడ్డారన్నారు. అయితే ఎన్డీఏ ప్రభుత్వ పాలనలో నూతన రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. అనేకమందికి నూతన రేషన్ కార్డులను మంజూరు చేశారన్నారు. కార్డులలో లేని వారికి కార్డులలో నమోదు చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అన్ని వర్గాల వారికి అమలు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులుఅనిల్ కుమార్, అశ్వర్తప్ప, చిక్కన్న పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పెంకాక్ సిలాట్ విజేతలుగా శ్రీసత్యసాయి విద్యార్థులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కర్ణాటక రాష్ట్రం కొప్పల్ లో జరిగిన 13వ జాతీయ స్థాయి సింగ, మకాన్, ప్రీ టీన్ , ప్రీ జూనియర్, జూనియర్ పెంకాక్ సిలాట్ పోటీల్లో వివిధ రాష్ట్రాలకు చెందిన యువకులు గొప్ప విజయాలు సాధించారు. శ్రీ సత్య సాయి జిల్లా నుండి పాల్గొన్న క్రీడాకారులు జాతీయ విజేతల వివరాలు ప్రీ టీన్ విభాగంలో బంగారు పతాకాన్ని సాధించారు. ఎం. తనీశ్వర్ రెడ్డి బంగారు పతాకాన్ని సాధించగా జూనియర్ ట్యాండింగ్ విభాగంలో ఎం.మదీహ భాను సిల్వర్ మెడల్ సాధించింది. సింగ ట్యాండింగ్ క్యాటగిరిలో అఫీఫా కౌసర్ బ్రాంజ్ మెడల్ సాధించింది. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆంధ్రప్రదేశ్ పెంకాక్ సిలాట్ సీఈవో డాక్టర్ పూరిమిట్ల మనోజ్ సాయి, కార్యదర్శి భరద్వాజ్ రెడ్డి, కోశాధికారి జనార్దన్ రెడ్డి, పి.రఫీక్అహ్మద్, కోచ్ లు రియాజ్ భాషా, ఎన్.ఆర్ ప్రవీణ్ కుమార్ లు అభినందించారు.

## అనంతపురం దూదేకుల ఫంక్షన్ హాల్ అభివృద్ధికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే, ఎంపీ

ప్రజాభూమి, అనంతపురం ప్రతినిది

అనంతపురం జిల్లా నూర్ భాషా /దూదేకుల సంక్షేమ సంగం నాయకులు, రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఉమర్ ముక్తాయర్ ఆధ్వర్యంలో దూదేకుల భవన్ ఫంక్షన్ హాల్ అభివృద్ధి కి నిధులు కేటాయించాలని రాప్తాడు ఎమ్మెల్యే సునీతమ్మ, హిందూపురం ఎంపీ పార్థసారథి లను కోరారు. మంగళవారం ఎమ్మెల్యే కార్యాలయంలో దూదేకుల సంఘ సభ్యులు వినతి పత్రం సమర్పించడం అయినది. రాప్తాడు ఎమ్మెల్యే సునీతమ్మ సానుకూలంగా స్పందించి తప్పకుండా సహాయ సహకారం అందిస్తామని హామీ ఇవ్వడమైనది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర అధికార ప్రతినిధి ఉమర్ , జిల్లా అధ్యక్షులు ఖాసీం, ప్రధానకార్యదర్శి రిటైర్డ్ పి ఈ టి మహబూబ్ సాహెబ్, ట్రెసరర్ రిటైర్డ్ టీచర్ ఖాసీం, సిండికేట్ నగర్ అల్లిపిరా, చాంద్ భాషా, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తాం

### నేడు కుట్రలకు కేరాఫ్ గా కూటమి ప్రభుత్వం.

### వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

ప్రజాభూమి, పుట్లూరు.



బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని వైయస్సార్ సీపీ పార్టీ కార్యాలయంలో 'వైఎస్సార్‌సీపీ డిజిటల్ బుక్ క్యూ ఆర్ కోడ్'ను జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ మంత్రి, నియోజకవర్గ సమన్వయకర్త డా. సాకే శైలజానాథ్, నియోజకవర్గ పరిశీలకులు ఎల్.ఎం. మోహన్‌రెడ్డి, నేతలు, కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగాడా. సాకే శైలజానాథ్ మాట్లాడుతూమాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని విమర్శించే స్థాయి హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణకు లేదన్నారు. చంద్రబాబు చెంత చేరి నందమూరి తారకరామారావుకు చెడ్డ పేరు తెచ్చే విధంగా ప్రవర్తించడం సరికాదన్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని చెప్పారు. ఆయన అడుగుజాడల్లోనే జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలతో ప్రజలకు మేలు చేశారని అన్నారు. కానీ కూటమి ప్రభుత్వం మాత్రం కక్షపూరిత చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు.కూటమి నాయకులు అధికార దుర్వినియోగం చేస్తూ కార్యకర్తలపై దౌర్జన్యాలు చేస్తున్నారని అన్నారు. కానీ వారికి బుద్ధి చెప్పే రోజు దూరంలో లేదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అందించిన డిజిటల్ బుక్ కార్యకర్తలకు అండగా నిలుస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా అందులో రిజిస్టర్ కావాలని పిలుపునిచ్చారు.

## వైద్య కళాశాలల ప్రైవేటీకరణ తగదు -వైకాపా ఆధ్వర్యంలో నిరసన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



వైద్య కళాశాలలో ప్రైవేటీకరణ చేసి పేద, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే ప్రైవేటీకరణ చర్యలను వెంటనే ఆపాలని వైకాపా నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర వైయస్సార్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు సోమవారం వైకాపా ఆధ్వర్యంలో వైద్య కళాశాలల ప్రైవేటికరణను నిరసిస్తూ అంబేద్కర్ సర్కిల్ లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైకాపా నేత గుడ్డంపల్లి వేణు రెడ్డి, మడకశిర వైకాపా ఇన్చార్జ్ ఈరలక్కప్ప మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం గత వైకాపా ప్రభుత్వంలో మంజూరైన వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయడానికి చర్యలు తీసుకోవడం సమంజసం కాదన్నారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణ ద్వారా సామాన్య, మధ్య తరగతి వర్గాల ప్రజలకు సరైన వైద్యం అందకపోవడమే కాకుండా ఆయా వర్గాల విద్యార్థులు వైద్య విద్యకు కూడా దూరమయ్యే అవకాశం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలందరికీ నాణ్యమైన వైద్యం అందించాలని, ధనిక విద్యార్థులతో సమానంగా సామాన్య విద్యార్థులు కూడా వైద్య విద్యను అభ్యసించాలన్న సదుద్దేశంతో అప్పట్లో జగన్మోహన్ రెడ్డి వైద్య కళాశాలలను మంజూరు చేయించడం జరిగిందన్నారు. అయితే ప్రస్తుతం కార్పొరేట్ శక్తులకు వైద్య కళాశాలలను ధారాదత్తం చేయడం వల్ల మధ్యతరగతి వర్గాలకు వైద్య విద్య అందని ద్రాక్షగా మిగులుతుందని వాపోయారు. కూటమి ప్రభుత్వం వైద్య విద్యను ప్రైవేటీకరణ చేసే చర్యలను మానుకుని, ప్రభుత్వ అధీనంలోనే కళాశాలలో నిర్మించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని చేపడుతామని తెలిపారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు సూర్య మోహన్, రాష్ట్ర మైనారిటీ విభాగం కార్యదర్శి షేక్ అమానుల్లా, రాష్ట్ర మైనార్టీ విభాగం సంయుక్త కార్యదర్శి ఫరూక్, నాయకులు మలుగూరు శివన్న, బాపూజీ నగర్ శ్రీరాములు, అంబేద్కర్ నవీన్,నరసింహులు, అయూబ్ బేగ్, ఎరుకల శంకర, జంగం చందు, మేళాపురం రవి , హనుమంతరాయప్ప, తదితరులు పాల్గొన్నారు.

## జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించండి

### సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య.

ప్రజాభూమి, పుట్లూరు



పుట్లూరు మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం జనగణలో కులగణన జరిపి జనాభా ప్రాతిపాధికన రిజర్వేషన్ కల్పించాలని ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా మండల కార్యదర్శి పెద్దయ్య మాట్లాడుతూజనగణనలో కుల గణన చేపట్టాలి బీసీ కులాల జనాభా ప్రాతిపదికన తెలంగాణ మాదిరిగా స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించాలి,జన గణనలో కుల గణన చేపట్టాలని బీసీ కులాల జనాభా ప్రాతిపదికన ఆంధ్రప్రదేశ్లో స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల ప్రకారం సీట్లు కేటాయించాలని అక్టోబర్ 4వ తేదీన అనంతపురం నగరంలోని రాయల్ ఫంక్షనల్ నందు జరిగే సదస్సును జయప్రదం చేయాలని ఆయన కోరారు.రాష్ట్రంలో కొన్ని దశాబ్దాలుగా ఐదు నుండి 15% మధ్యలో ఉన్న అగ్రకులాల నాయకులు రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారు కానీ 50 నుంచి 70 శాతం మధ్యలో ఉన్న బీసీ కులాల నాయకులు చిన్నచిన్న పోస్టులకు అగ్రకులాల వారిని అడుక్కున్న పరిస్థితి ఈ రాష్ట్రంలో నెలకొంది.. జనాభా ప్రాతిపదికన బీసీ కులాలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. మన రాష్ట్రంలో దాదాపు 143 వెనుకబడిన కులాలు ఉన్నాయి. మన రాష్ట్ర ప్రభుత్వం ఒక వైపు బిసి,లను ఎన్నికల సమయంలో మాత్రమే జపం చేస్తూనే మరోవైపు కుల గణన చేపట్టడానికి ముందుకు రావడం లేదు. రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి వెనుకబడిన కులాల హక్కులను సాధించుకోవడానికి ఎస్సీ, ఎస్ టి, బీసీ, మైనారిటీ కుల సంఘాలను ఆహ్వానించి రౌండ్ టేబుల్ సమావేశం ద్వారా కార్యాచరణ చేపట్టి రాష్ట్ర ప్రభుత్వం పైన ఉద్యమాలు చేపడదామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం, తక్షణమే జనగణలో కుల గణన చేపట్టి స్థానిక సంస్థలకు వెళ్లాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ అంశం పైన అక్టోబర్ 4వ తేదీన అనంతపురం నగరంలో సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఈ సదస్సు కు ముఖ్యఅతిథిగా సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శి కె, రామకృష్ణ ఎక్స్ ఎమ్మెల్యే గారు రావడం జరుగుతున్నది. ఈ సదస్సుకు మండల వాప్తంగా అధిక సంఖ్యలో రాజకీయ పార్టీ నాయకులు కుల సంఘాల నాయకులు ప్రజాసంఘాల నాయకులు తరలిరావాలని పిలుపునివ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శులు, రాజు, బాలు, ఓబులపతి, నడిపి నారాయణ, దేవరాజు పాల్గొన్నారు.

## విజృంభిస్తున్న జ్వరాలు

- -రోగులతో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు కిటకిట
- -జిల్లా అనుపత్రిలో బెడ్లు లేక ఇబ్బంది పడుతున్న రోగులు
- -పని ఒత్తిడి భరించలేమంటున్న నర్సింగ్ సిబ్బంది
- -పట్టించుకోని పాలకులు... అధికారులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఇటీవల వాతవరణంలో మార్పులు చోటు చేసుకోవడం.... అడపాదడపా వర్షాలు కురవడంతో జ్వరాలు విజృంభిస్తున్నాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో జ్వరాలు తీవ్రంగా ఉండడంతో ప్రభుత్వ, ప్రైవేటు అసుపత్రులు రోగులతో కిటకిటలాడుతున్నాయి. పట్టణంలో ఉన్న జిల్లా అసుపత్రికి ప్రతి రోజు 800 నుంచి 1200 మంది వరకు రోగులు వచ్చి చికిత్స పొందగా పట్టణంలో ఉన్న పట్టణ అరోగ్య, ఉప కేంద్రాల్లో సైతం 100 నుంచి 150 మంది వరకు ఔట్ పేషెంట్లు గా వస్తున్నారు. దీంతో పాటు పట్టణంలో ఏ ప్రైవేటు అసుపత్రి చూసినా కిటకిటలాడుతోంది. వీరితో పాటు అర్ఎంపి వైద్యులు తమకే అంత తెలుసు అన్నట్లు ప్రథమ చికిత్సను పక్కన పెట్టి ఏకంగా ఇంజక్షన్ వేయడంతో పాటు సెలైన్ బాటల్స్ పెట్టడం, మందులపై కనీస పరిజ్ఞానం లేక పోయినా అన్ని మందులు ఫార్మసిస్టు లేక పోయినా వారే ఇచ్చి వచ్చిన రోగుల నుంచి అడ్డంగా దోచుకుంటున్నారు. వర్షాలతో వాతావరణం మారడంతో మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ జ్వరాలు, డయేరియా బారిన ప్రజలు పడుతున్నారు. పారిశుద్ధ్యం లోపించడం వల్లే వ్యాధులు ప్రబలుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు కురవడంతో దోమలు, ఈగలు వృద్ధి చెంది ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని వైద్యులు పేర్కొంటున్నారు. బయట అహారాన్ని తీసుకోకుండా వేడి చేసి చల్లార్చిన నీటిని తాగాలని సూచిస్తున్నారు. పరిసరాలను, బాత్ రూములను పరిశుభ్రంగా ఉండాలన్నారు. సాధారణ జ్వరం వస్తే 24 గంటల్లో తగ్గకపోతే వైద్యుల ను సంప్రదించాలని తెపిపారు.



### వైద్యం అంతంత మాత్రమే..

శ్రీ సత్య సాయి జిల్లాలో జిల్లా స్థాయి హెరీదా ఉన్న ఏకైక అసుపత్రి హిందూపురం జిల్లా ప్రభుత్వ అనుపత్రి. ఈ అసుపత్రికి పట్టణ ప్రజలతో పాటు నియోజక వర్గంలోని అన్ని గ్రామాల ప్రజలే కాకుండా పెనుకొండ, గోరంట్ల, మడకశిరా తదితర ప్రాంతాల ప్రజలతో పాటు కర్నాటక రాష్ట్రం నుంచి సైతం రోగులు వైద్య సేవల కోసం రోగులు వస్తున్నారు. ప్రస్తుతం ప్రతిరోజు 800 నుంచి 1200 వరకు ఓపి నమోదు అవుతుంది. ఇది ఒకోసారి 1500 సైతం దాటుతుంది. ఈ అసుపత్రి సామర్థ్యం 100 పడకలే, అయినా ఇక్కడ ఒక్క చిన్న పిల్లల విభాగంలోనే 130 నుంచి 150కి పైగా ఇన్ పేషంట్స్ వైద్య సేవలు పొంద తుంటారు. రోగుల తాకిడి పెరగడంతో అసుపత్రి కిటకిటలాడుతోంది. దీంతో ఒక బెడ్ పై ఇద్దరు, ఒకో సారి ముగ్గురు చొప్పున రోగులు సర్దుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. స్థాయికి మించి రోగులు రావడం, సిబ్బంది పూర్తి స్థాయిలో లేక పోవడంతో వచ్చే రోగులకు వైద్య సేవలు అంతంత మాత్రమే లభిస్తున్నాయి.

### పెరుగుతున్న రోగులు....అరకొర వసతులు

హిందూపురం జిల్లా ప్రభుత్వ అసుపత్రిలో రోజు రోజుకూ రోగుల సంఖ్య పెరుగుతోంది. అరకొర వసతులు ఉండడంతో వచ్చే రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు రోగుల తాకిడి మరింత పెరిగింది. ప్రతిరోజు అన్ని విభాగాలు కలిపి సగటున 800 నుంచి 1200 నమోదు అవుతోంది. కంటి, అర్థోపెడిక్, మానసిక రోగుల విభాగాలకు సంబంధించి సదరన్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరగడంతో దూర ప్రాంతాల నుంచి వచ్చిన



వారితో మరింత రద్దీ పెరిగింది. ఆసుపత్రిలో రోగులకు, వారికి తోడుగా వచ్చే బంధువులకు సరిపడే కుర్చీలు, టేబుల్స్ లేకపోవడంతో గంటల తరబడి నిలుచకొని ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రతిరోజు వందల సంఖ్యలో రక్త, మూత్ర పరీక్షలు చేసే గది ఇరుకుగా ఉండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏరియా స్థాయి నుంచి జిల్లా స్థాయి అనుపత్రిగా హెరీదా పెరిగినప్పటికీ ఏరియా అసుపత్రిలో ఉండే సౌకర్యాలు సైతం లేదు. ప్రభుత్వ అసుపత్రిలో విధులు నిర్వహించే వైద్యులు సమీపంలోనే క్లినిక్ లు ఏర్పాటు చేసుకొని ఆసుపత్రికి వచ్చే రోగులను వారి సొంత క్లినిక్ లకు రెఫర్ చేయడంతో సక్రమంగా వైద్య సేవలు అందడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీనికి తోడు వైద్యులు సమయపాలన పాటించడం లేదంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవా లని కోరుతున్నారు.

### జిల్లా కలెక్టర్ స్పందించాలి..

హిందూపురం జిల్లా ప్రభుత్వ అసుపత్రికి జిల్లా కలెక్టర్ ఛైర్మెన్ గా ఉన్నారు. కలెక్టర్ చైర్మెన్ గా ఉన్న అసుపత్రిలోనే అరకొర సౌకర్యాలతో రోగులు ఇబ్బంది పడుతున్నారు. ఒక పక్క రోగుల సంఖ్యకు తగ్గట్టు బెడ్లు లేవు, మరో పక్క బెడ్ల సంఖ్యకు తగ్గట్లు నర్సింగ్ సిబ్బంది లేరు. ఉన్న సిబ్బందిపై పనిభారం పెరుగుతున్నది. నూతనంగా భాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ మధ్యాహ్నం 12 గంటల తర్వాత ఆసుపత్రిని అకస్మిక తనఖీ చేస్తే ఏ వైద్యులు అందుబాటు ఉన్నారు...ఏ వైద్యులు సంతకాలు పెట్టి వారి క్లినిక్ లో ఉన్నారు అన్న విషయాలు తెలుస్తాయి. ప్రత్యేక శ్రద్ద తీసుకొంటే వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందే అవకాశాలు ఉన్నాయి.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ప్రభుత్వ వైద్యుల సమస్యలు పరిష్కరించాలి

### ధర్మవరం మెడికల్ ఆఫీసర్ల డిమాండ్



ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ప్రభుత్వ వైద్యుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ధర్మవరం హెల్త్ డివిజన్ మెడికల్ వైద్యులు సురేష్, శ్రావణి,దిలీప్, పుష్పలత,సరిత తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మంగళవారం నాడు డివిజన్ తరఫున పుట్టపర్తిలో కలెక్టరేట్లో నిరసన తెలియజేయడం జరిగిందన్నారు. ఇన్ సర్వీస్ పీజీ కోటాను పునరుద్దించాలని, టైం బౌండ్ ప్రమోషన్లు అమలు చేయాలని,గిరిజన ప్రాంతా ల్లో పనిచేసే వారికి బేసిక్ పే 50 శాతం ట్రైబల్ అలవెన్స్ మంజూరు చేయాలని, నోషనల్ ఇంక్రిమెంట్స్ మంజూరు చేయాలని, చంద్రన్న సంచార్జి కిష ప్రోగ్రాం కింద వైద్యులకు 5000 రూపాయలు అలవెన్స్ ఇవ్వాలని,నేటివిటీ అండ్ అర్బన్ ఎలిజిబిలిటీ సమస్యల పరిష్కారం చేయాలని తెలిపారు.తగినంత స్టాపు నర్సులు లేకపోయినా పీహెచ్సీలను మేము నడిపిస్తున్నామని పరిస్థితులను ప్రభుత్వంగమనించాలని తెలిపారు.

## బీజేపీ పట్టణ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన వైద్య ఆరోగ్య ఆరోగ్య మంత్రి సత్య కుమార్

ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి



ధర్మవరం పట్టణంలోని హెచ్ పి గ్యాస్ ఆఫీస్ పక్కన నూతనముగా పట్టణ బీజేపీ కార్యాలయాన్నీ ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతుల మీదగా పూజా కార్యక్రమాలను నిర్వహించి బిజెపి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. నూతన పట్టణ బీజేపీ కార్యాలయం ప్రార%శీ%భించిన సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ ను బీజేపీ జిల్లా అధ్యక్షులు జి. ఎం శేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు . ధర్మవరం లో బీజేపీ నూతన కార్యాలయం ఏర్పాటు పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె దేవానంద్, పట్టణ అధ్యక్షులు జింకా చంద్ర శేఖర్,సాకే ఓబిలేసు,రాష్ట్ర చేనేత నాయకులు గిర్రాజు నాగేష్, పట్టణ బిజెపి నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7

బుధవారం , 1 అక్టోబర్, 2025

## కాలనీ మహిళలకు దుస్తుల పంపిణీ




ప్రజాభూమి పోరుమామిళ్ళ :

పోరుమామిళ్ల మండల పరిధిలోని రామాయ్యపల్లె యానాది కాలనీలో ఉన్న 40 మంది మహిళలకు మంగళవారం వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో దసరా పండుగను పురస్కరించుకుని కొత్త దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా కాలనీ వాసులకు దాతల సహకారంతో వీరికి అవసరమైన నిత్యావసరాలు, దుస్తులు, చెప్పులు, దుప్పట్లు, భోజనాలు, తినుబండారాలు, పిల్లలకు బ్యాగ్ లు, నోటు పుస్తకాలు వంటివి పంపిణీ చేసి వారిలో చైతన్యాన్ని నింపే ప్రయత్నం చేస్తున్నామన్నారు.

## భర్త వివాహేతర సంబంధం ? భార్య ప్రాణం తీసింది
### నవ వధువు ఆత్మహత్య



ప్రజాభూమి, పులివెందుల

భర్త మరో యువతితో వివాహ సంబంధం పెట్టుకు న్నాడని తెలిసి ఒక నవ వధువు నవ్య శ్రీ (19 ) ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన పులివెందులలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు పులివెందుల పట్టణం జయమ్మ కాలనీకి చెందిన కమలనాథ్ కు లింగాల మండలం పార్నపల్లెకు చెందిన నవ్య శ్రీ అనే యువతీతో గత నెలలో వివాహమైంది. కమల్ నాథ్ గతంలో హైదరాబాదులో ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేసి మానేసి పులివెందులకు వచ్చినట్లు సమాచారం .అయితే తన జీవిత భాగస్వామి కమల్ నాథ్ వేరే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని తనను మోసం చేశాడని బాధతో నవ్య శ్రీ తెల్లవారుజామున తన ఇంట్లో ఉరివేసుకొని ఆత్మ హత్యకు పాల్పడింది. ఈ విషయం గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకెళ్లడంతో నవ్య శ్రీ ని పర్శిక్షించిన వైద్యులు మృతి చెందినట్లు తెలిపారు. నవ్య శ్రీ తండ్రి నరసింహులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## దుర్గాదేవి అలంకరణలో మాలే గంగమ్మ తల్లి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణ పల్లి గ్రామంలో మాలే గంగమ్మ దేవాలయంలో దసరా శరన్నవరాత్రులఉత్సవాలు మంగళవారం ఘనంగా గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించారు. తొమ్మిదవ రోజున అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు, కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. అమ్మవారు దుర్గాదేవి అలంకరణలో భక్తుల కు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన తీర్థప్రసాదాలను వారు అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా దసరా ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు రోజు ఒక అవతారంలో ప్రజలకు దర్శనం ఇవ్వడం జరుగుతుందన్నారు.

## వార్డు ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం
### నీటి సమస్యను పరిష్కరింపజేసిన నాలుగవవార్డు కౌన్సిలర్ కిషోర్

ప్రజాభూమి పులివెందుల




పులివెందుల పట్టణంలో నాలుగవ వార్డులో పైపులైన్ లీకేజ్ కారణంగా పురుషోత్తం రెడ్డి కాలనీ గాంధీ నగర్ కాలనీ కచేరి వీధి పలు ప్రాంతాలలో నీటి సమస్య తలెత్తడంతో అవార్డు ప్రజలు వార్డు కౌన్సిలర్, పార్నపల్లి కిషోర్ కు సమస్యను తెలియ జేశారు. దీంతో ఆయన మంగళవారం సొంత నిధులు వెచ్చించి ట్యాంకర్లతో అవార్డులో నీటి సమస్యను పరిష్కరింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటాన ని, వార్డు ప్రజల సమస్యలను పరిష్కరింప చేయడ మే తమ లక్షమన్నారు. దీంతో వార్డులోని ప్రజలు కౌన్సిలర్ కిషోర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజాసమస్యల పరిష్కారంకోసమే ప్రజా దర్బార్
### ప్రజా దర్బార్ లో బీటెక్ రవి

ప్రజాభూమి, పులివెందుల

ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని బీటెక్ రవి అన్నారు. మంగళవారం ఆయన టీడీపీ కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గం నుండి వచ్చిన ప్రజల నుండి పలు సమస్యలను సావదా నంగా విని,వారిచ్చిన అర్జీలను స్వీకరించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను విని సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూప్రజలకు ఎదురవుతు న్న ఇబ్బందులను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తాను అన్నారు. పులివెందుల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే నా ప్రధాన ధ్యేయం అని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒకటి ఒకటి నెరవే ర్చుకుంటూ వస్తుందన్నారు. జెడ్పిటిసి ఎన్నికలలో రైతుల కు ఇచ్చిన హామీ మేరకు కృష్ణా జలాలను యర్రబల్లె చెరువుకు తెప్పించడం కూడా జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రజలకు న్యాయం జరగకపోతే టైయిల్ పాండ్ పనులు అడ్డుకుంటాం
### యురేనియం ప్లాంటును పరిశీలించనున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
### నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి

ప్రజాభూమి, పులివెందుల



యురేనియం సంస్థ కల్లబొల్లి మాటలు చెప్పడం మానుకోవాలి అని, ప్రజలకు అన్యాయం జరిగితే సహించబోమని పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి బీటెక్ రవి హెచ్చ రించారు. మంగళవారం బీటెక్ రవి తెలుగుదేశం నాయకులు, యురేనియం బాధితులు ఎదుర్కొం టున్న పలు సమస్యలను ఆర్డిఓ చిన్నయ్యకు తెలియజేశారు. అనంతరం బీటెక్ రవి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ యురేనియం సంస్థ రెండో టైయిల్ పాండింగ్ కోసం భూములు తీసుకుంటాం అని చెప్పి తీసుకోకుండా ఉన్న టైయిల్ పాండ్ ఎత్తు పెంచుకుంటూ పబ్బం గడుపుతున్నార న్నారు. గతంలో ఏ విధంగా నోటిఫికేషన్ ఇచ్చి భూములు తీసుకున్నారో అదే విధంగా తీసుకోవా లన్నారు .గతంలో భూములు కోల్పోయిన వారికి ఉద్యోగాలు ఇవ్వకుండా ఆలస్యం చేయడం తగద న్నారు. యురేనియం ప్రాంత ప్రజలకు న్యాయం చేయకుండా టైయిల్ పాండ్ పనులు మొదలు పెడితే తాము దగ్గర ఉండి అడ్డుకుంటామన్నారు. ప్రజలకు న్యాయం చేసిన తర్వాతనే పనులు మొద లు పెట్టాలన్నారు. ప్రజలు ఆరోగ్యపరంగా చాలా ఇబ్బందులు పడుతున్నారని, ప్రజలకు న్యాయం జరిగేలా అన్ని విధాలా అండగా ఉంటామని ఆయన తెలిపారు. తర్వలోనే డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ యూరినేయం ప్రాంతంలో పర్యటిం చి ఇక్కడి స్థితిగతులను ప్రజలనే అడిగి తెలుసు కుంటాడని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వేముల తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీనాథ్ రెడ్డి, యురేనియం బాధితులు తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన మారెడ్డి బ్రదర్స్

ప్రజాభూమి, పులివెందుల



కడప జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన నచికేత్ విశ్వనాథ్ ను పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి, తుంగభద్ర ప్రోజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి లు మంగళవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగాకలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు వారు మాట్లాడుతూ జిల్లా శాంతి భద్రతలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజల సంక్షేమం,అభివృద్ధి శాంతి భద్రతల పరిరక్షణ పట్ల తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.



## జిల్లా ఎస్పీని కలిసిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల

జిల్లా ఎస్పీగానూతనంగా బాధ్యతలు చేపట్టిన నచికేత్ విశ్వనాథ్ ను ఆయనకార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలసి దుశ్శాలవాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న ప్రధాన స్థానిక సమస్యలు,అసాంఘిక కార్యకలా పాలు వంటి అంశాలపై ఆయనతో చర్చించారు. ఇందుకు ఎస్పీ సానుకూలంగా స్పందిస్తూ తప్పకుం డా చర్యలు తీసుకుంటామని ఆయనకు తెలిపారు.

## పద్మావతి, శ్రీదేవి భూదేవి సమేత వెంకటరమణునికి డాక్టర్ నవీన్, డాక్టర్ శరణ్య దంపతులు విశేష పూజలు


ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణలో కొలువై ఉన్న శ్రీ పద్మావతి శ్రీదేవి భూదేవి సమేత వెంకటరమణ స్వామి ఆలయంలో దేవి శరన్నవరాత్రులను పురస్కరిం చుకొని ఉదయస్తమాన ఆలయ ప్రధాన అర్చకుల వరదాచార్యులు ఆధ్వర్యంలో వెంకటరమణునికి పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, తదితర పూజ కైంకర్యాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉభయదారులైనటువంటి డాక్టర్ నవీన్, డాక్టర్ శరణ్య దంపతులు దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకుని పద్మావతి వెంకటరమణనికి విశేష పూజలు నిర్వహించేందుకు స్వామివారికి సమర్పించే గజమాల తలపై మోసుకుంటూ మేల వాయిద్యాలతో ఆలయ ప్రాంగణంలోసాంప్రదాయం గా భక్తిశ్రద్ధలతో ప్రదక్షణ నిర్వహించి వెంకటేశ్వర స్వామికి గజమాల సమర్పించి విశేష పూజలు నిర్వహించి స్వామివారి దీవెనలు అందుకున్నారు. ఈ సందర్భంగా నవీన్ శరణ్య దంపతులు మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా భక్తి శ్రద్ధలతో దసరా ఉత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో కలియుగ దైవం శ్రీ వెంకన్న స్వామికి పూజలు నిర్వహించాలన్న సంకల్పంతో మొక్కులు చెల్లించి పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఆ వెంకటేశ్వర స్వామి దీవెనలతో ప్రతి ఇంటిలో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, అందరూ బాగుండాలి అందులో మనము ఉండాలని కోరుకోవడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు , భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ మహిషాసుర మర్దిని అలంకారంతో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు

ప్రజాభూమి పోరుమామిళ్ల :



శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం పోరుమామిళ్ల యందు దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా 9వ రోజు మంగళవారం శ్రీ మహిషాసురమర్దిని దేవి అలంకారం అత్యంత వైభవంగా దర్శించబడింది. ఉదయము మహిళా మండలి వారు లలితా సహస్ర పారాయణం చదవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనేక మంది మహిళలు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమమునకు ఆరు గంటల నుంచి రాత్రి 10.00గంటల వరకు నూట ఇబ్బంద్రు నగరం వారు దర్శనం చేసుకున్నారు. మధ్యాహ్నం 5గంటల 30 నిమిషాల నుంచి 6గంటల వరకు కన్యక పూజ మహిళా మండలి ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమం లు ఆర్యవైశ్య సంఘం, మహిళా మండలి, ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

## నూతన కలెక్టర్ దృష్టికి..ధర్మవరం నియోజకవర్గ సమస్యలు
### కలెక్టర్,ఎస్పీలతో పరిటాల శ్రీరామ్ మర్యాదపూర్వక భేటి




ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

ధర్మవరం నియోజకవర్గంలో పలు సమస్యల్ని తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ శ్రీ సత్యసాయి జిల్లా నూతన కలెక్టర్ శ్యాం ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా నూతన కలెక్టర్, ఎస్పీ వచ్చిన నేపథ్యంలో శ్రీరామ్ వారితో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. మంగళవారం కలెక్టరేట్ లో కలెక్టర్ శ్యాంప్రసాద్ కు పుష్పగుచ్చాలు అందజేసి జిల్లాకు స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ధర్మవరం నియోజకవర్గ సమస్యల గురించి చర్చించారు. ముఖ్యంగా చేనేతలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ఇటీవల వర్షాలకు నష్టపోయిన చేనేత కార్మికులకు పరిహారం, మహిళలకు ఉపాధి కల్పించే అంశాల గురించి మాట్లాడారు. అలాగే రైతు సమస్యలు, హంద్రీనీవా ద్వారా చెరువులకు నీరందించే వాటి గురించి చర్చించారు.అన్ని అంశాల మీద కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. త్వరలోనే అన్ని అంశాలను క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలిస్తానని.. నియోజకవర్గ అభివృద్ధికి మా వైపు నుంచి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు.మరోవైపు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సతీష్ కుమార్ ను కలిశారు. నియోజకవర్గంలో ఉన్న శాంతి భద్రతల గురించి చర్చించారు. ధర్మవరంలో ఒకప్పటి పరిస్థితులు, ఇప్పటి పరిస్థితుల గురించి ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. ధర్మవరం ప్రాంతం ప్రశాంతంగా ఉండాలన్నదే తమ లక్ష్యమని.. ఇందుకు తమ వైపు నుంచి పూర్తి సహకారం ఉంటుందని శ్రీరామ్ తెలిపారు.

## వృత్తి విద్యలో కొత్త అడుగు ఆటోమోటివ్ విభాగంలో ఇంటర్న్‌షిప్ ప్రారంభం



ప్రజాభూమి ఒంటిమిట్ట:

సిద్ధవటం పీఎం శ్రీ పథకంలోని ఒకేషనల్ కోర్సులలో భాగంగా, భాకరాపేట గ్రామంలోని 11వ పటాలము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు ఆటోమోటివ్ విభాగంలో ఇంటర్న్‌షిప్ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ ఇంటర్న్‌షిప్‌ను వృత్తి విద్య ఉపాధ్యాయులు షేక్ మౌలాలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు ఈ మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమీర్ బాష మాట్లాడుతూ, “ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఆటోమోటివ్ రంగంలో ప్రాయోగిక అవగాహన కల్పించడం మా ప్రధాన ఉద్దేశ్యం. విద్యార్థులను మాధవరం పరిసర ప్రాంతాల్లో ఉన్న టూ వీలర్ సర్వీస్ పాయింట్లకు తీసుకెళ్లి, రియల్ టైమ్‌లో వాహనాల్లో జరిగే మరమ్మతులు, సర్వీసింగ్ ప్రక్రియను నేరుగా చూపిస్తూ శిక్షణ ఇస్తున్నాం” అని తెలిపారు ఈ ఇంటర్న్‌షిప్‌ను సెప్టెంబర్ 22వ తేదీన ప్రారంభించినట్టు, అక్టోబర్ 1వ తేదీ వరకు ఇది కొనసాగుతుందని హెచ్.ఎం. సమీర్ బాష పేర్కొన్నారు. పాఠశాల విద్యార్థులు ఇటువంటి శిక్షణా కార్యక్రమాల పట్ల ఆసక్తిగా స్పందిస్తున్నట్టు తెలిపారు. వృత్తి విద్యను ప్రాథమిక స్థాయిలో అందించడం ద్వారా విద్యార్థుల్లో పని అనుభవంపై అవగాహన పెరిగి, భవిష్యత్తులో కార్మిక రంగానికి కావలసిన నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని కూడా ఆయన అభిప్రాయపడ్డారు.

## ఘనంగా “స్వస్థ్ నారీ - ససక్త్ పరివార్” కార్యక్రమం
### వైద్య పరీక్షా కేంద్రం ప్రారంభించిన జడ్పిటిసి ముద్దు కృష్ణారెడ్డి

ప్రజాభూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈరోజు “స్వస్థ్ నారీ – ససక్త్ పరివార్” కార్యక్రమం నిర్వహించబడింది అలాగే వైద్య పరీక్ష కేంద్రం ప్రారంభం ఈ కార్యక్రమాన్ని ఒంటిమిట్ట మండలం జెడ్పిటిసి సభ్యులు ముద్దు కృష్ణారెడ్డి స్వస్థ నారి స్వసక్ భవన్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో భాగంగా వచ్చిన ప్రజలందరి చేత ఆరోగ్యంపై ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించబడినది. చిన్నపిల్లల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా, వారికి వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించి, వ్యాధినిరోధక టీకాలు సమయానికి వేయించుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్ మరియు గర్భాశయ క్యాన్సర్‌లు ఎలా వస్తాయో, వాటి కారణాలు ఏమిటో సమగ్రంగా వివరించబడింది. ప్రజలకు కీటక జనిత వ్యాధులపై అవగాహన కల్పిస్తూ, మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు తగిన జాగ్రత్తలను వివరించారు ఈ కార్యక్రమంలో పలువురు వైద్య నిపుణులు పాల్గొన్నారు. వారిలో గైనకాలజిస్ట్ డా. మౌనిక, ఆప్తాల్మిక్ డాక్టర్ డా. మానసరెడ్డి, సైకాలజిస్ట్ డా. నాగేశ్, అనస్థీషియా నిపుణులు డా. అబ్దుల్లా, జనరల్ మెడిసిన్ డా. సునీల్, పీడియాట్రిక్ డాక్టర్ డా. నరసింహ మూర్తి, ఆయుష్ వైద్య నిపుణులు డా. నజిమున్నీసా, సబ్ యూనిట్ ఆఫీసర్ ఐ. సుబ్బరాయుడు, డిపిఎంఒ శ్రీ సురేష్ కుమార్ తదితరులు ఉన్నారు అదేవిధంగా, ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు భాస్కర్ రెడ్డి, లక్ష్మీనరసమ్మ, టిబి సూపర్‌వైజర్లు శ్రీధర్, ధనుంజయ్, ల్యాబ్ టెక్నీషియన్ రాజ్‌కుమార్, ఆరోగ్య కార్యకర్త వెంకట సుబ్బయ్య, సిహెచ్ఓ లు, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## కొర్రపాటి కిరణ్ జన్మదిన సందర్భంగా దివ్యాంగులకు గృహోపకరణాలు వితరణ
### సేవాతత్పరుడు కిరణ్ కుమార్ ఆదర్శ ప్రాయుడు

ప్రజాభూమి, పులివెందుల



చిన్న వయసులోనే వ్యాపారరంగంలో గణనీయం గా రాణించి, తాను సంపాదించిన మొత్తంలో కొంతభాగాన్ని అనాధ, నిరుపేద, వికలాంగులకు వితరణగా ఇస్తూ, సమాజసేవాకార్యక్రమాలు చేపడుతున్న యువజన నాయకుడు కొర్రపాటి కిరణ్ కుమార్ నేటియువతకు స్ఫూర్తిప్రదాత అని, ఆయన ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో మరింత ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్న ట్లు వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షుడు ఇరికిరెడ్డి రఘునాథ రెడ్డి పేర్కొన్నారు. ప్రముఖ వ్యాపారవేత్త కొర్రపాటి కిరణ్ కుమార్ 42వ జన్మదినోత్సవ సందర్భంగా పట్టణంలోని ముద్దనూ రు రోడ్డులో గల వికలాంగుల కమ్యూనిటీ భవనం లో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమంలో ఆయన తండ్రి, విశ్రాంత ఆర్టీసీఉద్యోగి కొర్రపాటిప్రభాకర్ వికలాంగుల మధ్య కిరణ్ బర్త్ డే కేక్ కట్ చేసి దివ్యాంగ చిన్నారులకు అందించారు. అనంతరం కిరణ్ ఆర్థిక సహాయంతో 30 మంది దివ్యాంగులకు కొర్రపాటి ప్రభాకర్ చేతుల మీదుగా గృహోపకర ణాలు( స్టీల్ క్యారియర్లు) పంపిణీ చేశారు. అనంత రం వికలాంగులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శిఆర్.వెంకటసుబ్బయ్య, సంఘ కార్యవర్గ సభ్యులు సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గవర్నర్ చే పిహెచ్డీ పట్టా

ప్రజాభూమి,వేంపల్లె




స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న చరిత్ర అధ్యాపకుడు డా.బాలకొండ గంగాధర్ కు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ చే పిహెచ్డీ పట్టాను అందజేశారు. డా.సర్వేపల్లి రాధాకృష్ణన్, వరాహగిరి వెంకటగిరి, నీలం సంజీవరెడ్డి లపై విమర్శ నాత్మక విశ్లేషణ అంశాలపై ప్రొఫెసర్ సుధారాణి పర్యవేక్షణలో ఆయన పిహెచ్డీ పూర్తి చేశారు. గడిచిన 30 ఏళ్లు ఆయన కడప సుబ్బిరెడ్డి డిగ్రీ కళాశాల, ప్రభుత్వ మహిళా కళాశాల, స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర అధ్యాపకునిగా విశిష్టమైన సేవలందించారు. డా.బాలకొండ గంగాధర్ ఇప్పటి వరకు 10కీ పైగా గ్రంధాలు, 40 పరిశోధన పత్రాలు దేశీయ, అంతర్జాతీయ సదస్సులో సమర్పించారు. ఆయనకు 2014లో ఉత్తమ అధ్యాపక అవార్డు, 2015లో గ్లోబల్ రోల్ మోడల్ అవార్డు, అలాగే ఏపి హయ్యర్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డు, 2024లో ఏపి టూరిజం ఎక్సలెన్స్ ఇన్ రైటింగ్ అవార్డు లను అందుకున్నారు. వీరికి చరిత్ర శాఖలో డాక్టరేట్ పట్టా రావడం పట్ల అధ్యాపకులు, మిత్రబృందం, ప్రముఖులు, సామాజిక వేత్తలు అభినందం తెలియజేశారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

బుధవారం 01, అక్టోబర్ 2025

# సమాజహితం కోసం పాటుపడే విద్యార్థి లోకం అవసరం

- ఎస్వీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ భూపతినాయుడు
- విద్యార్థుల మంచి కోసం విద్యార్థి సంఘాలు పని చేయాలి



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్: సమాజహితం కోసం పాటుపడే విద్యార్థి లోకం అవసరం ఎంతేన ఉంది అని ఎస్వీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ భూపతినాయుడు తెలిపారు. మంగళవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ 25 వ మహాసభ ఆహ్వాన సంఘం ఏర్పాటు సమావేశం వేమన విజ్ఞాన కేంద్రం నందు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ భూపతినాయుడు మాట్లాడుతూ వేము చదువుకునే రోజుల్లో నేను కూడా విద్యార్థి సంఘంగా పని చేసి స్వతంత్ర అభ్యర్థి గా పోటీ చేసి విద్యార్థి సంఘం నాయకుడు గా ఎన్నికల్లో గెలుపొందానన్నారు. ఎస్ ఎఫ్ ఐ నాయకులు యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలు పై నిరంతరం పోరాడు తున్నారు అని మంచి విషయం అని, విద్యార్థుల సమస్యలు మా దృష్టి కు తీసుకొస్తే రాత్రి 10 గంటల వరకు అయినా సరే కూర్చొని చర్చించి సమస్యలు పరిష్కరం కోసం కృషి చేస్తామన్నారు. ఈ మహాసభలకు నా వంతు సహకారం అందిస్తాం అని తెలిపారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి లు రాంమోహన్, ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక కేంద్రం, విద్యా కేంద్రం లో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభ లకు అతిథ్యం ఇవ్వడం అంటే రాష్ట్ర విద్యార్థి ఉద్యమాలుకు, పేద విద్యార్థులు హక్కులు, విద్యా అందే విదంగా చూడటం అని, యూనివర్సిటీ కేంద్రంగా ఎస్ఎఫ్ఐ చేసే పోరాటాలు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభావితం గా స్ఫూర్తి ఇస్తుంది అని అన్నారు. ఎస్ఎఫ్ఐ అంటే కేవలం పోరాటాలె కాదని కోవిద్ సమయం లో వందలది ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు సేవలో పాల్గొన్నారని, విజయవాడ బుడమేరు వరద తో అల్లాడిపోతున్నా సందర్భంగాను ఎస్ఎఫ్ఐ వరదల్లో చిక్కుకున్న ప్రజానీకం కు సేవలు చేసారని అందులో తిరుపతి నాయకులు కూడా భాగస్వామ్యం అయ్యారు అని గుర్తు చేశారు.కేంద్రం, తల్లిపాలు ఫౌండర్, మాజీ గోవిందా నామం టెంకాయలు దామోదరం మాట్లాడుతూ విద్యార్థి సంఘంగా విద్యార్థుల హక్కులు కోసమే కాకుండా భాద్యతలు కూడా విస్తృతంగా నేటి విద్యార్థిలోకంకు తెలపాలని, ర్యాగింగ్ విష సంస్కృతికు వ్యతిరేకంగా విద్యార్థులలో చైతన్యం కల్గించాలనన్నారు. అపుస్మా ప్రైవేట్ విద్యా సంస్థల సీనియర్ నాయకులు విశ్వ నాథ్ రెడ్డి మాట్లాతూ నేడు వామపక్ష విద్యార్థి సంఘలు ఉన్నబట్టే విద్యా పేద విద్యార్థులకు అందుతుంది అని కార్పొరేట్ శక్తులు విద్యాను వ్యాపారం చేయడం తో చిన్న చిన్న బడ్జెట్ పాఠశాలలు ప్రమాదం పొంచి ఉంది అని డబ్బులు కురిపించి చదివే శక్తి లేక పేద విద్యార్థులకి విద్యా దూరం అవుతుంది అని, అందరికీ విద్యా కోసం పోరాడే విద్యార్థి సంఘాలు నేడు చాలా అవసరం అని అన్నారు. మాజీ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగరాజు ఎమర్జెన్సీ కాలంలో ఎస్ఎఫ్ఐ నాయకత్వం ప్రజాస్వామ్యం కోసం పోరాడిన చరిత్ర, మంచి నాయకులని అందించిన ఘనత ఎస్ఎఫ్ఐ కు ఉంది అని అలాంటి సంఘం మహాసభ లు తిరుపతి లో జరగడం అందరూ ఆదరించాలి అని కోరారు. అనంతరం మహాసభ ఆహ్వాన సంఘం కమిటీ ఏర్పాటు చేశారు. మహాసభ ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులు టెంకాయల దామోదరం గారు, అధ్యక్షులు ప్రొఫెసర్ పీసీ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గా భగత్ రవి, కోశాధికారిగా అక్బర్, గౌరవ సలహాదారులు గా విశ్వనాథ్ రెడ్డి, తిప్పరెడ్డి చీఫ్ ప్యాట్రిన్స్ గా అప్స రాష్ట్ర అధ్యక్షులు సుబ్రహ్మణ్యం రాజులని, వివిధ విద్యా సంస్థల నేతలను, ప్యాట్రిన్స్ గా మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు ను కలిపి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వినోద్, అశోక్, వీరేష్, యూనివర్సిటీ నాయకులు నరసన్న తదితరులు పాల్గొన్నారు.

## సూళ్లూరుపేట శాసనసభ్యులు ను సన్మానించిన మున్సిపల్ వైస్ చైర్మన్ - షేక్ రఫీ



ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్ తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని మంగళవారం నాడు సులూరుపేట శాసనసభ్యులను మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ ఘనంగా సన్మానించారు. నాయుడుపేట పట్టణంలోని గ్రామదేవత శ్రీ పోలేరమ్మకు ఎమ్మెల్యే దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించారు. వారి దంపతులకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, నాయుడుపేట పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న బ్యాగును బాధితునికి అప్పగించిన కంట్రోలర్ రవిచంద్ర..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి: నియోజకవర్గం పరిధిలోని పాకాల ఆర్టీసీ బస్టాండ్ లో బ్యాగును పోగొట్టుకున్న బాధితునికి పాకాల ఆర్టీసీ కంట్రోలర్ రవిచంద్ర మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా పాకాల ఆర్టీసీ బస్టాండ్ కంట్రోలర్ రవిచంద్ర తెలిపిన వివరాల మేరకు పాకాల మండలం మద్దినాయన పల్లికి చెందిన కె.జయరామయ్య పాకాల నుండి తిరుపతికి ఆర్టీసీ బస్సులో వెళుతుండగా బ్యాగును పోగొట్టుకున్నాడు. విషయాన్ని కంట్రోలర్ కు తెలపగా వెంటనే స్పందించి,అక్కడ పరిశీలించగా అక్కడ బ్యాగు ఉండడాన్ని గమనించి,పోగొట్టుకున్న బ్యాగును బాధితునికి అందజేశారు. బాధితుడు కంట్రోల్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.పలువురు పాకాల ఆర్టీసీ బస్టాండ్ కంట్రోలర్ రవి చంద్ర కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఏపీడీకేఎస్ జిల్లా కమిటీ ఎంపిక

### -అధ్యక్ష కార్యదర్శులుగా రఘు, సంక్రాంతి





ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ : ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం తిరుపతి జిల్లా నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక మహేష్ కళ్యాణ మండపంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండీ ఆనందబాబు అధ్యక్షతన జిల్లా కమిటీ ఎంపిక జరిగింది. అధ్యక్షులుగా డి.రఘు, కార్యదర్శిగా సంక్రాంతి వెంకటయ్య, గౌరవ అధ్యక్షులుగా అంగేరి పుల్లయ్య, ఉపాధ్యక్షులుగా పెంచలయ్య, టి. గురవయ్య, సహాయ కార్యదర్శులుగా అరుణాచలం, అక్బర్ బాషా, కోశాధికారిగా రెడ్డిపల్లి సురేష్ నియమితులయ్యారు. అదేవిధంగా కమిటీ సభ్యులుగా ప్రభాకర్, ముత్తు గోవిందస్వామి, వెంకటముని శ్రీనివాసులు, బాలగురవయ్య, సుబ్బరామయ్య, కె శ్రీనివాసులు, నారాయణ, గురవయ్య, అరుల్, కో- ఆప్షన్ సభ్యులుగా మునిశేఖర్, టి. నారాయణలు నియమితులయ్యారు. డప్పు కళాకారుల సమస్యలు, డిమాండ్ల సాధన కోసం నూతన కమిటీ అవిశ్రాంతంగా పోరాడుతుందని అధ్యక్ష, కార్యదర్శులు పేర్కొన్నారు.

## వైసీపీ డిజిటల్ బుక్ ఆవిష్కరణ



ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్ తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గ వైసీపీ పార్టీ కార్యాలయం నందు మంగళవారం గూడూరు టౌన్ మరియు రూరల్ మండలాలకి సంబంధించి వైసీపీ డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ని వైసీపీ పార్టీ కార్యాలయం నందు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు టౌన్ పార్టీ అధ్యక్షులు బొమ్మిడి.శ్రీనివాసులు, గూడూరు రూరల్ పార్టీ అధ్యక్షులు మల్లు.విజయ్ కుమార్ రెడ్డి, టౌన్ మరియు రూరల్ వైసీపీ నాయకులు మండి.శ్రీనివాసులు రెడ్డి, భీమవరపు.శ్రీనివాసులు రెడ్డి, సృజన రెడ్డి, సుభాన్, పూర్ణ చంద్ర, దయాకర్ తదితరులు పాల్గొన్నారు...

## శ్రీపోలేరమ్మ ఆలయంలో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ దంపతులకు సన్మానం

### - ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు ఘన సత్కారం

ప్రజాభూమిప్రతినిధి – నాయుడుపేటరూరల్ సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, పార్థసారథి దంపతులను నాయుడుపేట శ్రీపోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు మంగళవారం ఘనంగా సన్మానించారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని గ్రామదేవత శ్రీ పోలేరమ్మకు ఎమ్మెల్యే దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు, ఎమ్మెల్యే దంపతులకు శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ రఫీ, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## గూడూరులో నవరాత్రి వైభవం

### - అమ్మవార్లకు ప్రత్యేక పూజలు



ప్రజాభూమిప్రతినిధి – గూడూరుటౌన్ పట్టణంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. పలు ప్రసిద్ధ దేవాలయాల్లో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించబడి, భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందిస్తున్నాయి. శ్రీ రాజేశ్వరి అమ్మ దేవస్థానం జడ్డిపి హైస్కూల్ రోడ్ అమ్మవారు సరస్వతి అలంకారంలో దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి దర్శనం పొందారు. దేవస్థాన ప్రాంగణం విరచనాత్మక అలంకారాలతో భక్తులకు అభయమించారు సొసైటీ సెంటర్ శ్రీ నారాయణపేట దేవస్థానం దుర్గాదేవి అలంకారంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి. భక్తులు ఉత్సాహంగా పాల్గొని దేవతకు మనోహరమైన నైవేద్యాలు సమర్పించారు. శ్రీ వాసవి కనకపార్మేశ్వరి దేవస్థానం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించాక, భక్తులకు తీర్థప్రసాదం పంపిణీ చేయబడింది. **ఉత్సవ వాతావరణం :** వీడియో చిత్రాల్లో ఆధ్యాత్మిక వాతావరణం స్పష్టంగా కనిపిస్తోంది. పూజల సందర్భంగా వివిధ రకాల ఆరాధన, హోమాలు, అర్చనలు నిర్వాహించబడ్డాయి. భక్తులు స్వచ్ఛందంగా పాల్గొని, అమ్మవార్ల ఆర్చనతో ఆనందం పొందుతున్నారు..నవరాత్రి ఉత్సవాలు రాత్రిపూట కూడా పూర్ణచంద్రుని కాంతిలో భక్తి పరిమళాలతో నిండిన వాతావరణంలో కొనసాగుతాయని దేవాలయ నిర్వాహకులు తెలిపారు.

## తిరుచానూరులో హత్యాయత్నం కలకలం

### - ముద్దాయిలను అరెస్టు చేసి మీడియా ముందు ప్రవేశ పెట్టిన పోలీసులు



ప్రజాభూమిప్రతినిధి – తిరుచానూరు తిరుచానూరులో ఇటీవల చోటుచేసుకున్న హత్యాయత్నం కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. స్థానిక ప్రజల్లో భయాందోళన కలిగించిన ఈ ఘటనలో నిందితులను పట్టుకుని మీడియా ముందు హాజరుపరిచారు. ఈ సందర్భంగా సిఐ సునీల్ కుమార్ మిడియాకు తెలిపిన వివరాలు ప్రకారం ఈ సంఘటన వెనుక ప్రేమ వ్యవహారమే ప్రధాన కారణమని వెల్లడించారు. నేతాజీ రోడ్డులో నివసించే దినేష్, తిరుపతి టౌన్‌కు చెందిన కుహల్, గుణసాగర్, అజిత్, హిమసాగర్, జ్ఞానేశ్వర్, సునీల్, మహేష్, చాణుక్య, తేజసాయి, వినోద్, పూర్ణచంద్, వినయ్, విష్ణులు మధ్య తగాదా తలెత్తింది. ఈ గొడవ తీవ్రరూపం దాల్చి కత్తులు, బీరు సీసాలతో దాడికి దిగారు.సంఘటన జరిగిన వెంటనే జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసిన పోలీసులు తక్షణమే దర్యాప్తు జరిపి ముద్దాయిలను అదుపులోకి తీసుకున్నారు. పలువురు నిందితులపై విభిన్న సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి, కోర్టులో హాజరుపర్చునున్నట్లు సిఐ తెలిపారు.

## మహిషాసురమర్ధిని గా శ్రీశక్తి చాముండేశ్వరి అభయం



ప్రజాభూమి– తిరుపతి రూరల్:– తుమ్మలగుంట క్రాస్ రోడ్డు ఎల్ఎస్ నగర్ కాలనీలోని శ్రీశక్తి చాముండేశ్వరి అమ్మవారి ఆలయంలో జరుగుతున్న దేవి శరన్నవ రాత్రుల ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మహిషాసుర మర్ధిని అలంకరణలో భక్తులకు అభయమిచ్చారు ఉదయం ప్రత్యేక అభిషేకం, అలంకారం, హోమం నిర్వహించగా, మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ ఉత్సవాలకు ఉభయదారులుగా సాయిగీర్వాణి, మల్లిక, శేఖర్, జయరామ్ నాయుడు, సరస్వతి, పురుషోత్తం, నిరుపమ, శ్రావణి, నరేష్ దంపతులు వ్యవహరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతి జిల్లా డి.ఆర్.డి.ఎ శోభనబాబు దంపతులు, ఎస్వి యూనివర్సిటీ మాజీ వైస్ చాన్సలర్ జి. జానకిరామయ్య బాగ్యలక్ష్మీ దంపతులు, మహిళా సంఘమిత్ర ఎ.పి.ఎం నాగేశ్వర్‌రావు దంపతులు, తుమ్మలగుంట గ్రామ పంచాయతీ కార్యదర్శి పి. వెంకటేశ్వర్లు, అడ్వకేట్ ఆనంద్ తదితరులు విచ్చేశారు..భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు . ఆలయ ధర్మకర్త బిరుదాల భాస్కర్ రెడ్డి నేతృత్వంలో పూర్ణకుంభంతో అతిథులకు ఘన స్వాగతం పలికారు. వారికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి, అమ్మవారి తీర్థప్రసాదాలు, చీరలు, చిత్రపటాలను బహుకరించి సత్కరించారు. కార్యక్రమ విజయవంతానికి ఆలయ ధర్మకర్త బిరుదాల భాస్కర్ రెడ్డి పర్యవేక్షణలో ఆలయ పురోహితులు, సిబ్బంది కృషి చేశారు

## శ్రీ అభయ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన సాయి రెడ్డి, సతీష్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి – కోట తిరుపతి జిల్లా కోట మండలం, శ్యామసుందరపురంలోని వెలసియున్న శ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో దసరా శరన్నవరాత్రులలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. విజయ దశమి వేడుకలను



పురస్కరించుకుని ఆలయ నిర్వాహకులు వెంగల్తూరు.శరవణ, పాలూరు.బాలు ఆధ్వర్యంలో మంగళవారం అన్నప్రసాద వినియోగ కార్యక్రమాన్ని నిర్వహించారు. కోట గ్రామం రవినగర్ ప్రాంతానికి చెందిన మట్టా వాణి కుమారులు, సాయి రెడ్డి, సతీష్ రెడ్డి కుటుంబ సభ్యులు, శ్రావణి, హారిక, చందు లు అన్నప్రసాద వినియోగ కార్యక్రమానికి దాతలుగా నిలిచారు. ఈ నేపథ్యంలో దాతలకు పూజారి సునీల్ స్వామి అభయ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు శరవణ, బాలు అన్న ప్రసాద వినియోగ దాతలకు కండువాలతో ఆలయ సత్కారాన్ని అందించారు. అనంతరం అన్నప్రసాద వినియోగ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు శరవణ మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ దైవ సేవలో నిమగ్నమై నిరుపేదల ఆకలి తీర్చాలని సంకల్పంతో అన్నదానం వంటి కార్యక్రమాలకు ముందుకు రావాలని కోరారు. ఈ మంగళవారం అన్నప్రసాద వినియోగ కార్యక్రమానికి సహకరించిన దాతలు సాయి రెడ్డి, సతీష్ రెడ్డి లకు ఆలయ నిర్వాహకులు శరవణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు...

## శ్రీ రాజశ్యామల దేవి అలంకరణలో శ్రీ మరకత శక్తి కాళీ దేవి దర్శనం



ప్రజా భూమి ప్రతినిధి =రామచంద్రపురం రామచంద్రపురం మండలం రాయలచెరువు కట్ట దగ్గర వెలసియున్న శ్రీ శక్తి పీఠం నందు మంగళవారం శ్రీ దశమహావిద్యా దేవతల దివ్యోత్సవములు తొమ్మిదవ రోజు కుర్తాళం పీఠాధిపతులు శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా జరుగుతు న్నాయి. శ్రీ రాజశ్యామలా



దేవికి విశేష పంచామృత అబిషేకం, హోమం మరియు ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ఆనంతరం శ్రీ మరకత శక్తికాళీ దేవికి శ్రీ రాజశ్యా మలా దేవి రూప అలంకరణలో , విశిష్ట పూజ, హోమము, పూర్ణాహుతి నిర్వహించారు. స్త్రీమూర్తులకు సువాసిని పూజ నిర్వహించారు. కార్యక్రమనికి దేశ విదేశాల నుండి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని గురువుల, దేవతల అనుగ్రహమును పొందారు. అందరికీ అన్న ప్రసాదవితరణ చేశారు.సా యంత్రం కళాకారులచే గాన కచేరి, జగద్గురువుల దివ్య సమక్షంలో పూజ్యశ్రీ మాతాజీ వారిచే శ్రీ మరకత శక్తికాళీ దేవికి శ్రీ రాజశ్యామలా దేవి రూపఅలంకరణలో దర్బారు సేవా నిర్వహించారు.

## మాజీ సర్పంచ్ ప్రభావతమ్మను పరామర్శించిన ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

ప్రజాభూమి ప్రతినిధి –నాయుడు పేట రూరల్ : అనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నాయుడుపేట మాజీ సర్పంచ్ గూడూరు ప్రభావతమ్మను సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మంగళవారం పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా భీమవరం గ్రామ సర్పంచ్ నెలవల అమృత సరళ, మున్సిపల్ వైస్ ఛైర్మన్ 786 రఫీ భాయ్, మాజీ జడ్పీటీసీ శ్రీరాం ప్రసాద్, పార్టీ యువ నాయకులు పార్థసారథి, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు అవధానం సుధీర్, చిగురుపాడు సర్పంచ్ మస్తానయ్యా, మహిళా నాయకులు హైమవతి, సరళ, లక్ష్మి, 53వ బూత్ కన్వీనర్ గిరి, నెలవల ప్రసాద్ తదితరులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.



# మధ్యాహ్న భోజన కార్మిక సంఘం ఏఐటీయూసీ జిల్లా నూతన సమితి ఏర్పాటు





ప్రజా భూమి ప్రతినిధి - తిరుచానూరు : తిరుచానూరులో జరిగిన ఏఐటీయూసీ అనుబంధ ఆంధ్రప్రదేశ్ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం తిరుపతి జిల్లా రెండవ మహాసభలో 23 మందితో జిల్లా నూతన సమితి ఏర్పాటు జరిగింది. అధ్యక్షురాలిగా ఆర్ నాగేశ్వరమ్మ, ప్రధాన కార్యదర్శిగా జి తులసి ఎన్నికయ్యారు. జిల్లా గౌరవ అధ్యక్షులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి ఈ విషయాన్ని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మహాసభకు రాష్ట్ర కార్యదర్శి రమేష్ బాబు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కే రాధాకృష్ణ పరిశీలకులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు దేశంలోనే అతి తక్కువ వేతనం చెల్లిస్తున్న రాష్ట్రం ఏదైనా ఉంటే అది ప్రస్తుత కూటమి ప్రభుత్వమని, మూడువేల రూపాయల జీతంతో కార్మికులు ఎలా జీవించగలరని ప్రశ్నించారు. మహాసభలో మధ్యాహ్న భోజన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి తీర్మానాలు చేశారు. కనీసం 15 వేల రూపాయల వేతనం ఇవ్వాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు కనీసం 30 రూపాయలకు పెంచాలని, ప్రభుత్వం ఉచితంగా గ్యాస్ సరఫరా చేయాలని, ప్రతి పాఠశాలలో వంటశాలలు ఏర్పాటు చేసి వంట పాత్రలు అందించాలన్నారు. జిల్లా విద్యాశాఖ ద్వారా గుర్తింపు కార్డులు అందించాలి, రాజకీయ వేధింపులు ఆపాలి, ఈఎస్ఐ-పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలి, రెండు జతల కాటన్ చీరలను యూనిఫామ్‌గా అందించాలి, రాష్ట్రవ్యాప్తంగా అందరికీ ఒకే రకమైన యూనిఫామ్ ఇవ్వాలి, గ్రాడ్యుటీ-పీఎఫ్ సౌకర్యాలు కల్పించి ప్రభుత్వ కార్మికులుగా గుర్తించాలని తీర్మానించారు. అక్టోబర్ 11, 12 తేదీల్లో విజయవాడలో జరగనున్న రాష్ట్ర మహాసభల్లో భవిష్యత్ కార్యాచరణ రూపకల్పన చేయబడుతుందని, అందుకోసం తిరుపతి జిల్లా నుంచి పెద్ద ఎత్తున మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో 21 మండలాల ప్రతినిధులు పాల్గొని నూతన సమితిని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఎన్ చంద్రశేఖర్ రెడ్డి, అధ్యక్షురాలిగా ఆర్ నాగేశ్వరమ్మ, ప్రధాన కార్యదర్శిగా జి తులసి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బుజ్జి, కార్యనిర్వాహక కార్యదర్శిగా వర్ల లాజరస్, ఉపాధ్యక్షులుగా శేఖర్ బాబు, మౌనిక, పార్వతి, సహాయ కార్యదర్శులుగా సుశీల, యశోదమ్మ, చంద్రకళ, కోశాధికారిగా కుమారి ఎన్నికయ్యారు. సభ్యులుగా సుబ్బమ్మ, ఈశ్వరమ్మ, పద్మ, బాబు, ధనలక్ష్మి, పార్వతి, ధనమ్మ, పుష్ప, సుజాత, రుక్మిణమ్మ, చెంచమ్మ, ఉమా, కవితలు ఎన్నికయ్యారు.

# రంజి స్టేట్ లో చోటు దక్కించుకున్న జిల్లా క్రికెట్ క్రీడాకారులు



ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి : రంజి ట్రోఫీ ప్రాబబుల్స్ క్యాంపులో పురుషులు స్టేట్ సీనియర్ ఉమెన్ టి20 ప్రిపరెటరీ క్యాంప్ లో మహిళలు ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి చోటు దక్కించుకున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రికెట్ క్రీడాకారులు అన్ని ఫార్మాట్ లలో వరుస విజయాలతో దూసుకు వెళ్తున్న జిల్లా క్రీడాకారులు ఇప్పుడు రంజి, ట్రోఫీ స్టేట్ జట్టులో కూడా తమ సత్తా చాటనున్నారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ విడుదల చేసిన రంజి ట్రోఫీ 2025- 26 ప్రాబబుల్స్ క్యాంపులో జిల్లా సీనియర్ క్రికెట్ క్రీడాకారులు ఓపెనింగ్ బ్యాట్స్ మెన్స్ అభిషేక్ రెడ్డి, సి.ఆర్ జ్ఞానేశ్వర్ బౌలింగ్ లో దీపన్ సాయినాథ్ చోటు దక్కించుకున్నారు. అదేవిధంగా ఏసిఏ సీనియర్ ఉమెన్స్ టి20 రాష్ట్ర ప్రిపరెటరీ క్యాంప్ లో ఎం. గ్రీష్మ, ఈ. పద్మజ ఎంపికయ్యారు. వీరు విశాఖపట్నంలో జాతీయస్థాయిలో జరగనున్న టి20 మ్యాచ్లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఆడునున్నారు. జిల్లా క్రికెట్ క్రీడాకారులు రంజీ ట్రోఫీ, రాష్ట్ర టీ20 లకు ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆంధ్ర క్రికెటర్ అసోసియేషన్ ఏసీఏ జాయింట్ సెక్రెటరీ విజయ్ కుమార్ (క్రికెట్ విజయ్) మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రికెట్ క్రీడాకారులు తమ ఉత్తమమైన ప్రతిభను కనబరుస్తూ రంజీ, రాష్ట్ర జట్టులో చోటు దక్కించుకోవడం ఆనందంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో జిల్లా క్రికెట్ క్రీడాకారులు ఎపిఎల్, ఐపిఎల్ లో తప్పక చోటు దక్కించుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. అందుకోసం అత్యంత ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న క్రీడాకారులకు ఏసిఏ మరిన్ని సదుపాయాలు అందించనున్నదన్నదని తెలిపారు. ఇదే ఉత్సాహంతో జిల్లా క్రికెట్ క్రీడాకారులు మరింత ఉన్నత స్థాయిలో చోటు తగ్గించుకోవాలని క్రికెట్ విజయ్ కోరారు. ఈ మేరకు ఏసీఏ జాయింట్ సెక్రెటరీ విజయ్ కుమార్, చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులుగా శ్రీనివాసమూర్తి, సెక్రటరీగా మందపాటి సతీష్ యాదవ్, ట్రెజరర్ గా సీ.జే శివప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ కుమార్, జాయింట్ సెక్రటరీ కోలాహరి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా మురళి యాదవ్, ఎస్.రవి, వెంకట్ రమణ, డి. దివాకర్, గిరి ప్రకాష్, జి. దివాకర్,రాజేంద్ర, ప్రసాద్ శర్మ, మార్కండేయులు, ప్రకాష్ నాయుడు, ఖాదర్ బాషా, పీ.కే. సత్యశ్రీనివాసన్,కోచ్ లు సునీల్, చిన్నబాబు, అనిత, చంద్రిక, పలువురు సీనియర్ క్రికెట్ క్రీడాకారులు వారికి అభినందనలు తెలియజేశారు.

# శోభాయమానంగా స్నపన తిరుమంజనం...

## - శ్రీవారి బ్రహ్మోత్సవాలు లో పుష్ప పవిత్రాల నడుమ అద్భుతంగా శ్రీవారి స్నపన తిరుమంజనం





ప్రజభూమి ప్రతినిధి - తిరుమల : శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం తిరుమల శ్రీవారి ఆలయంలో స్నపన తిరుమంజనం వైభవంగా జరిగింది. రంగనాయకుల మండపంలో జరిగిన ఈ ప్రత్యేక సేవలో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను పవిత్రాలు, డ్రైఫ్రూట్లు, రోజామాలలతో శోభాయమానంగా అలంకరించారు. నీలి పవిత్రాలు, లవంగాలు, వట్టివేరు, తులసి, డ్రైఫ్రూట్లు, రోజామాలలతో అలంకరించిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామి ఉత్సవమూర్తులపై పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు, కొబ్బరినీళ్లతో విశేష అభిషేకం చేశారు. వివిధ పుష్పాలు, ఫలాలు, సాంబ్రాణి, ధూపదీపాలతో మండపం నూతన కాంతిని సంతరించుకుంది. ఈ సందర్భంగా వేదపండితులు చతుర్వేద పారాయణం నిర్వహించారు.

బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వల్ల అలసిపోయే స్వామివారు స్నపన తిరుమంజనంతో సేదతీరుతారని ఆలయ అర్చకులు తెలిపారు. ఈ సేవ శ్రీశ్రీశ్రీ పెద్దజీయంగార్ పర్యవేక్షణలో, కంకణభట్టర్ శ్రీ వేణుగోపాలదీక్షితుల ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ చిన్నజీయంగార్, టిటిడి ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, జేఈవో వీరబ్రహ్మం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సూర్యప్రభ వాహనంపై బద్రి నారాయణుడి అలంకారంలో శ్రీ మలయప్ప

ప్రజాభూమి ప్రతినిధి - తిరుమల : తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో 7వ రోజు మంగళవారం ఉదయం 8 గంటలకు స్వామివారు బద్రి నారాయణుడి అలంకారంలో సూర్యప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. వాహనం ముందు భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.

### సూర్యప్రభ వాహనం ఆయురారోగ్యప్రాప్తి

సూర్యుడు సకలరోగ నివారకుడు, ఆరోగ్యకారకుడు, ప్రకృతికి చైతన్యప్రదాత. ఔషధీపతి అయిన చంద్రుడు కూడా సూర్యతేజం వల్లనే ప్రకాశిస్తూ వృద్ధి పొందుతున్నారు. ఈ ఉత్సవంలో శ్రీవారి చుట్టూ ఉన్న సూర్యప్రభ సకల జీవుల చైతన్యప్రభ, సూర్యమండల మధ్యవర్తి శ్రీమన్నారాయణుడే. అందుకే సూర్యున్ని సూర్యనారాయణుడు అని కొలుస్తున్నాం. సూర్యప్రభ వాహనంలో స్వామివారిని దర్శిస్తే ఇతోధిక భోగభాగ్యాలు, సత్సంతాన సంపదలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయి. కాగా రాత్రి 7 గంటలకు చంద్రప్రభ వాహనంపై శ్రీమలయప్పస్వామివారు అనుగ్రహిస్తారు. వాహన సేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ చైర్మన్ శ్రీ బీ.ఆర్.నాయుడు, ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీ కె.వి. మురళీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**నేడు రథోత్సవం :** బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన బుధవారం ఉదయం 7 గంటలకు స్వామివారి రథోత్సవం వైభవంగా జరుగనుంది.



# వైకాపా ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా చింత రాజేంద్ర నియామకం



ప్రజా భూమి ప్రతినిధి - తొట్టంబేడు : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా చింత రాజేంద్ర నియామకమయ్యారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డిని కలిసి పూలమాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రాజేంద్ర రాష్ట్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి నిత్యం పోరాటం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, తొట్టంబేడు మండల అధ్యక్షుడు కోగిలి సుబ్రహ్మణ్యం, కప్పల మురళి, వీరేంద్ర, కిరణ్, నాగరాజ్, డేనియల్, సుబ్రహ్మణ్యం, వెంకటయ్య, బాల గురవయ్య, ఆనంద్, అంకయ్య, పూడి నాగరాజు పాల్గొన్నారు.

# శ్రీ పోలేరమ్మ తల్లికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ



ప్రజాభూమి ప్రతినిధి - నాయుడుపేట టౌన్ : దేవి శరవన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నాయుడుపేట పట్టణ గ్రామదేవత శ్రీ పోలేరమ్మ అమ్మవారికి సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ పార్థసారథి దంపతులు, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం అమృత సరళ దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ పూజారులు అమ్మవారిని అభిషేకించుకుని ఎమ్మెల్యే దంపతులు, సుబ్రహ్మణ్యం దంపతులను ఆశీర్వదించారు. అనంతరం వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ దంపతులను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు, కమిటీ సభ్యులు, నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, టిడిపి నాయకులు కట్టా వెంకటరమణారెడ్డి, పోట్లపూడి రాజేష్, పెసల కిషోర్ బాబు, ఆకుతోట రమేష్, అవధానం సుధీర్, పలుకూరు ముత్యాలయ్య, వినుకొండ ధనంజయ తదితరులు పాల్గొన్నారు.

# వేడుకగా బంగారు గొడుగు ఉత్సవం

## - శ్రీవారి రథోత్సవం ముందు సాంప్రదాయ వైభవంతో కల్యాణకట్టలో నిర్వహణ



ప్రజాభూమి ప్రతినిధి - తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల శోభను మరింత పెంచుతూ మంగళవారం తిరుమల కల్యాణకట్టలో బంగారు గొడుగు ఉత్సవం వైభవంగా జరిగింది. అక్టోబర్ 1న జరగబోయే రథోత్సవాన్ని పురస్కరించుకొని శతాబ్దాలుగా కొనసాగుతున్న ఆనవాయితీ ప్రకారం సాయంత్రం నూతన ఛత్రస్థాపన జరిగింది. చారిత్రకంగా శ్రీకృష్ణదేవరాయలు కాలంలో చంద్రగిరిరాజు శ్రీనివాస మహదేవ రాయలు జారీ చేసిన ధర్మశాసనం ఆధారంగా పంతులుగారి వంశీకులు ఈ హక్కును తరతరాలుగా పాటిస్తున్నారు. తొలి రోజుల్లో కొయ్య గొడుగుతో ప్రారంభమై, 1952 నుండి బంగారు గొడుగుతో రథానికి సమర్పణ జరుగుతోంది. ఈసారి పంతులు వారసుడు శ్రీ రామనాథన్ ఆధ్వర్యంలో కల్యాణకట్ట క్షురకులు, సిబ్బంది ఘనంగా ఉత్సవాన్ని నిర్వహించారు. టిటిడి బోర్డు సభ్యుడు శాంతారామ్, రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, డిప్యూటీ ఈవో వెంకటయ్య, ఏఈవో అమరనాథ్, సూపరింటెండెంట్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రక్ ఆటో ను ఢీకొన్న బైకు పలువురికి గాయాలు




ప్రజాభూమిప్రతినిధి - నాయుడుపేటరూరల్ తిరుపతి జిల్లా నాయుడుపేట తుమ్మూరు చెక్‌పోస్ట్ వద్ద ట్రక్ ఆటో నీ బైక్ ఢీకొన్న ఘటనలో నాయుడుపేట మండలం, అయ్యప్ప రెడ్డి పాలెం, గ్రామానికి చెందిన కుంపటి .సురేష్ (32) వ్యక్తి కి కాలు విరిగి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం హాస్పిటల్ కి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 10
బుధవారం 01, అక్టోబర్ 2025

# భారత్ లో పెట్టుబడులకు అత్యుత్తమ రాష్ట్రం ఏపీ

- పెట్టుబడులను ఆకర్షించడంలో మాకు ట్రాక్ రికార్డు ఉంది
- వివిధ రంగాల్లో పెట్టుబడులకు అపారమైన అవకాశాలు
- విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సుకు పారిశ్రామిక వేత్తలు రావాలి
- సీఐఐ పార్టనర్షిప్ కర్టెన్ రైజర్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



ఢిల్లీ: భారతదేశంలో పెట్టే పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ రాష్ట్రంగా ఉంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ స్థానంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా పరిశ్రమలకు అనుమతులి స్తామని తెలిపారు. వివిధ రంగాల్లో అపారమైన అవకాశాలను అందిపుచ్చుకోవాలని సీఎం పిలుపునిచ్చారు. మంగళవారం ఢిల్లీలో జరిగిన సీఐఐ పార్టనర్షిప్ సమ్మిట్ కర్టెన్ రైజర్ కార్యక్రమానికి కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. నవంబర్ 14, 15వ తేదీల్లో విశాఖలో నిర్వహించే భాగస్వామ్య సదస్సుకు హాజరుకావాలని దేశ విదేశాలకు చెందిన పారిశ్రామిక వేత్తలను, వివిధ దేశాల రాయబారులను సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."విశాఖలో నిర్వహించే 30వ భాగస్వామ్య సదస్సుకు పారిశ్రామిక వేత్తలను, వివిధ దేశాల రాయబారులను సాదరంగా ఆహ్వానిస్తున్నాం. నవంబరు 14, 15వ తేదీల్లో సీఐఐ భాగస్వామ్య సదస్సు జరుగుతుంది. పరిశ్రమలకు అనువుగా ఉండేలా లాజిస్టిక్స్ ను అభివృద్ధి చేస్తున్నాం. రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారుల నిర్మాణం చేపడుతున్నాం. సంపద సృష్టికి పెట్టుబడులు రావాలి, సంపద సృష్టిస్తేనే పేదరికాన్ని నిర్మూలించగలం. ప్రధాని మోదీ వికసిత్ భారత్ 2047 రూపొందిస్తే.. మేం స్వర్ణాంధ్ర 2047 విజన్ రూపకల్పన చేశాం. ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దటమే స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యం. దీని కోసం 10 సూత్రాలను ఆధారంగా చేసుకుని పని చేస్తున్నాం. లాజిస్టిక్స్, డీప్ టెక్నాలజీ, ప్రాడెక్టు పర్ఫెక్షన్ లాంటి కీలకమైన లక్ష్యాలను పెట్టుకున్నాం. సమీకృత అభివృద్ధి అనేది ఇప్పుడు ఓ నినాదం... పీ4 ద్వారా సమీకృత అభివృద్ధి సాధ్యం. స్పేస్, ఎలక్ట్రానిక్స్, డ్రోన్స్, ఏరోస్పేస్ సిటీలను ఏపీలో ఏర్పాటు చేస్తున్నాం." అని సీఎం చెప్పారు.

**స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మా విధానం**

"2026 జనవరి నాటికి ఏపీ రాజధాని అమరావతిలో క్వాంటం కంప్యూటర్ పనిచేయటం ప్రారంభిస్తుంది. ఆ తదుపరి రెండేళ్లలో క్వాంటం కంప్యూటర్ పరికరాలను కూడా ఉత్పత్తి చేసే దశకు చేరుకుంటాం. 15 శాతం వృద్ధిరేటు లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ పని చేస్తోంది. పనిచేసే యువత భారత్ కు ఉన్న అతిపెద్ద వనరు. ఇదే దేశాభివృద్ధికి కీలకం. పునరుద్పాదక విద్యుత్ రంగంలో 500 గిగావాట్లను దేశంలో ఉత్పత్తి చేయాలని నిర్దేశిస్తే...అందులో ఏపీలోనే 160 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం పెట్టుకున్నాం. ఏపీలో వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు అపారమైన అవకాశాలు ఉన్నాయి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా పరిశ్రమలకు అనుమతులిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్ సులభతర వాణిజ్య విధానం అమలు చేయటంలో అగ్రస్థానంలో ఉంది. పోటీ ప్రపంచంలో పెట్టుబడులు ఆకర్షిస్తూ ఉండాలి. సంస్కరణలు ఆలస్యంగా ప్రారంభించినా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకున్నాం. ప్రస్తుతం జీఎస్టీ 2.0 సంస్కరణల ద్వారా మరింత సులభంగా వాణిజ్యం జరుగుతుంది. కోవిడ్ సమయంలో ప్రపంచానికి వ్యాక్సిన్ అందించగలిగాం. యూపీఐ పేమెంట్ విధానాన్ని సింగపూర్, ఫ్రాన్స్ లాంటి దేశాలకూ పరిచయం చేశాం. ఏపీ సోలార్, పంప్డ్ ఎనర్జీ, పవన విద్యుత్, గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేసేలా ప్రాజెక్టులు చేపట్టాం. ఈ ప్రాజెక్టుల ద్వారా దేశ పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా ఏపీని తయారు చేస్తాం. భారత కర్బన ఉద్గారాల రహిత ప్రయాణంలో కీలక భాగస్వామిగా ఏపీ ఉంటుంది." అని ముఖ్యమంత్రి వివరించారు.

**తీర ప్రాంతం మాకున్న బలం**

"తీర ప్రాంతంలో ప్రపంచ ప్రమాణాలతో పోర్టులు, పారిశ్రామిక, లాజిస్టిక్స్ కారిడార్ల నిర్మాణం చేస్తున్నాం. అడ్వాన్స్డ్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ప్రోత్సహిస్తాం, రైతులకు లబ్ది కలిగేలా బిగ్ టెక్ కంపెనీలకు ఏపీ కీలక స్థానంగా మారుతోంది. సెమీకండక్టర్లు, ఇతర ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులతో గ్లోబల్ టెక్ పవర్ హౌస్ గా భారత్ మారుతుంది. సహజ పర్యాటక ప్రాంతాలు ఏపీకి ఉన్న అతిపెద్ద వనరు, విద్య, వైద్య రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయి. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. అమెరికా తర్వాత ఇదే రెండో అతిపెద్ద కేంద్రం అవుతుంది. ఏపీలో మాన్యుఫాక్చరింగ్ పరిశ్రమలు పెద్ద ఎత్తున తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఏపీని సందర్శించిన తర్వాతే ఆ తర్వాతే పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామిక వేత్తలకు పిలుపునిస్తున్నాను. పెట్టుబడులను ఆకర్షించటంలో మాకు ట్రాక్ రికార్డు ఉంది. ఐటీ రంగంతో హైదరాబాద్ ను అభివృద్ధి చేసి అత్యుత్తమ నివాస నగరంగా మార్చాం. ప్రస్తుతం అమరావతి నగరాన్ని గ్రీన్ సిటీగా నిర్మాణం చేస్తున్నాం. అమరావతి సమీపంలో ప్రస్తుతం రోజుకు 7 లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది. కృష్ణా- గోదావరి నదులను అనుసంధానించాం. ఈ ఏడాది ఈ రెండు నదుల నుంచి 5 వేల టీఎంసీల నీరు సముద్రంలో కలిసింది. ప్రపంచంలోని అత్యధిక తలసరి ఆదాయం కలిగిన వ్యక్తులు ఆంధ్రప్రదేశ్ నుంచే ఉన్నారు. సుస్థిరమైన ప్రభుత్వాలు.. సుస్థిరమైన విధానాలు దేశంలో, రాష్ట్రంలో ఉన్నాయి." అని సీఎం చంద్రబాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజీత్ బెనర్జీ సహా వివిధ దేశాల రాయబారులు, పారిశ్రామిక వేత్తలు హాజరయ్యారు.

## శ్రీ చెంగాళమ్మ అమ్మవారికి సారె సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు



ప్రజాభూమిప్రతినిధి - సూళ్లూరుపేట

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట లో వెలసిన శ్రీచెంగాళమ్మ అమ్మవారికి శరన్నవరాత్రుల్లో భాగంగా శ్రీ దుర్గాదేవి అలంకారంలో ఉన్న శ్రీ చెంగాళమ్మ అమ్మవారికి మంగళవారం స్థానిక శాసన సభ్యురాలు నెలవల విజయశ్రీ పార్థసారథి దంపతులు సారె సమర్పించారు. మొదటగా ఆలయ సహాయక కమిషనర్ మరియు ఆలయ సిబ్బంది ఎమ్మెల్యే నెలవల విజయ శ్రీ దంపతులకు మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికి ఎమ్మెల్యే తెచ్చిన సారె ను అమ్మవారికి సమర్పించి, ధూప దాప నైవేద్యాలతో అమ్మవారికి హారతులు ఇచ్చి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఎమ్మెల్యే వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మికుల 8 గంటల పని విధానాన్ని 13 గంటలకు మారుస్తున్న కూటమి ప్రభుత్వాన్ని గద్దె దించుతాం - ఏఐటీయూసీ జిల్లా ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి




ప్రజాభూమిప్రతినిధి - సూళ్లూరుపేట

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గ ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ సూళ్లూరుపేట నియోజకవర్గం మహాసభలు ఏఐటీయూసీ కార్యాలయం నందు జరిగాయి. ఏఐటియుసి జిల్లా ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఏఐటియుసి సంస్థకు 105 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ఉందని, భారత ప్రధాని నరేంద్ర మోడీ కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, కార్మికులకు 8 గంటల పని విధానాన్ని13 గంటలకు మారుస్తున్న కార్మిక చట్టాల రద్దు చేయాలని, రాష్ట్రంలో ఇది మంచి ప్రభుత్వం కాదని ముంచే ప్రభుత్వమని, రాష్ట్రంలో 13 లక్షల మంది ఆటో కార్మికుల ఉంటే 2 లక్షల మందికి మాత్రమే వాహన మిత్ర ప్రకటించడం విడ్డూరంగా ఉందని తెలిపారు. ప్రతి కుటుంబానికి నెలకు కనీసం 24000/- ఉంటేనే జీవనం సాగించగలరని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పాఠశాలలో పనిచేసే కార్మికులకు, స్వచ్ఛభారత్ కార్మికులకు జీతాలు పెంచి ఇవ్వాలని, కార్మిక చట్టాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనదేనని, కార్మిక వ్యతిరేక చట్టాల పరిష్కారానికి ఏఐటియుసి కార్మిక సంఘం పోరాటాలకు, ఉద్యమాలకు, వెనకాడబోమని హెచ్చరించారు.

## మంగళవారం సాయంత్రానికి 40 లక్షల ఆదాయం



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: దసరా ఉత్సవాలలో తొమ్మిదవ రోజు మంగళవారం సాయంత్రం 5 గం. సమయానికి పలు రకాల సేవల రూపేణా రూ. 40లక్షల 12వేల 917 రూపాయల ఆదాయం వచ్చిందని దుర్గ గుడి ఈవో శీనా నాయక్ ఒక ప్రకటన లో తెలిపారు. 15 రూపాయల లడ్డులు 13,390 విక్రయించగా రెండు లక్షల ఎనిమిది వందల యాభై రూపాయలు , వందరూపాయల లడ్డు బాక్స్ లు 35,192 విక్రయించగా రూ.35,19,200 ఆదాయం వచ్చిందని



తెలిపారు. ఇవి కాకుండా పరోక్షంగా జరిగిన ప్రత్యేక కుంకుమార్చనల ద్వారా ముప్పై మూడు వేలు, ప్రత్యేక పరోక్ష చండిహోమం ద్వారా 20 వేలు, అదేవిధంగా ప్రత్యేక ఖడ్గమాలార్చన ద్వారా 25,580 రూపాయలు ఫోటో- క్యాలెండర్ల విక్రయం ద్వారా 4,890 రూపాయలు, కేశఖండన ద్వారా రూ.2,03,640 ఇతరత్రా 5,757 రూపాయల ఆదాయం వచ్చిందని తెలిపారు. సాయంత్రం 5 గంటల సమయానికి 98,418 మంది భక్తులు అమ్మ వారిని దర్శించుకున్నట్లు చెప్పారు.చిన్నారులు తప్పిపోకుండా 3,977 ట్యాగ్ లు చిన్నపిల్లలకు వేశామన్నారు. 28,681 మందికి అన్న ప్రసాద వితరణ చేసినట్లు తెలిపారు.

## శ్రీవారి సేవకుల అపూర్వ సేవలతో

## గరుడ సేవ ఘనవిజయం - టీటీడీ సీపీఆర్వో డా. టి. రవి

ప్రజాభూమి ప్రతినిధి - తిరుమల :

శ్రీవారి సేవకుల అపూర్వమైన సేవలు గరుడసేవను విజయవంతం చేశాయని తిరుమల తిరుపతి దేవస్థాన మండలి (టీటీడీ) చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ డాక్టర్ టి. రవి తెలిపారు. తిరుమల రామ్ భగీచ-2లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌లో మంగళవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ సంవత్సరం వార్షిక బ్రహ్మోత్సవాల్లో 3,500 మంది శ్రీవారి సేవకులు, 400 మంది పరాకమణి సేవకులు, 100 మంది గ్రూప్ సూపర్వైజర్లు ఆన్లైన్‌లో బుకింగ్ చేసుకుని శ్రీవారి సేవకు విచ్చేసారని డాక్టర్ టి. రవి తెలిపారు. గరుడసేవ రోజున నాలుగు ప్రధాన వీధుల్లో సుమారు 2,000 మంది సేవకులను ప్రత్యేకంగా నియమించామని ఆయన చెప్పారు. వీరిలో 800 మంది అన్నప్రసాదం, 700 మంది హెల్త్ డిపార్ట్‌మెంట్, 200 మంది హోల్డింగ్ పాయింట్లు, 300 మంది విజిలెన్స్ - పోలీస్ విభాగాల్లో సేవలందించారని వివరించారు ఈసారి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీవారి సేవకులతో చైన్ లింక్‌లను ఏర్పాటు చేసి, గ్యాలరీ చివరిలో ఉన్న భక్తుడి వరకు అన్నప్రసాదం, పానీయాలు, త్రాగునీరు అందేలా చర్యలు చేపట్టారు. అంతేకాక, 100 మందికి పైగా గ్రూప్ సూపర్వైజర్లలో కొందరు రిటైర్డ్ గెజిటెడ్ అధికారులు కూడా ఉన్నారని, వారు విశేషమైన సేవలు అందించారని సిపిఆర్వో తెలిపారు. సెప్టెంబర్ 28న ఉదయం 4 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు దాదాపు 20 గంటలపాటు శ్రమించి సేవకులు అపూర్వమైన సేవలను అందించారని, వారి సేవలను భక్తులు మాత్రమే కాకుండా టీటీడీ





విభాగాలు కూడా అభినందించాయని ఆయన పేర్కొన్నారు. ఈ విజయానికి సేవా సదన్ సిబ్బంది చేసిన సమగ్ర ప్రణాళిక, సమిష్టి కృషే కారణమని ఆయన అభినందించారు సమావేశంలో టీటీడీ పిఆర్వో (ఎఫ్ఏసీ) కుమారి పి.నీలిమ కూడా పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వరి అలంకరణలోఊరేగిన శ్రీ మూలాస్థాన ఎల్లమ్మ..!

ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి:



చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ తల్లి దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం అమ్మవారిని శ్రీ రాజ రాజేశ్వరి దేవి అలంకరణ నిర్వహించి చంద్రగిరి పురవీధులలో ఊరేగించారు.ఉత్సవాల్లో భాగంగా శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయంలో ఉదయం అమ్మవారికి సుగంధ ద్రవ్యాలతో అభిషేకము గావించి,పట్టు వస్త్రములు కట్టి,బంగారు ఆభరణములు, సువాసనలు గోలిపేపుష్పాలతో అలంకరించి,ధూప, దీప, కర్పూర, నైవేద్య హారతులు ఇచ్చి ,భక్తులకు దర్శన ఏర్పాట్లు చేశారు.అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.సాయంత్రం అమ్మవారిని వాహన మండపానికి తీసుకువచ్చి శ్రీ రాజ రాజేశ్వరి దేవిఅలంకరణ గావించి,సింహ వాహనంపై అధిష్టింపజేసి,చంద్రగిరి పురవీధులలో బ్యాండ్ మేళాలు, మంగళ వాయిద్యాలు నడుమ



అంగరంగ వైభవంగా ఊరేగించారు. ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగా వ్యవహరించిన పసుపుల దేవరాజులు,పార్లపల్లి వంశస్తులు, చిన్న కాలప్ప గారి రేవతి ప్రకాశ్ రెడ్డి,నాగాతం సంగీత సుమన్ కుమార్, బొబ్బు పురుషోత్తమ నాయుడు వ్యవహరించిరి.వీరికి ఆలయ ఈవో కె.మమత,ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి తీర్థప్రసాదాలు ఇచ్చి సత్కరించరి.ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు ఎం. గోపీనాథ్,ఎం. యోగానందం,ఎం. గోపాల్ రెడ్డి,ఆర్. వెంకట ముని,యు.భారతి,డి. ముని రత్నమ్మ,కే. దుర్గ,పి. పాపమ్మ ,జి .దేవి,బి.వి. స్వప్న, పి. పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల హాస్టల్ ఘటనపై పోలీసు ప్రకటన

ప్రజాభూమిప్రతినిధి - తిరుపతి



సోషల్ మీడియాలో ఇటీవల ఒక వీడియో వైరల్ అవుతుంది. ఇందులో సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల హాస్టల్‌లో ఆరుగురు సీనియర్ విద్యార్థులు ఒక జూనియర్ విద్యార్థిపై దాడి చేసిన ఘటనగా ప్రచారం జరుగుతోంది. వాస్తవం ఏమిటంటే 20.09.2025న హాస్టల్ ప్రాంగణంలో ఒక విద్యార్థిని విషయంలో విద్యార్థుల మధ్య వివాదం చెలరేగి దాడి జరిగింది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే పోలీసులు తక్షణ చర్యలు చేపట్టి, ఘటనలో పాల్గొన్న విద్యార్థులను గుర్తించి నారాయణవనం పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నం. 84/2025 కింద కేసు నమోదు చేశారు. ఈ ఘటనలో పాల్గొన్నవారు ఆరుగురు పాలిటెక్నిక్ విద్యార్థులు (అందరూ మైనర్లు)గా గుర్తించబడి, వారిపై చట్టపరమైన చర్యలు ప్రారంభించబడ్డాయి. అంతేకాక, సంబంధిత విద్యార్థులను కళాశాల యాజమాన్యం సస్పెండ్ చేసింది. ప్రస్తుతం కేసుపై పోలీసులు విస్తృత దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పోలీసుల సూచనలు హాస్టల్ లేదా కళాశాలలో ఎలాంటి వేదింపులు, ర్యాగింగ్ లేదా హింసాత్మక సంఘటనలు జరిగినా వెంటనే వార్డెన్, కళాశాల యాజమాన్యం లేదా సమీప పోలీసులకు సమాచారం ఇవ్వాలి.

తల్లిదండ్రులు పిల్లలతో తరచూ మాట్లాడి వారి హాస్టల్ పరిస్థితులు తెలుసుకోవాలి. అనుమానాస్పద పరిస్థితులు గమనించినప్పుడు వెంటనే కళాశాల లేదా పోలీసులను సంప్రదించాలి. కళాశాల యాజమాన్యం హాస్టల్‌లో మరియు కళాశాల ప్రాంగణంలో పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలి. ర్యాగింగ్ నిరోధక కమిటీని చురుకుగా ఉంచి, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. అవసరమైన చోట సీసీటీవీ కెమెరాలు, సెక్యూరిటీ సిబ్బంది ద్వారా నిరంతర నిఘా ఉంచాలి. ర్యాగింగ్‌పై ఏ సమాచారం ఉన్నా వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలి. ఎమర్జెన్సీ కాంటాక్టులు ర్యాగింగ్ లేదా విద్యార్థులపై హింసకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే 112 లేదా 8099999977 (తిరుపతి కమాండర్ కంట్రోల్ నెంబర్) కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. తిరుపతి జిల్లా పోలీసులు విద్యార్థుల రక్షణ, భద్రత కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నారు అని తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఈ సందర్భంగా తెలియజేశారు.

## జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు - కలెక్టర్ కీర్తి చేకూరి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మంగళ వారం ఒక ప్రకటనలో దసరా పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియ చేశారు..స్వచ్ఛత హి సేవా, స్వచ్ఛ ఆంధ్రా - స్వర్ణ ఆంధ్రా కార్యక్రమాల స్ఫూర్తితో, సంకల్ప దీక్షతో విజయ దశమి, మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా మన ఇంటి నుంచి అన్ని ప్రదేశాలలో స్వచ్ఛత పాటిస్తూ, సామాజిక సేవ ద్వారా విజయం సాధించడానికి ప్రతి ఒక్కరు సంకల్పం తీసుకోవాలని, జిల్లా ను సా సా కార్యక్రమం లో అగ్రభాగాన నిలుపుదామని కోరారు. జిల్లా ప్రజలందరికీ , వారి కుటుంబ సభ్యులకు సుఖ సంతోషాలు, ఆరోగ్యం మరియు సమృద్ధి కలగాలని,అన్నింటా విజయాలు చేకూరాలని కలెక్టర్ కీర్తి చేకూరి ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## జిల్లా ఫుడ్ సేఫ్టీ సలహా మండలి సభ్యులుగా సురేష్ కుమార్

ప్రజాభూమి, అనంతపురము/శ్రీ సత్య సాయి జిల్లా

శ్రీ సత్యసాయి జిల్లా ఫుడ్ సేఫ్టీ సలహా మండలి సభ్యులుగా జి.సురేష్ కుమార్ నియామక పత్రం జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి రామచంద్ర నుంచి అందుకున్నట్టు తెలియజేశారు. జిల్లా ఫుడ్ సేఫ్టీ సలహా మండలి చైర్మన్ గా జిల్లా కలెక్టర్, సెక్రటరీగా డిఎం అండ్ హెచ్ ఓ, సెక్రటరీగా ఫుడ్ సేఫ్టీ అధికారి, సలహా మండలి సభ్యులుగా జిల్లా ఎస్పీ, జిల్లా పౌరసర శాఖ అధికారి, వినియోగదారుల సంఘాల నుంచి ఇద్దరు చొప్పున సభ్యులుగా కొనసాగుతారని తెలిపారు. జిల్లా వినియోగదారుల సంఘాల నుంచి జి.సురేష్ కుమార్ (పుట్టపర్తి) రామిరెడ్డి (కదిరి) ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా కల్తీ విక్రయిస్తున్న వారిపై ప్రత్యేకంగా ఉంచి శ్రీ సత్యసాయి జిల్లా ప్రజలకు కల్తీ లేని ఆహారము అంది ఎందుకు కృషి చేస్తామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా టెస్టింగ్ సాల్ట్ విచ్చలవిడిగా అమ్ముతున్నారని, దీనివల్ల ప్రజలు చిన్న పిల్లలు వివిధ రకాల జబ్బులకు లోన్ అవుతారని అందుకోసం దీనిని నివారించడానికి రానున్న సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకువెళ్లి జిల్లా వ్యాప్తంగా టెస్టింగ్ సాల్ట్ లేకుండా చేయడానికి కృషి చేస్తామని తెలియజేశారు.

## వేలేరుపాడు లో ఘనంగా శరన్నవరాత్రి మహోత్సవాలు

### ఆటపాటలతో అలరించిన బతుకమ్మ వేడుకలు

ప్రజాభూమి, వేలేరుపాడు

వేలేరుపాడు మండలంలోని పలు గ్రామాలలో దేవీ నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇదే సందర్భంగా బతకమ్మ వేడుకలు గ్రామ గ్రామాన ఆటపాటలతో అలరించుతున్నాయి. ఈ కార్యక్రమాలకి ఆయా గ్రామాల్లోని భక్తజనులు అనునిత్యం తంగేడు పువ్వులు పత్రి వంటివి నూతనంగా బతకములకు ఏర్పాటు చేస్తూ అదే ప్రాంగణంలో దీపాలంకరణతో ఆటపాటలు ప్రదర్శిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలలోని మహిళలు యువకులు చిన్నారులు నృత్యాలు కనువిందుగా అలరించుచున్నాయి. ఈ కార్యక్రమాలను తిలకించేందుకు గ్రామస్తులంతా బతుకమ్మ సంబరాల్లో పాల్గొనడం జరుగుతుంది. ముఖ్యంగా భూదేవిపేటలోని చాముండేశ్వరి ఆలయంలో దుర్గాష్టమని పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పసుపు కొమ్ములతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు భక్తజనులు విరివిగా పాల్గొని పునీతులయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు అందరికీ ఆలయ కమిటీ సభ్యులైన భూమా శ్రీధర్ దుర్గా దంపతులు పలహారాలను పంపిణీ చేశారు.

## దుర్గాదేవిగా దర్శనమిచ్చిన అమ్మవార్లు

ప్రజాభూమి ప్రతినిధి పాలకొల్లు,

దసరా మహోత్సవాల్లో భాగంగా అమ్మవార్లు మంగళవారం దుర్గాదేవిగా దర్శనం ఇచ్చారు.శ్రీ క్షీ రా రామలింగేశ్వర దేవస్థానంలో పార్వతి అమ్మవారిని దుర్గాదేవిగా అలంకరించారు. అదే విధంగా పాలకొల్లు శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో వాసవి మాతను నవదుర్గాలుగా అలంకరణ చేశారు. దర్గా దేవిగా అలంకరించబడిన అమ్మవారి లను అధిక సంఖ్యలో భక్తులు సందర్శించి, పూజలు నిర్వహించారు.

## భవానీ భక్తులకు మరింత పెద్ద పీట

- రెండు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు
- ఏ ఒక్కరికీ ఇబ్బంది లేకుండా సౌకర్యాలు
- ఆధ్యాత్మిక చింతనతో అమ్మ దర్శన భాగ్యం లభించేలా చర్యలు
- సరిహద్దు జిల్లాల కలెక్టర్ల సహకారంతోనూ భక్తులకు ఏర్పాట్లు
- సాంకేతికత సహకారంతో నిరంతర పర్యవేక్షణ
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ

శరన్నవరాత్రుల దసరా మహోత్సవాల సందర్భంగా తొలి రోజు నుంచి సామాన్య భక్తులకు పెద్ద పీట వేస్తూ వచ్చిన రాష్ట్ర ప్రభుత్వ అధికార యంత్రాంగం ఇప్పుడు మరో అడుగు ముందుకేస్తూ భవాని మాల భక్తులకు మరింత పెద్దపేట వేసేలా రెండు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. ఏ ఒక్క భక్తునికీ ఇబ్బంది అనే మాట రాకుండా ఎప్పటికప్పుడు కొత్త ప్రణాళికలతో చేస్తున్న ఏర్పాట్లలో భాగంగా తాజా ఏర్పాట్లు తీసుకున్నట్లు పేర్కొన్నారు. పటిష్ట కార్యాచరణతో తీసుకున్న ముందస్తు జాగ్రత్తలు, ఏర్పాట్లు మంచి ఫలితాలు ఇచ్చిన నేపథ్యంలో తాజా కార్యాచరణ కూడా విజయమంతమయ్యేలా అధికారులకు దిశానిర్దేశం చేసినట్లు వెల్లడించారు. గుంటూరు, కృష్ణా జిల్లాల కలెక్టర్లతోనూ మాట్లాడామని.. భవాని భక్తులకు సరిహద్దుల వద్ద టెంట్లు వంటి ఏర్పాటు చేయడంతో పాటు స్వచ్ఛమైన తాగునీరు, పాలు, మజ్జిగ, బిస్కెట్లు వంటివి కూడా అందుబాటులో ఉంచాలని కోరినట్లు తెలిపారు. ప్రస్తుతం కొండపైన, క్యూలైన్లలో, కొండ కింద.. అదే విధంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఎక్కడెక్కడ ఎంతమంది భక్తుల కదలికలు ఉన్నాయో నిరంతరం పర్యవేక్షిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సాంకేతికత సహాయంతో ముందడుగు వేస్తున్నామని తెలిపారు. పెద్ద ఎత్తున భవానీ భక్తులు తరలిరానున్న నేపథ్యంలో అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేశామని, భక్తులు కూడా అధికారుల సూచనలు పాటించాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు

## వ్యవసాయ కార్మిక సంఘం ఏలూరు జిల్లా 32వ మహాసభలను జయప్రదం చేయండి

ప్రజా భూమి టీ. నర్సాపురం

జిల్లా అభివృద్ధి వ్యవసాయరంగాభివృద్ధితో ముడిపడి ఉందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ అన్నారు మంగళవారం టీ నర్సాపురం మండలం ప్రజాసంఘాల కార్యాలయంలో బుద్ధుల గంగాభవాని అధ్యక్షతన వ్యవసాయ కార్మిక సంఘం మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రామకృష్ణ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో రైతులతోపాటు వ్యవసాయ కార్మికులు జోడెడ్లులాంటి వారని అన్నారు. వ్యవసాయ కార్మికులు వ్యవసాయ రంగంలో సంపద సృష్టించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని తెలిపారు. రైతులు, వ్యవసాయ కార్మికుల శ్రమవల్లే సామాన్యుని నుండి దేశప్రధాని వరకూ ఐదువేళ్ళు నోట్లోకి వెళ్తున్నాయని గుర్తు చేశారు. వారి సమస్యలపై నిరంతరం పనిచేసే సంఘం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 32వ మహాసభలు అక్టోబర్ 27, 28, 29 తేదీల్లో టి.నర్సాపురంలో జరగనున్నాయని తెలిపారు. ఈ మహాసభలకు జిల్లా వ్యాప్తంగా 300 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని, రాష్ట్ర జాతీయ నాయకులు ఈ మహాసభలో ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారని తెలిపారు. మండలం రైతాంగ పోరాటాలు, భూమి, కూలి పోరాటాలకు నిలయమైందన్నారు. కాబట్టి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలో మొట్టమొదటిసారి టీ నర్సాపురంలో నిర్వహించడం ఇక్కడ ఉద్యమాలు పోవటాలకు మంచి ఉత్సాహం అందిస్తాయని తెలిపారు. భూ సమస్యపై వివిధ రూపాల్లో అనేక సమరశీల పోరాటాలు నిర్వహించడంతోపాటు ప్రభుత్వానికి చెందిన ఎర్రకాలువ మిగులు భూములు, మంగళ మెట్ట, అల్లూరి సీతారామరాజు నగర్ ఇండ్లస్థలాల సమస్యలపై, అసైన్డ్, సీలింగ్, గయాళ భూములపై వ్యవసాయ కార్మిక సంఘం నిరంతరం పోరాడుతున్నదన్నారు. ఏజెన్సీలో ఎల్.టి.ఆర్., పోడు భూములు, పోలవరం నిర్వాసితుల సమస్యలపై, ఉపాధి హామీ చట్టం అమలుకు కృషి చేస్తుందని తెలిపారు. కులవివక్ష వ్యతిరేకంగా, సామాజిక న్యాయం కోసం ఆందోళన, పోరాటాలు నిర్వహించడంలో ముందు పెట్టిన ఉందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా 32వ మహాసభలు టి.నరసాపురంలో అక్టోబర్ 27, 28, 29 తేదీల్లో జరుగుతున్నాయని అన్నారు ఈ మహాసభలకు టీ నర్సాపురం మండలం లో ఉన్న రైతాంగం కార్మికులు ఉద్యోగులు ఉపాధ్యాయులు వ్యాపారవేత్తలు అభ్యుదయవాదులు సాతివేత్తలు విద్యావేత్తలు అన్ని రకాలుగా సహకరించాలని కోరారు ఈ మహాసభ జయప్రదానికి ప్రతి ఒక్కరూ చేయొద్దున అందించాలని విజ్ఞప్తి చేశారు .

## లక్షలాది భక్తులకు అలుపెరగని సేవలు

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

విజయవాడ ఇంద్రకీలాద్రి దసరా నవరాత్రులలో అమ్మవారి దర్శనానికి మన రాష్ట్రం నుంచే కాక దేశంలోని సుదూర ప్రాంతాల నుంచి తరలివస్తున్న భక్తులకు అవసరమైన సేవలందించడానికి దేవస్థానం, జిల్లా యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థలతో కలిసి పలు ఏర్పాట్లు చేశాయి. చిన్నారులకు వేడి పాలు, బిస్కెట్లు అందిస్తున్నారు. రద్దీగా ఉండే క్యూలైన్లలో ప్రతి ఒక్కరికి అందేలా విశేష కృషి చేస్తున్నారు. మొదటి ఎనిమిది రోజులలో 1,75,000 బిస్కెట్ ప్యాకెట్లను, మూడు లక్షల అరవై వేల మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. 6,600 లీటర్ల పాలను 70 వేల కప్పుల ద్వారా భక్తులకు అందించారు. భక్తులకు 8 రోజులలో 35 లక్షల మంచినీటి సీసాలు పంపిణీ చేశారు. వృద్ధులు, దివ్యాంగులకు దర్శనంలో ఇబ్బందులు కలగకుండా బ్యాటరీ కార్లు, చక్రాల కుర్చీలు ఏర్పాటు చేశారు. అధికార యంత్రాంగం తో పాటు వందలాదిమంది సేవకులు స్వచ్ఛందంగా రేయింబవళ్లు భక్తులకు సేవలందిస్తున్నారు. జిల్లా కలెక్టర్ చైర్మన్ గా ఉండే రెడ్ క్రాస్ సంస్థ రోజుకు మూడు షిఫ్టుల్లో వృద్ధులకు, దివ్యాంగులకు సేవలందిస్తోంది. అటు పోలీసు యంత్రాంగం "సేవాదళ్" పేరిట ఒక బృందాన్ని ఏర్పాటు చేసి భక్తులకు సాయపడుతోంది. హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ భక్తులకు పాలు అందించడంలో చురుకైన పాత్ర పోషిస్తోంది. లిటిల్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థకు చెందిన "శక్తి సేవ" వాలంటీర్లు దేవాలయంలోని వివిధ విభాగాలలో సేవలందిస్తున్నారు. నగరపాలక సంస్థ కు చెందిన 1490 మంది పారిశుధ్య కార్మికులు వివిధ ప్రాంతాలలో సేవలందిస్తున్నారు. దేవాలయ ప్రాంగణంలోని మరుగుదొడ్ల ను పరిశుభ్రంగా ఉంచుతూ భక్తుల మన్ననలు పొందుతున్నారు. రేయింబవళ్లు అలుపెరగకుండా అందిస్తున్న సేవలపై భక్తులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## పటిష్టమైన బంధోబస్త్ నేపధ్యంలో క్యూ లైన్స్ లను స్వయంగా పరిశీలించిన నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు,జిల్లా కలెక్టర్ లక్ష్మి శా



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని అమ్మవారి ధర్శనంలో సామాన్య భక్తులకే పెద్దపీట వేయడమే లక్ష్యంగా చేసుకుని నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు , జిల్లా కలెక్టర్ లక్ష్మి శా ఐ అన్ని శాఖలను సమన్వయం చేసుకుని ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకుని పటిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లను చేయడం జరిగింది. మూలా నక్షత్రం సందర్భంగా మరో 1400 మంది సిబ్బందితో 200 రోప్ పార్టీలను ఏర్పాటు చేసి భక్తులలో ఎక్కడా తొక్కిసలాట జరుగకుండా ప్రశాంత వాతావరణంలో అమ్మవారి ధర్శనం అయ్యేవిధంగా బందోబస్త్ ను ముందు రోజు అర్ధ రాత్రి నుండి స్వయంగా పర్యవేక్షించడం జరిగింది. దసరా మహోత్సవాల నేపధ్యంలో మిగిలిన రోజులలో భవానీలు అధిక సంఖ్యలో అమ్మవారి ధర్శనం నిమిత్తం వస్తారన్న అంచనా మేర నగర పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు , జిల్లా కలెక్టర్ లక్ష్మి శా ఐ. ఇతర పోలీసు అధికారులతో కలిసి బస్ స్టాండ్, మున్సిపల్ కార్యలయం, సీతమ్మ వారిపాధాలు, వినాయక టెంపుల్ పరిసర ప్రాంతాలలోని హెూల్డింగ్ ఏరియా లను, క్యూ లైన్స్ లను నడుచుకుంటూ పరిశీలించి అదికారులకు తగు సూచనలు అంధించారు.నదీ ప్రవాహం ఎక్కువగా ఉన్నందున భక్తులు ఎవ్వరూ నదిలోనికి వెళ్లకుండా కేవలం జల్లు స్థానాలు వినియోగించే విధంగా బంధోబస్త్ ఏర్పాటు చేయాలని సూచనలు చేశారు. కేశఖండన శాల పరిసర ప్రాంతాలలో రద్దీ లేకుండా ఎప్పటికప్పుడు పంపించే విధంగా సిబ్బంది తగు సూచనలు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. హెూల్డింగ్ ఏరియాలలో భక్తులకు ఏర్పాటు చేసిన అన్నీ వసతులు అందుతున్నాయ లేదా ఏమైనా ఇబ్బందులు పడుతున్నారా అనే విషయాన్ని గమనించి వెంటనే సంబందిత అదికారులతో సమన్వయం చేసుకుని చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు,, జిల్లా కలెక్టర్ లక్ష్మి శా మున్సిపల్ కమిషనర్ ధ్యాన్ చంద్ , డి.సి.పి.లు కె.తిరుమలేశ్వర రెడ్డి ఐ.పి.ఎస్.గారు, శ ఎస్.వి.డి.ప్రసాద్ ఏ.డి.సి.పి. శ జి రామ కృష్ణ , సౌత్ ఏ.సి.పి. పవన్ కుమార్, రామచంద్ర రావు , ఇతర శాఖల అదికారులు, ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## సౌదీ నుంచి నిజాంను వారం రోజుల్లో అనంతకు తీసుకొస్తాం

**- అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ భరోసా**
**- నగరంలోని ఆజాద్ నగర్ లోని నిజాం ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు పరామర్శ**
**- వీడియో కాల్ ద్వారా నిజాంకు ఎమ్మెల్యే దగ్గుపాటి, మంత్రి నారా లోకేష్ కార్యాలయం సిబ్బంది పరామర్శ**
**- నిజాం కుటుంబానికి సీఎంఆర్ఎఫ్, సొంత ఇల్లు ఇస్తామన్న ఎమ్మెల్యే దగ్గుపాటి**

ప్రజాభూమి, అనంతపురము

ఉపాధి కోసం సౌదీ దేశానికి వెళ్లి అక్కడ చిక్కుకున్న అనంతపురం కు చెందిన నిజాంను వారం రోజుల్లో స్వస్థలానికి చేరుస్తామని అనంతపురము అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. నగరంలోని ఆజాద్ నగర్ కు చెందిన నిజాం రెండు నెలల క్రితం ఉపాధి కోసం సౌదీ దేశానికి వెళ్లారు. అక్కడ ఓ ఇంట్లో డ్రైవర్ గా చేరిన తర్వాత వేధింపులు మొదలయ్యాయి. ఓనర్లు నిత్యం దాడి చేస్తూ చిత్రహింసలకు గురి చేశారు. చివరకు అతన్ని బయటికి నెట్టివేయడంతో సౌదీలో కనీసం తినేందుకు తిండి కూడా లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అక్కడి ఒక మసీదులో తలదాచుకుంటున్నాడు. చివరకు ఒక వీడియో సందేశం ద్వారా రోదిస్తూ తన ఆవేదనను, కష్టాలను వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు చేతులు జోడించి విజ్ఞప్తి చేస్తూ తనను రక్షించాలని వేడుకున్నారు. ఈ వీడియో వైరల్ గా మారడంతో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వెంటనే స్పందించారు. నగరంలోని ఆజాద్ నగర్ లో ఉన్న నిజాం ఇంటికి టిడిపి నాయకులతో కలసి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నిజాం సతీమణి రేష్మ కు ధైర్యం చెప్పారు. వెంటనే తన స్నేహితుల ద్వారా సౌదీలోని జెడ్డాలో ఉన్న నిజాంను కలిసేలా చేశారు. అనంతరం వారి ద్వారా ఆంధ్రప్రదేశ్ తెలుగు అసోసియేషన్ వారికి నిజాంను అప్పజెప్పారు. జెడ్డా నుంచి సౌదీ రాజధాని రియాద్ కు నిజాంను తీసుకొచ్చారు. అక్కడ నుంచి అనంతపురం తీసుకొచ్చేందుకు అవసరమైన అన్ని అంశాలు అధికారులతో మాట్లాడారు. అయితే నిజాం ఎందుకు సౌదీకి వెళ్లారన్నా అంశాలను ఎమ్మెల్యే దగ్గుపాటి ఆరా తీశారు. గతంలో పదేళ్లపాటు సౌదీలో డ్రైవర్ గా పని చేసేవారని, తిరిగి అనంతపురం వచ్చి ఇక్కడే ఉన్నారని తెలిపింది. ఇటీవల తమ కుమారుడికి కిడ్నీ ఆపరేషన్ చేయడం వలన 12 లక్షల రూపాయలు అప్పులు అయ్యాయన్నారు. వీటిని తీర్చేందుకు మళ్లీ రెండు నెలల క్రితం ఆయన సౌదీకి వెళ్లినట్లు వివరించారు. నిజాం ఇబ్బందుల గురించి తెలిసిన వెంటనే మంత్రి నారా లోకేష్ ఢిల్లీలో బిజీగా ఉన్నప్పటికీ తన కార్యాలయ సిబ్బందిని తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. ఇప్పటికే నారా లోకేష్ కార్యాలయ సిబ్బంది కూడా నిజాంతో మాట్లాడారని ఎమ్మెల్యే తెలిపారు. కచ్చితంగా అతన్ని వారం రోజుల్లోపు అనంతపురం తీసుకొస్తామని వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గౌస్ మోద్దీన్, రాయల్ మధు, సరిపుటి రమణ, సుధాకర్ యాదవ్, నారాయణస్వామి యాదవ్, బొమ్మినేని శివ, తాజుద్దీన్,జనబలం బాబా, ఫిరోజ్ అహ్మద్, చేపల హరి, ఇస్మాయిల్, పూల భాష, ఓంకార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీకి ఎయిర్‌బస్ పెట్టుబడి: చరిత్ర సృష్టిస్తున్న లోకేష్ భేటీ!

### 25 వేల కోట్ల భారీ పెట్టుబడికి మార్గం సుగమం? - పండగ పూట రాష్ట్ర ప్రజలకు పండగ చేయడానికి ఢిల్లీలో..!



న్యూఢిల్లీ: ప్రపంచ విమానయాన రంగంలో అగ్రగామి సంస్థ అయిన ఎయిర్‌బస్ (%గూఅతీ-ఎబం%) ఆంధ్రప్రదేశ్‌లో తయారీ యూనిట్ ఏర్పాటుపై ఆసక్తి చూపడం రాష్ట్ర ఆర్థిక చరిత్రలో ఓ మైలురాయిగా నిలవనుంది. ఐటీ, విద్యుత్ శాఖా మంత్రి నారా లోకేష్ న్యూఢిల్లీలో ఏకంగా ఎయిర్‌బస్ పూర్తిస్థాయి బోర్డుతో అత్యున్నత స్థాయి భేటీ నిర్వహించడం ఈ ప్రతిపాదన ఎంత పెద్దదో స్పష్టం చేస్తోంది.మంత్రి లోకేష్ స్వయంగా ఈ ఏరోస్పేస్ దిగ్గజంతో సంప్రదింపులు జరపడం ద్వారా, ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ ఏరోస్పేస్ పటంలో నిలబెట్టాలనే ప్రభుత్వ సంకల్పం తెలుస్తోంది. ఈ పెట్టుబడి పరిమాణం, ఇతర దేశాల్లోని ఎయిర్‌బస్ ప్రాజెక్టుల అంచనాల ప్రకారం, ?15,000 కోట్ల నుంచి 25,000 కోట్ల వరకు ఉండే అవకాశం ఉంది.ఇది రాష్ట్ర చరిత్రలోనే ఒకేసారి వచ్చిన అతిపెద్ద పారిశ్రామిక పెట్టుబడులలో ఒకటిగా నిలుస్తుంది.ప్రధాన యూనిట్‌తో పాటు క్లస్టర్: కేవలం అసెంబ్లీ యూనిట్ మాత్రమే కాకుండా, దీనికి అవసరమైన విడిభాగాలను సరఫరా చేసే టైర్-1, టైర్-2 సరఫరాదారుల క్లస్టర్ను కూడా ఏపీలో ఏర్పాటు చేయాలని లోకేష్ ఎయిర్‌బస్‌ను కోరారు. ఇది రాష్ట్రంలోని (సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల) రంగానికి వరం.

ఏపీ ఏరోస్పేస్ హబ్ లక్ష్యం: ఈ యూనిట్ ఏర్పాటు ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను "ఎగుమతి ఆధారిత ఏరోస్పేస్ తయారీ హబ్‌గా" తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

ఆర్థిక వ్యవస్థపై ప్రభావం ఎలా ఉంటుంది?

ఎయిర్‌బస్ వంటి సంస్థ పెట్టుబడి పెడితే, దాని ప్రభావం రాష్ట్రంలోని ప్రతి రంగంపై ఉంటుంది. ఈ ప్రభావం భారీగా ఉండనుంది:

1. యువతకు లక్షల్లో ఉద్యోగాలు

ఏరోస్పేస్ రంగం అత్యధిక నైపుణ్యం అవసరమయ్యే రంగం కాబట్టి, ఈ పెట్టుబడి అత్యధిక వేతనాలతో కూడిన ఉద్యోగాలను సృష్టిస్తుంది.

2. జి.డి.పి.కి భారీ చేయూత

యూనిట్ పూర్తిగా కార్యకలాపాలు ప్రారంభించిన తర్వాత, ఏటా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు దాని సహకారం అపారం.

వార్షిక ఆర్థిక ప్రభావం: ఏరోస్పేస్ రంగం యొక్క గుణక ప్రభావం ద్వారా, మొత్తం ఆర్థిక కార్యకలాపాలు ఏటా 22,000 కోట్ల నుంచి 35,000 కోట్ల వరకు పెరగవచ్చని అంచనా.

పన్ను ఆదాయం: రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు ఏటా 2,000 కోట్ల నుంచి 3,500 కోట్ల వరకు పన్నుల రూపంలో ఆదాయంసమకూరే అవకాశం ఉంది.

3. అత్యాధునిక సాంకేతికత బదిలీ

ఎయిర్‌బస్ రాకతో, విమానాల తయారీలో ఉపయోగించే ప్రపంచస్థాయి సాంకేతికత రాష్ట్రానికి అందుబాటులోకి వస్తుంది.

నైపుణ్య అభివృద్ధి: రాష్ట్రంలోని ఇంజనీరింగ్, ఐటీఐ కళాశాలలతో కలిసి శిక్షణా సంస్థలు ఏర్పాటవుతాయి. ఇది వేలాది మంది ఇంజనీర్లు, టెక్నీషియన్లకు శిక్షణనిచ్చి, ఆంధ్రప్రదేశ్‌ను ఏరోస్పేస్ నైపుణ్య కేంద్రంగా మారుస్తుంది.

అంతర్జాతీయ గుర్తింపు: ఏపీ ఏరోస్పేస్ పాలసీని, సింగిల్ విండో అనుమతుల విధానాన్ని లోకేష్ వివరించారు. చంద్రబాబు నాయుడు గారి "ట్రాక్ రికార్డ్" మరియు వేగవంతమైన అనుమతులపై దృష్టి పెట్టడం ద్వారా ప్రపంచస్థాయి పెట్టుబడులను ఆకర్షించడానికి రాష్ట్రం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఎయిర్‌బస్ పెట్టుబడి ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే రెండవ అతిపెద్ద ఏరోస్పేస్ తయారీ కేంద్రంగా నిలబెట్టే అవకాశం ఉంది.

## కోనసీమలో జరిగిన పేలుడు ఘటనపై తీవ్ర విషాదం వ్యక్తం చేసిన మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి,టెక్కలి

కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం విలస దగ్గర కిరాణా దుకాణంలో జరిగిన పేలుడు ఘటనపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో దంపతులు శ్రీనివాసరావు (50), సీత (48) మృతి చెందడం పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం నింపుతూ ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలు పొందిన యువకుడుకి మెరుగైన వైద్యం అందచేయాలని అధికారులను ఆదేశించారు. అతను త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇలాంటి విషాదకర ఘటనలు మరలా జరగకుండా ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా ఇళ్లలో మరియు దుకాణాల్లో పేలుడు పదార్థాలు లేదా ప్రమాదకర వస్తువులను నిల్వచేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు.

## ఏడాది పాలన పట్ల రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు

ప్రజాభూమి ప్రతినిధి,పశ్చిమగోదావరి జిల్లా.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏడాది పాలన పట్ల రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు చెప్పారు . పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు లో 73 మందికి 35 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంగళవారం రాత్రి మంత్రి నిమ్మల రామానాయుడు అందజేసారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదలు ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. పెన్షన్ సొమ్ము పెంపు, మహిళలకు ఉచిత ప్రయాణం,తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి 13 వేలు అందించామన్నారు. ఏడాదికి మూడు ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని వివరించారు.

# ప్రజాభూమి

తూర్పుగోదావరి 12

బుధవారం , 1 అక్టోబర్, 2025


## ఆరోగ్య శిబిరాన్ని సందర్శించిన బిజెపి శ్రేణులు





ప్రజాభూమి,రామచంద్రపురం

ప్రధాని నరేంద్ర మోదీ సేవా పక్షోత్సవాలలో భాగంగా డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం తోటపేట గ్రామంలో నిర్వహించిన స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ వైద్య ఆరోగ్య శిబిరాన్ని మండల బిజెపి అధ్యక్షుడు ఆకేటి శ్రీకృష్ణ, మండల సేవా పక్వాడ కన్వీనర్ హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు,మండల కో కన్వీనర్ తోలేటి సూర్య, జిల్లా కార్యవర్గ సభ్యులు వాద్రేవు వెంకటరావు ఆధ్వర్యంలో స్థానిక బిజెపి కూటమి నాయకులు సందర్శించారు.సర్పంచ్ చొప్పెల్ల మంగాజీ అధ్యక్షతన జరిగిన సభలో స్థానిక ఎంపీటీసీ నాగసంధ్య వెంకటరమణ,టిడిపి నాయకులు చోడిశెట్టి శివాజీ,నల్లా బుచ్చిరాజు,వాసంశెట్టి నాగరాజు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర కూటమి ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని,స్త్రీ ఆరోగ్యంగా ఉంటే కుటుంబాలు శక్తివంతంగా ఉంటాయనే సదుద్దేశ్యంతో ఈ వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించారని,ఈసందర్భంగా కూటమి ప్రభుత్వానికి, స్థానిక ఎంఎల్ఏ కార్మిక శాఖ మంత్రి వాసంసెట్టి సుభాష్ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ వైద్య ఆరోగ్య శిబిరాలు విజయవంతం కావడానికి విశేష కృషి చేసిన హెల్త్ సిబ్బందికి కూటమి నాయకులు ఘనంగా సత్కరించారు.150 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఆయుష్ డాక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి.పి.ఎ. ఓ మాధవరపు వెంకటేశ్వర్లు, ఆరోగ్య సిబ్బంది, కూటి నాయకులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. కూటమి నాయకులతో కలిసి ఆత్మనిర్భర్ భారత్ స్వదేశీ సంకల్ప ప్రతిజ్ఞ చేశారు.

## ఓదూరులో ఘనంగా దుర్గాష్టమి వేడుకలు

### ప్రత్యేక పూజలు చేసిన మంత్రి సుభాష్.




ప్రజాభూమి,రామచంద్రపురం.

రామచంద్రపురం మండలం ఓదూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ గోపాల స్వామి, శ్రీ సోమేశ్వరస్వామి, సీతారామ స్వామి వారి ఆలయంలో మంగళవారం దుర్గాష్టమి పూజలు ఘనంగా నిర్వహించారు. శ్రీసోమేశ్వరస్వామి వారి ఆలయంలో లక్ష బిల్వార్చన, గోపాలస్వామి వారి ఆలయంలో లక్ష తులసి పూజ లు దొంతుకుర్తి ఈశ్వరశర్మ,ఖండవల్లి సూర్యనారాయణాచార్యులు య్నాకత్వంలో ఏక కాలంలో ఘనంగా జరిగాయి. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుబాష్ స్వామివార్లను ధర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూర్ణాహుతి కార్యక్రమంలో మంత్రి సుభాష్ పాల్గొన్నారు. ముందుగా మంత్రి సుభాష్ కు ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ అమ్మవారి దయతో రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. మంత్రి సుభాష్ తో పాటు ఆలయ అర్చకులు చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు, చక్రవర్తుల శ్రీనివాస చక్రవర్తి, వేలూరి సూర్య ప్రకాశరావు, కూటమి నాయకులు కొండేపూడి సత్తిబాబు, సలాది కృష్ణ, కొండేపూడి సురేష్, మాజీ సర్పంచ్ కొండేపూడి జానకిరామయ్య, వింజమల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ జి ఎస్ టీ - సూపర్ సేవింగ్స్

### మత్స్య రంగానికి ఆర్థిక ఉపశమనం

### జిల్లా మత్స్యశాఖ అధికారి జేడీ ఎన్ . నిర్మలా కుమారి



ప్రజా భూమి ప్రతినిధి రాజానగరం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మత్స్య రంగానికి గణనీయమైన లాభాలను అందిస్తున్న కొత్త జి ఎస్ టీ సర్దుబాట్లను ఎంతో ప్రయోజన కరంగా ఉన్నాయని జిల్లా మత్స్య అధికారి సంయుక్త సంచాలకులు ఎన్. నిర్మలా కుమారి పేర్కొన్నారు. మంగళవారం రాజానగరం మండలం నరేంద్రపురం గ్రామంలో జి ఎస్ టి ప్రచార కార్యక్రమం మత్స్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సంయుక్త సంచాలకులు ఎన్. నిర్మలా కుమారి మాట్లాడుతూ, సూపర్ జి ఎస్ టీ – సూపర్ సేవింగ్స్" ప్రచారం, సెప్టెంబర్ 22, 2025 నుండి అమలులోకి వొచ్చిందనిఅన్నారు . జి ఎస్ టీ రేట్ల తగ్గింపుల ప్రయోజనాలను ఆక్వా రైతులు, మత్స్యకారులు మరియు ఇతర వాటాదారులకు తెలియజేయడానికి రూపొందించబడిందనీ ప్రజలకు వివరించారు. ఇందులో ముఖ్యంగా సముద్ర ఉత్పత్తులు, ప్రాసెస్ చేసిన చేపలు, రొయ్యలు, చేప నూనెలు మరియు సేంద్రియ సారములపై జి ఎస్ టీ 12 శాతం నుండి 5 శాతం కి తగ్గించబడింది. ఆక్వాకల్చర్ పరికరాలు, ఇన్పుట్ సబ్సిడీ , ఫిషింగ్ గేర్, అమోనియా, సూక్ష్మ పోషకాలు మరియు ప్రాసెసింగ్ సేవలపై కూడా జి ఎస్ టీ తగ్గింపు వర్తిస్తుందన్నారు. ఈ చర్యలు వలన మత్స్య రైతుల నిర్వహణ ఖర్చులను తగ్గించి, మత్స్య రంగంలో పోటీతత్వాన్ని పెంచుతాయి. జి ఎస్ టీ ద్వారా ఆక్వాకల్చర్ రంగంలో లబ్ధి పొందే ఇతర మార్గాలు వివరించారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఏపీ ఎస్ ఏ డి ఏ లో నమోదు చేసుకున్న ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్కు రూ.1.50 చొప్పున రాయితీ అందిస్తోంది. నాన్-ఆక్వా జోన్లోని ఆక్వా ఫారమ్లకు కూడా విద్యుత్ రాయితీ పొడిగింపు పరిగణనలో ఉంది.మత్స్య రంగం జి ఎస్ టీ అవగాహన కార్యక్రమంలో సమన్వయ అధికారులు మత్స్య శాఖ సహాయ సంచాలకులు టి. సుమలత, మత్స్య అభివృద్ధి అధికారులు ఎస్. గణేశ్వరరావు, ఎం. బ్రహ్మానందం, అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫిషరీస్, కోరుకొండ కె. హరీష్ , నరేంద్రపురం గ్రామ సర్పంచ్ తంగెళ్ల ముసలయ్య, నరేంద్రపురం మత్స్యకారుల సహకార సొసైటీ అధ్యక్షులు బొర్రా ముత్యాలు, సూర్యారావు పేట అధ్యక్షులు రాపాక ముసలయ్య, చేపల పెంపకందారులు మరియు మత్స్యకారుల సహకార సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 4, 5 తేదీల్లో బ్రెజిల్ ప్రతినిధుల బృందం తూర్పు గోదావరి పర్యటన

### - జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

తూర్పు గోదావరి జిల్లాలో బ్రెజిల్ ప్రతినిధుల బృందం పర్యటన ప్రకృతి వ్యవసాయానికి అంతర్జాతీయ ప్రాధాన్యతను తెచ్చి పెడుతుందని జిల్లా కలెక్టర్ శ్రీమతి కీర్తి చేకూరి ఒక ప్రకటనలో తెలిపారు .బ్రెజిల్ సి ఓ పి -30 ఆతిథ్యం, భారత్దేశం లో జరుగుతున్న జి 20 అధ్యక్ష బాధ్యతల నేపథ్యంతో ఈ పర్యటన ప్రత్యేకంగా నిలవనుందని ఆమె పేర్కొన్నారు. బ్రెజిల్ నుండి వచ్చిన ఈ బృందానికి వివియన్ లిబోరియో డి అల్మెయిడా నాయకత్వం వహించగా సాంద్రో స్కూజా ద సిల్వా (యూనికాపేస్) జాయిస్ అపరెసిడా లోప్స్ (యూనిక్రబ్) ముఖ్య ప్రతినిధులుగా వ్యవసాయ విధానాలపై క్షేత్ర స్థాయి పరిశీలన చేయనున్నారనీ జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ఈ పర్యటనలో 27 మంది సభ్యులు పాల్గొననున్నట్లు తెలియ చేశారు.

**మొదటి బృందం పర్యటన వివరాలు:** అక్టోబర్ 4 పెరవలి మండలం, ముక్కామల గ్రామం అక్టోబర్ 5 కొవ్వూరు మండలం కాపవరం, దేవరపల్లి మండలం యర్నగూడెం గ్రామాలు ఈ బృందానికి సమన్వయ అధికారులు జకీర్ మరియు మధు మోహన్, వీరితో పాటు ఇతర సాంకేతిక, కమ్యూనికేషన్ విభాగాల సిబ్బంది ఉంటారు.

**రెండవ బృందం పర్యటన వివరాలు** :అక్టోబర్ 4 కొవ్వూరు మండలం కాపవరంఅక్టోబర్ 5: దేవరపల్లి మండలం కూరుకురు, పల్లంట్ల, యర్నగూడెం గ్రామాలలో ఈ బృందానికి సమన్వయ అధికారులు సుధాకర్ మరియు హుమాయూన్, అనుబంధ సాంకేతిక బృందం, కమ్యూనికేషన్ విభాగం అధికారులు కూడా తోడ్పడతారు.జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అన్ని విభాగాధికారులు పరస్పర సమన్వయం చేసుకుని ఈ పర్యటన విజయవంతం అయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయా బృందాలు 4, 6 తేదీల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు పర్యటించనున్నట్లు తెలిపారు.

## జీఎస్టీ 2.0 తగ్గింపు సేవలు ప్రజలకు చేరాలి

### ధరల తగ్గుదల ప్రయోజనాలు ప్రజలకు అందాలనేది ప్రభుత్వం ఆకాంక్ష.

### కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

కొత్తపేట - దసరా కానుకగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించిన జీఎస్టీ తగ్గింపు, స్లాబుల కుదింపు, పలు వస్తువులపై జీఎస్టీ రద్దు తదితర అంశాలకు సంబంధించిన ప్రయోజనాలు ప్రజలకు అందాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. మంగళవారం కొత్తపేటలోని రిలయన్స్ స్మార్ట్ పాయింట్ ను ఆయన సందర్శించారు. నూతన జీఎస్టీ స్లాబుల అమలు తరువాత అందుబాటులోకి వచ్చిన ధరలను పరిశీలించారు. తగ్గిన ధరలపై వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న జీఎస్టీ ఐదు స్లాబుల విధానం నుంచి రెండు స్లాబుల విధానానికి తీసుకురావడం జరిగిందన్నారు. ప్రస్తుతం 5%,18% స్లాబులు మాత్రమే అమల్లో ఉన్నాయన్నారు.



5 శాతం టాక్స్ ఉన్న ఉత్పత్తుల మీద 0 శాతానికి, 18 శాతం టాక్స్ ఉన్న ఉత్పత్తుల మీద 5 శాతానికి పన్ను తగ్గించడంతో నూటికి 99% పేద, మధ్యతరగతి వర్గాలువి నియోగించే నిత్యావసర వస్తువులు ధరలు తగ్గాయని ఆయన అన్నారు. ప్రధానంగా నిత్యవసర వస్తువులు, కిరాణా, స్టేషనరీ, పాల ఉత్పత్తులు మరీ ముఖ్యంగా ఆహార పదార్థాల ధరలు తగ్గాయని తెలియజేశారు. జీఎస్టీ తగ్గుదలతో సెలూన్, జిమ్ వంటి సేవా రంగాల ధరలు సైతం సామాన్యులకు అందుబాటులోకి వచ్చాయన్నారు. వ్యవసాయ రంగానికి చెందిన పరికరాల ధరలు తగ్గాయని దీనితో రైతులకు లబ్ధి జరగనుందన్నారు. టీవీలు, ఫ్రిజ్లు తదితర ఎలక్ట్రానిక్ పరికరాల ధరలు తగ్గాయని, సిమెంటుపై 28 శాతం ఉన్న టాక్స్ ను 18 శాతానికి తగ్గించడంతో పది శాతం పన్ను వినియోగదారులకు ఆదా అవుతుందన్నారు. నిర్మాణ రంగానికి చెందిన వస్తువులు ధరలు తగ్గడంతో ఆ రంగం మరింత పుంజుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జీఎస్టీ తగ్గుదలతో రాష్ట్రంపై 8వేల కోట్ల ఆర్థిక భారం పడనుందని అయితే ఆ ఎనిమిది వేల కోట్లు ప్రజలకు లబ్ధి జరగనుందని తెలిపారు. అత్యవసర మందులపై టాక్స్ ఎత్తివేయడంతో ప్రజలకు లబ్ధి జరుగుతుందన్నారు. జీవిత, ఆరోగ్య బీమాకు టాక్స్ రద్దు చేయడంతో ఆ మేరకు వినియోగదారులకు బీమా సేవలు మరింత అందుబాటులోకి వచ్చాయని వ్యాఖ్యానించారు. జీఎస్టీ స్లాబుల కుదింపు వల్ల రూ.500 దొరికే కొన్ని వస్తువులు రూ.300 నుంచి రూ. 350 వరకు లభించడం గమనించామన్నారు. జీఎస్టీ స్లాబుల కుదింపు తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఆ ఫలితాలు సామాన్యులకు అందాలనే తలంపుతో అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. సభలు సమావేశాలు, క్యాంపెయినింగ్ లతో ప్రజలను చైతన్యవంతం చేయడానికి కృషి చేస్తుందన్నారు. వ్యాపార, వాణిజ్య వర్గాలు సైతం ఇందుకు సహకరించాలని కోరారు. ఎమ్మార్పీ రేట్ల మీద ప్రస్తుతం ఉన్న నిబంధనల మేరకు వ్యాపార వర్గాలు జీఎస్టీ పర్సంటేజ్ తగ్గించి అమ్మకాలు జరపకపోయినా, తగ్గిన జీఎస్టీ వినియోగదారులకు అందకుండా చేసినా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని వ్యాపార వర్గాలకు తెలియజేయడం జరిగిందన్నారు. ప్రజలకు లబ్ధి జరగాలని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్న అంశాన్ని వ్యాపార వర్గాలు సైతం అర్థం చేసుకోవాలన్నారు. జీఎస్టీ తగ్గుదలతో అమ్మకాలు పెరుగుతాయని తద్వారా వినియోగదారుల్లో కొనుగోలు శక్తి పెరుగుతుందని, వ్యాపార వర్గాల వారు ఇప్పటి వరకు 10 వస్తువులు అమ్మే వారు 20 వస్తువులు అమ్మడం ద్వారా వ్యాపారాభివృద్ధి జరిగి లాభాలు పొందే అవకాశం ఉందన్నారు. జీఎస్టీ తగ్గుదలను ప్రజలకు అందకుండా సొంత లాభానికి వాడుకుంటే శిక్షార్హులు అవుతారని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమం లో నంబూరి రెడ్డియ్య, కంఠంశెట్టి శ్రీను, బూసి జయలక్ష్మి భాస్కరరావు, పాలూరి సత్యానందం, ముత్యాల బాబ్జి, తమ్మన సాయిప్రసాద్ ఛాంబర్ అఫ్ కామర్స్ సభ్యులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సనాతన ధర్మం పవిత్రతకు కుమారి పూజ ప్రతీక

### అమ్మవారిని దర్శించుకున్న అనుభూతి కలిగింది

### కోనసీమ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాది



ప్రజాభూమి, కాజులూరు.

కుమారి పూజ సనాతన ధర్మం వైభవంలో పవిత్రతకు, స్త్రీ శక్తికి, ప్రతీకగా నిలుస్తోందని తాను చేసిన కార్యక్రమం ద్వారా సాక్షాత్ అమ్మవారినే దర్శించుకున్న అనుభూతిని కలిగించిందని కోనసీమ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు పేర్కొన్నారు.ఈమేరకు దేవి శరన్నవరాత్ర ఉత్సవాల్లో భాగంగా ఆయన చేసిన తొమ్మిది రోజులు ఉపవాస దీక్షను విరమించారు. అనంతరం ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి స్వరూపంగా తొమ్మిది సంవత్సరాల లోపు బాలికలు అందరికీ కుమారి పూజ ద్వారా నవరాత్రుల్లో మహిళలకు, బాలికలకు అపూర్వ గౌరవాన్ని ఇవ్వడం, వారి ఆశీర్వాదాన్ని పొందడం ద్వారా దుఃఖాల నివారణ, జీవిత సాఫల్యం కోసం ఈసనాతన ధర్మాన్ని ప్రజలు అనుసరిస్తారని ఆయన పేర్కొన్నారు.దుర్గాదేవి రూపాలలో ఒకటైన కుమారి రూపానికి విశేష ప్రాధాన్యత ఉందని తెలిపారు.

**ఆడపిల్లలను చులకన భావంతో నెట్టివేయకూడదు.**

ఆడపిల్లలను చులకన భావంతో నెట్టి వేయబడకూడదని సమాజంలో ఆడపిల్లల పట్ల చులకన భావాన్ని సమూలంగా తీసివేయాలని వీరబాబు పేర్కొన్నారు .ఆడబిడ్డలు పూజించాలన్న మహా సంకల్పంతో, నాలుగు సంవత్సరాల క్రితమే ఈ వ్రత దీక్ష కు శ్రీకారం చుట్టి నాటినుండి శరనవరాత్రుల్లో తొమ్మిది రోజులు కటిక ఉపవాసం ఉండి, దుర్గాష్టమి రోజున విరమించి ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా దుర్గాష్టమి ముందు రోజునే పలువురు బాలికలను ఎంచుకునివారి ఇంటింటికి వెళ్లి నేరుగా ఆహ్వానించి, ఉదయం బాలికలు వచ్చిన తర్వాత తొమ్మిది మంది బాలికలకు ఆద్యపాధ్యాదులు సమర్పించి, పాదాలకు పసుపు పారాయణం రాసి ఆసనం వేసి పూజాది కైంకర్యాలు సమర్పించి, హారతులు ఇచ్చి వారి ఆశీర్వాదం లోకరక్షణగా అందించే మహత్కార్యంగా భావించి తాను ఈకార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. తర్వాత ఈ 9 మంది బాలికలకు మహా దేవతలకు నైవేద్యంగా షడ్రుసోపేతమైన భోజనం ఏర్పాటు చేసి తాంబూలాలతో సత్కరించిన తర్వాత, సాగనంపే ఘట్టంతో ఈ కార్యక్రమం ముగుస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా తమకు ఎంతో మహా సంతృప్తి లభించిందని దంపతులు ఆనందం వ్యక్తం చేశారు

## రాజ్యసభ సభ్యులు సతీష్ బాబుకి నాగేంద్ర అభినందనలు

ప్రజాభూమి,కాజులూరు.



రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబుకి బంధనపూడి గ్రామ సర్పంచ్ దేగల తిరుమలవేనణి సత్యనారాయణ తనయుడు జనసేన యువనేత డాక్టర్ నాగేంద్ర అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఈ విషయాన్ని ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.సతీష్ బాబుకు బీసీసీఐ ఇన్ఫ్రాస్ట్ర కల్చర్ కమిటీ సభ్యులుగా నియమించడం ఆంధ్ర ప్రజలు చేసుకున్న అదృష్టమని ఉత్తరాదిని ఎక్కువ క్రికెట్ క్రీడాకారులు ఉండడం జరుగుతుందని అయితే దక్షిణాదిన మన ఆంధ్రప్రదేశ్ కు ఎక్కువమంది క్రికెటర్లుగా అవకాశం ఇచ్చేందుకు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ద్వారా నెరవేరనుందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.ఇది ఒక శుభపరిణామని నాగేంద్ర పేర్కొన్నారు.ఇప్పటికే సతీష్ బాబు ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అయితే మన కాకినాడ జిల్లా నుండే యువ క్రికెట్ క్రీడాకారులు రావడం జరుగుతుందని ఈసందర్భంగా డాక్టర్ నాగేంద్ర శుభాకాంక్షలు తెలియజేశారు.

## చెత్త చెదారంతో నిండి కలుషిత వాతావరణంలో ఈదరపల్లి మంచినీటి చెరువు



ప్రజా భూమి, అమలాపురం ప్రతినిధి,

అమలాపురం రూరల్ గ్రామపంచాయతీ ఈదరపల్లి వద్ద ఉన్న మంచినీటి చెరువు చెత్తా చెదారంతో కలుషిత వాతావరణంలో అధ్వానంగా ఉందని ఆ ప్రాంత వాసులు ఆందోళన వ్యక్తం చేసారు. ఈ చెరువు నీటినే ఈదరపల్లి గ్రామ ప్రజలకు ఇంటింటికీ కుళాయిల ద్వారా మంచినీరు సరఫరా చేస్తున్నారని ఈ నీరు తాగడం వలన టైఫాయిడ్ అతిసారం వంటి వ్యాధులు సోకి జ్వరాల బారిన పడుతు న్నట్లు ఆగ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. చాలా పర్యాయాలు అధికారులకు తెలిపినా ఏ అధికారి స్పందించ లేదని వారు వాపోతు న్నారు.స్థానిక పంచాయి తీ అధికారులు కూడా చర్యలు తీసుకోవడం లేదని స్థానిక ప్రజలు చెబుతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి చెరువును శుభ్రం చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అక్షయ ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించిన డిసిసిబి బ్యాంక్ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు





ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం బైపాస్ రోడ్లో నూతనంగా అక్షయ ఫ్యామిలీ రెస్టారెంట్ ను కొమ్మిరెడ్డి నాగ సుబ్రమణ్యం బాబ్జీ ,దొడ్డి దుర్గాప్రసాద్ సౌజన్యంతో పిఠాపురం నియోజకవర్గ ప్రజలకు అన్ని రుచులతో కూడిన విందు భోజనం అందించాలనే ఆసక్తితో అక్షయ ఫ్యామిలీ రెస్టారెంట్ ఏర్పాటు చేశామని అన్నారు.ఈ కార్యక్రమాన్ని కాకినాడ డిసిసిబి బ్యాంక్ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు ముఖ్యఅతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి రెస్టారెంట్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షయ ఫ్యామిలీ రెస్టారెంట్ దినదిన అభివృద్ధి చెందాలని, నియోజకవర్గంలో మంచి రుచులు అందించే రెస్టారెంట్ గా పేరు పొందాలని అభివృద్ధి పథంలో నడుస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో వ్యాపారస్తులందరూ ఇక్కడికి వ్యాపారం చేయడానికి ఎక్కువ మక్కువ చూపుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బి.ఎన్.రాజు, రెస్టారెంట్ ప్రోపరేటర్స్ కొమ్మిరెడ్డి నాగ సుబ్రమణ్యం బాబ్జీ దొడ్డి దుర్గాప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లింగవరం కాలనీ లో బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలోని లింగవరం కాలనీ నాలుగో వార్డులో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని బిజెపీ పట్టణ బిజెపి నాయకులు ఆధ్వర్యంలో ప్రత్తిపాడు సత్య కంటి ఆసుపత్రి వారిచే మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టెం వెంకటరమణ,టౌన్ ఇంచార్జ్ రెడ్డి లావరాజు లు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అని, ఈ వైద్య శిబిరంలో సుమారు 200 మంది పైగా వైద్య పరీక్షలు చేయించుకున్నారని,20 ఆపరేషన్ నిమిత్తం కంటి ఆసుపత్రికి పంపించడం జరిగిందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కే విజయ్ కుమార్, వాడపల్లి చిన్నబాబు,రెడ్డి వరలక్ష్మి,ఎర్ర శైలజ,రాతికింద కృష్ణారావు, ప్రకాష్,జి శ్రీనివాస్,దుర్గ, వైద్యులు టి రాము,వైద్య సిబ్బంది ప్రసాద్,సరిత,కుమారి తదితరులు పాల్గొన్నారు.




Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh.and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR.RNI NO:APTEL/2023/90641, Cell :9110780469/ 9502116677